



30-5-75
60 పైసలు


డాక్టర్లు అంటున్నారు
3 నెలలు దాటిన తరువాత మీ బిడ్డకు సంపూర్ణ పెరుగుదలకు
కావలెను ఘన ఆహారం.
ఫారెక్స్
పెరుగుతున్న మీ బిడ్డకు ఫారెక్స్ ఏమి సమకూరుస్తున్నదో చూడండి: సులభంగా జీర్ణమయ్యే ప్రొటీన్; ఇంకా విటమిన్, కాల్షియమ్, ఐరన్ మరియు కార్బొహైడ్రేట్స్.
3 నెలల నుంచి 3 సంవత్సరముల వరకు
మీ బిడ్డకు పెరుగుదల కోసం కావలెను ఫారెక్స్
బిడ్డ వయస్సు | ఫారెక్స్ ఎంత ఇవ్వవలెను
3 — 6 నెలలు | 1 — 2 టీ చెంచాలు, రోజుకు రెండు సార్లు
6 — 9 నెలలు | 3 — 4 టీ చెంచాలు, రోజుకు మూడు సార్లు
9 నెలలు — 3 సంవత్సరాలు | 4 — 6 టీ చెంచాలు, రోజుకు నాలుగు సార్లు
మీ ఫారెక్స్ చిన్న పుస్తకం ఉచితంగా 25 పైసల తపాలా బిళ్లలను డిపార్ట్‌మెంట్ A-5, పోస్టు బాక్స్ నం. 16558 బొంబాయి-400 025కి పంపి తెప్పించుకోండి.
(ఏ భాషలో కావాలో వ్రాయండి.)
డబ్బును ఆదా చేసే రీఫిల్ ప్యాక్
గ్లాక్సో వారి
ఫారెక్స్®
సంపూర్ణ పెరుగుదలకు మీ బిడ్డ యొక్క
మొట్టమొదటి ఘన ఆహారం

CMGF-42-175 T


తప్పక
చూడండి!
సృజన
సృజన
సమర్పించు
అనురాగాలు
దర్శకత్వం K.S.రామిరెడ్డి నిర్మాత M.గోపాలకృష్ణారెడ్డి
మాటలు. గొల్లపూడి సంగీతం: సత్యం కెమెరా: బాలు మహేంద్ర
RamaRaoArts
ఎడిటింగ్: M.S.మణి కళ: భాస్కరరాజు
పూర్ణా రిలీజ్
NAVRANG

'లోకంపోకడ — ఊమెన్'



ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు •
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)
శుక్రవారం : 30-5-'75
రాక్షసనామ సం వైశాఖమాస బ పంచమి
సంపుటము 68 సంచిక : 37
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ
*
సంవత్సర చందా — రు 33-80 పై.
ఆరుమాసాల చందా — రు 16-90 పై.
విడిప్రతి వెల 60 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520003

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ :
యోగితాబాలి
(ఫొటో శ్రీ కాంతిలాల్ ఖత్రీ)

కథలు :

సీరియల్ కథలు :

వ్యాసాలు, శీర్షికలు .

హార్లిక్స్: ఛాంపియన్‌లను తయారుచేసే పుష్టికర ఆహారం. హార్లిక్స్ కుటుంబంలోని ఛాంపియన్ 'రాజు'ని చూడు.





రోగనిరోధక శక్తిని కల్గించి నిత్యం ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

మంచి ఆరోగ్యం—రోజూ అభ్యాసం వల్ల రాజు ఛాంపియన్ అయ్యాడు. అతనలా వుండేందుకు సుచిత్ర రోజూ అతనికి సరైన బలవర్ధక ఆహారం హార్లిక్స్ నిస్తుంది. ఇది అతని ఆరోగ్యబీమా అంటుంది.

జీవనాధార మాంసకృత్తులతోనూ, శక్తినీ బలాన్నీ ఇచ్చే పోషక పదార్థాలతోనూ హార్లిక్స్‌ని తయారు చేశారు.


అందుచేతనే నూరేళ్ళకు పైగా తల్లులూ, డాక్టర్లూ హార్లిక్స్‌ని నమ్ముతున్నారు.

దీనిలో ఆరోగ్యముంది.


హార్లిక్స్

మంచి పుష్టికరమైనది

హార్లిక్స్ రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కు.



"నేనెరిగిన ఆరోగ్యవంతమైన కుటుంబాలు హార్లిక్స్‌ని నమ్ముతున్నాయి.
సహజమైన మాంసకృత్తులూ, కార్బోహైడ్రేట్లూ ఖనిజాలూ, విటమిన్లతో హార్లిక్స్‌ని ప్రత్యేకంగా రూపొందించారు. ఇది రోగ నిరోధక శక్తిని కల్గించి, నిన్ను ఆరోగ్యంగా వుంచుతుంది"



HMM 3378 (11TE)

ఉత్తరాలు

కథలు

ఆంధ్రులకు పసందుగా ప్రతి వారం కథలతో, సీరియల్ కథలతో, వ్యాసాలతో ! వ్యంగ్యమైన శీర్షికలతో చక్కని విమర్శనాత్మకమైన భారత రాజకీయ విషయాలతో మీ (మా) 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' ప్రజలకూ, ప్రభుత్వానికీ ఎంతో తోడ్పడుతుంది

* * *

ముఖ్యంగా 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక''లో ''సినిమా శీర్షిక''షార్ట్ అండ్ స్వీటుగా ఉండి, సాటిలేని మేటి సినిమా విలేఖరి శ్రీ శ్రీనివాస్‌గారు అందజేస్తున్న సినీ వార్తలు చాలాయథార్థంగా ఉంటూ ! ఆంధ్రసచిత్రవార పత్రికకు ఒక హైలైట్ చేకూర్చుచున్నాయి సినిమాల గురించి శ్రీనివాస్‌గారు ఎంతో వైవిధ్యంగా వివరిస్తారు అందుకు గౌరవంగా ఆయన్ని నేను ''సినిమాల శ్రీనివాస్‌గారు'' అని సంభోధిస్తున్నాను

కె వెంకటేశ్వరరావు (భువనగిరి)

సీరియల్

ఈ వారం (9 5 75) పత్రికను చూచి ఈ ఉత్తరం వ్రాయకుండా ఉండలేక పోతున్నాను 'శమంత—హేమంత'' సీరియల్ కథ సమాజ దృష్ట్యా చాలా వాస్తవికంగా ఉండనే చెప్పాలి కథలోని శమంత, బలరామయ్య ఆనంద్ పాత్రలు సమాజ ప్రతిబింబాలు

పెంగలేటి రామలింగాచారి, వేంకటాచార్య, సుశీల—
(సికింద్రాబాద్)

* * *

(16 5 75) వారం పత్రిక చాలా బాగుంది అన్నపూర్ణగారి సీరియల్ 'కనువిప్పు''అనిపిస్తోంది గాంధిగ రన్నట్లు ... వల్ల డబ్బేకాదు, శీలము, ఆరోగ్యం నాశనము ... ధర్మరాజు గేంబ్లర్ కాకపోతే కురుక్షేత్రమే ఉండేది కాదు గోపాలరావ్‌ను చూస్తుంటే జాలేస్తుంది

బద్వేలి రమేష్ (అనంతపురం)

* * *

(2 5 75) ఈ వారం పత్రిక చాలా ఆకర్షణీయంగా ఉంది ''తేలు కుట్టిన దొంగలు''కథ ''సినిమా తీస్తాన్ జాగ్రత్త', అనే హాస్యరచన సన్నింతో ఆకర్షించాయి ''స్టీరియోటైప్ కథల'' చదివి చదివి విసుగెత్తిన నాకు ఇది ఎంతో ఆనందాన్నిచ్చింది,

ఎం వి ఎస్ ఎస్ కుమార్,(హైదరాబాద్)

ముఖచిత్రం

లరుస్సా రాని ముఖచిత్రంతో వెలువడిన ఈవారం పత్రిక నిండుగా 50 పేజీలతో మా చేతికందింది

విజయవాడ ఎండలకేమో లోపలిసినిమా కాగితాలు కొంచెం నల్లబడ్డాయి!

సీరియల్ ''శమంత—హేమంత''చదువుతున్నంత సేపూ ఏదో లోకంలో తేలుతున్నట్లే ఉంది శమంత వెల్లడి చేసిన భావాలు ద్వారా ఆమె ఆదర్శం, వ్యక్తిత్వం వెల్లడవుతున్నాయి

సీరియల్‌కు ''బాలి''గారి బొమ్మలు ఎక్సలెంట్‌గా ఉంటున్నాయి

ఎన్ వెంకటరావు, ఎహెచ్ నరసింహారావు
(నర్సీపట్నం)

యువతరం

''యువతరం'' శీర్షిక క్రింద కుమారి ... నిర్మలను ఎరిపరియం చేస్తూ, పాత దేవదాసు చూసింది అందులో రాగిణి ... అని వీరాజీ వ్రాశారు అందులో రాగిణిగా లలిత నటించారు.

హైదరాబాద్ నోట్ బుక్.

దేశోద్ధారక సంస్మరణోపన్యాస పరంపర

ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక రాధాకృష్ణ హైదరాబాద్‌లో ఆంధ్రపత్రిక ఎడిషన్ ప్రారంభించిన వెంటనే, నెలకూడ తిరగక మునుపే దేశోద్ధారక సంస్మరణోపన్యాస పరంపర స్థాపించి సాహిత్య రంగంలో మరొక అడుగు ముందుకు వేశారు ఈ ఉపన్యాస పరంపర ఆంధ్రపత్రిక సంస్థాపకులు, ఆధునికాంధ్ర వాఙ్మయ పునరుద్ధారకులలో అగ్రేసరులూ అయి, 'నాగేశ్వర యుగం' అనదగినంత అపారసేవచేసిన శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారి 108 వ జయంతి సందర్భంగా స్థాపించబడింది దేశంలోని ప్రముఖులను ఒకరిని ఆహ్వానించి, వారితో తత్పరిశోధిత విషయంపై ప్రసంగింపజేసి, వారిని వెయ్యిన్నూట పదహారు రూపాయలతో సత్కరించడం ఈ కార్యక్రమం ఉద్దేశం ఈ ఉపన్యాస పరంపరలో మొట్టమొదటిది మే 7న తేదీన సాయంకాలం ఆంధ్రపత్రిక కార్యాలయం ఆవరణలో జరిగింది డాక్టర్ దివాకర్ల వేంకటావధాని మొదటి ప్రసంగం చేసే భాగ్యం పొందారు ఆయన ''ఆంధ్రసాహిత్య సింహావలోకనం'' గంటకుపైగా చేసి, శ్రోతలను ఆనందంతో ఓలలాడింపజేశారు అధ్యక్షత వహించిన హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ వల్లూరి పార్థసారధి నేటి సాహిత్య పరిస్థితి దిగజారుతున్నందుకు విచారం ప్రకటించారు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఆంధ్ర పత్రిక పక్షాన వెయ్యిన్నూట పదార్లు డాక్టర్ వేంకటావధానికి అందజేశారు సభకు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావు, శాసనసభాపతి శ్రీ రేబాల దశరథరామరెడ్డి మంత్రులు శ్రీయుతులు చొక్కారావు, నరసారెడ్డి మొదలయినవారు, శ్రీ దేవులపల్లి రామానుజరావు మొదలయిన సాహిత్యవేత్తలువచ్చారు ప్రారంభంలో సంపాదకులు శ్రీ శివలెంక రాధాకృష్ణ స్వాగతం చెప్పారు,

శ్రీ జయప్రకాశ్‌కు ఘనస్వాగతం

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మే 1, 2, 3 తేదీలలో నగరంలో పలుచోట్ల ప్రసంగించి, తమ సంపూర్ణ విప్లవ సందేశం ఆంతర్యం వివరించారు సమాజాన్ని పీడిస్తున్న దురన్యాయాలను నిర్మూలించడమే సంపూర్ణ విప్లవమన్నారు 1 వ తేదీన ఆయన ఆంధ్రప్రదేశ్ పర్యటనకై బేగంపేట విమానాశ్రయంలో దిగగానే జంటనగరాల పౌరులు ఘనంగా స్వాగతం చెప్పారు ఆనాటి సాయంకాలం ఆయన న్యాయవాదుల సంఘంలో ప్రసంగించారు, ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో జరిగిన బహిరంగసభకు లక్షకుపైగా జనం వచ్చారు ఆ సమావేశంలో లోక్‌సభ మాజీ స్పీకరు శ్రీ నీలం సంజీవరెడ్డి కూడ ప్రసంగించారు శ్రీ జయప్రకాశ్ మే 2 వ తేదీన సర్వోదయ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, అవినీతిని ఎదుర్కొనడానికి సంఘటన సమితి ఏర్పాటు చేయాలన్నారు 3 వ తేదీన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, శ్రీ ఆర్ కె రామన్ కన్వీనర్‌గా సంఘటన సమితి ఏర్పడిందన్నారు జంటనగరాల ప్రజలుఅధిక, సంఖ్యలో ఆయన సభలలో పాల్గొనడం చూడగా, వారికి హెచ్చు ఆసక్తి ఉన్నట్లే కనిపిస్తుంది

పిల్లల ఆరోగ్య సంరక్షణ

ప్రపంచ తెలుగు మహాసభ ఆవిష్కరించ బడిన వివిధ పుస్తకాలలో విశిష్టమైంది డాక్టర్ వడ్లకొండ సుధాకరరావు రచించిన ''పిల్లల ఆరోగ్య సంరక్షణ'' అనే అరవై పుటల చిన్న పుస్తకం ఈ పుస్తకాన్ని 16 వ సాయంకాలం జరిపిన మహాసభలో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖామంత్రి శ్రీ కోదాటి రాజమల్లు ఆవిష్కరించారు డాక్టరు వి తిరుమలరావు, శిశువ్యాధి సంస్థ డైరెక్టరు, ప్రొఫెసర్ డాక్టర్ యరవా రామచంద్రారెడ్డి ప్రశంసలకు పాత్రమైన ఈ పుస్తకం పసిపిల్లల సామాన్య వ్యాధుల నివారణకు తీసుకోవలసిన చర్యలను సులభమైన శైలితో రచితమై, విషయం ఎక్కువ తెలిసిన కొద్దీ స్పష్టత, సరళత ఎక్కువగా వుంటాయనే పండిత సుభాషితాన్ని రుజువు చేస్తున్నది, ఇలాటి పుస్తకం తెలుగులో లేని లోపాన్ని తీర్చుతున్నదని నా విశ్వాసం, శిశు వ్యాధులలో విశేష కృషిచేసి, దేశవిదేశాలలో శిక్షణపొంది, పెక్కు ఉన్నత బిరుదులు పొంది, ప్రస్తుతం నగరంలోని నీలోఫర్ ఆస్పత్రిలో సివిల్ సర్జనుగా పని చేస్తున్న సుధాకరరావు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ కోదాటి రాజమల్లు అన్నట్లు ఈ పుస్తకంతో భారతదేశ ప్రగతికి, సామాజిక పురోగమనానికి తోడ్పడ్డారనడం నిస్సందేహం, ఎల్లల తల్లులు దీనిని చదివి విశేష ప్రయోజనం పొందుతారని విశ్వసిస్తున్నాను

కట్నంపోయె ఢుండుం, కన్యపోయె ఢుండుం!!

ఉస్మానియా ఇంజినీరింగ్ చివరి సంవత్సరం పరీక్షను వైస్‌ఛాన్స్‌లర్ రద్దు చేయడంతో పలువురు విద్యార్థులు మంచి సంబంధాలను, కట్నాలు కోల్పోయారని వైస్ చాన్సలర్ శ్రీ జగన్మోహన్‌రెడ్డి తెలిపి అందరికీ ఆశ్చర్యంకలిగించారు ఒక విద్యార్థి పాపం ప్యాసయ్యాననిపెళ్లి కుదుర్చుకున్నాడు కట్నం పదిలక్షల రూపాయలు పరీక్ష చెల్లదని అధికారులు అనగానే సంబంధం వీగిపోయింది, కట్నం ఛేంయిజారి పోయింది మన దేశంలో చదువు, పెళ్లి, కట్నం ఉద్యోగం, ఒక దానికొకటిగా లంకెలయి వున్నాయి

ఉపశ్రుతి.

''శ్రీ వల్లూరి పార్థసారధిగారు మే 7 వ దేశోద్ధారక జయంతిలో ప్రసంగిస్తూ, నేటి సాహిత్యకారుల రచనలు నెట్‌లేని బాడ్‌మింటన్ ఆటవంటివని రాబర్ట్ ఫ్రాస్ట్ మాటగా అన్నారే నెట్‌సంగతి అలా వుండగా, బంతీబాటూ లేక ఆట్లాడే రాజకీయవాదుల సంగతి చెప్పరెందుకూ ?''అని నిగ్గదీశారు ఒక సాహిత్యవేత్త నన్ను ''పార్థసారధి గారినే అడగండి'' అని తప్పుకున్నాను

—తిరుమల రామచంద్ర



దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులుగారి 108వ జయంతి హైదరాబాద్ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి జలగం వెంగళరావుగారు, ఆవుల సాంబశివరావుగారు (ఆక్టింగ్ చీఫ్ జస్టిస్) వల్లూరి పార్థసారధిగారు (మాట్లాడుతున్నవారు) ఆంధ్రపత్రిక సంపాదకులు శివలెంక రాధాకృష్ణగారు, దివాకర్ల వేంకటావధానిగారు, వెనుకవరసలో ఆం॥ దపత్రిక చీఫ్ రిపోర్టర్ పి వి ఆర్ శర్మగారు

మంచిని పెంచిచూడు

విమలారామం

నిప్పుల వర్షం కురుస్తోంది. ఇంటి ముంగిట - నడికప్పు మీద - ఇక్కడ అక్కడ అని లేదు. లోకమంతా ఒకటే ఎండ మండుటెండ

పాపం, ఆ నిప్పుల వానలోనే తడుస్తూ పిల్లలిద్దరూ బడికి వెళ్ళారు షాపునుంచి అరికాళ్ళు కాల్చుకుంటూ అతను వచ్చే వేళవుతోంది

కళ్ళు మూసి తెరిస్తే చాలు భగభగమండి పోతున్నాయి కన్నీరయినా ఒత్తుకోకుండా రెప్పలు వాల్చకుండా గుమ్మం వైపే చూస్తోంది అరవింద

గుమ్మం ముందు ఏదో కారు ఆగేసరికి ఉలిక్కిపడింది ఆమె ఆ ఇంటి ముందు ఏనాడూ అటువంటిది జరగలేదు అంతేకాదు ఆ కారులోంచి ప్రభాకర్ క్రిందికి దిగి వస్తున్నాడు ఇది మరీ ఆశ్చర్యం ఆమె రక్తాన్ని గడ్డకట్టిస్తూ మరో వ్యక్తికూడా కారుదిగి గుమ్మంలో అడుగు పెట్టింది

"ఈవిడేనా నీ భార్య!" ఆమె ఆంతర్యమంతా ముఖంలోనే ప్రత్యక్షమవుతోంది

ప్రభాకర్ మౌనంగా తల పంకించాడు

అరవింద చటుక్కున స్పృహ తెచ్చుకొని చిరునవ్వు నవ్వింది "అవునండి నేనే వారి భార్యను అక్కడే నిలబడిపోయారేం? లోపలికి రండి."

ఇంట్లో ఉన్న ఒక కుర్చీని తెచ్చి వేసింది అరవింద పక్కనే కర్రపెట్టెమీద చతికిల పడ్డాడు ప్రభాకర్

"మరి నేనెవర్నో నువ్వడగనేలేదు."

అరవింద అర్థవంతంగా నవ్వి ఊరుకుంది.

ఆమె ముఖం జేవురించింది. "నీ కన్న వి ఆవిడే తెలివైనది ప్రభా! పరిచయం చేయాలన్న జ్ఞానమేనా లేదు నీకు!"

అరవింద మనస్సు చిముక్కుమంది. మనోద్వేగాన్ని అణచుకుంటూ, "పోనీ మీరు చెప్పండి" అంది

"చెప్పమంటావా ప్రభా!" ఆమె ఎందుకో గలగలా నవ్వింది

ప్రభాకర్ చిరాగ్గా తల త్రిప్పుకున్నాడు

"నిజం చెప్పమంటావా?"

"అబద్ధం చెప్పాలనుకుంటున్నారా?"

అరవింద చిన్నగా నవ్వింది

"నిజం విని భరించలేవేమోనని!"

"అందమైన అబద్ధంకన్న చేదైన నిజాన్ని భరించగల శక్తిని వారే నాకు ప్రసాదించారు"

అరవింద మధురమందహాసానికి ఆమె ముఖం జేవురించింది ఏదో వికృత హాసం ఆమె పెదాలమీద నృత్యం చేసింది చటుక్కున ప్రభాకర్ చెయ్యి పట్టుకుని, "ప్రభా, నేనూ ప్రేమించుకున్నాం. పెళ్ళి చేసుకోవాలనుకున్నాం." అంది ఆమె

అరవింద చిరునవ్వుకి చెక్కు చెదరలేదు.

"మీరు కాళింది కదూ"



"అవును, నీకెలా తెలుసు ?" ఆమె తెల్లబోయింది

'ఇప్పుడేగా మీరు చెప్పారు!"

"ఏమని ? నా పేరు చెప్పిందే ?"

"మీరు చెప్పిందేదో వారు నాకిదివరకే చెప్పారు. మీ పేరూ చెప్పారు"

కాళింది ప్రభాకర్ వైపు చురుగ్గా చూసింది "ఛ! సిగ్గు లేకుండా మన ప్రేమాయణ మంతా పెళ్ళానికి చెప్పకున్నావా ?"

"చెపితే తప్పేముందండి !"

అరవింద ఎంత నిదానంగా మాట్లాడు తోందో కాళింది అంత చిటుబుటలాడటం మొదలుపెట్టింది "ఈ మొగాళ్లెప్పుడూ ఇంతే! ప్రేమించిన దాన్ని సుఖపెట్టలేరు కట్టుకున్నదాన్ని ఆదరించలేరు"

"క్షమించండి ఆయన నాకెప్పుడూ ఏలోటూ చేయలేదు"

కాళింది వెన్నుమీద కొర్రి వాత పెట్టి నట్లయింది. ఆమె ఆ అఘాతం నుంచి తేరుకునే లోపల, " . మీరు మాట్లాడు తూండండి నేనిప్పుడే వస్తాను" అంటూ లోపలిగదిలోకి వెళ్లిపోయింది అరవింద. కాఫీ పెడుతున్నదేకాని ఆమెకు పొంగివచ్చే దుఃఖం ఆగటంలేదు. దృష్టంతా బయట గదిలోని సంభాషణమీదే ఉంది.

"నీ భార్య పేరేమిటి ?"

"అరవింద"

"పాపం, అందమైన పేరు చూసిపెట్టు కున్నావ్! ఎంతయినా రచయితవి కదూ !"

"పెంచినవాళ్ళు పెట్టింది. నేను పెట్టింది కాదు,'

"ఇంతే పెట్టారా ? ఇంకేమన్నా పెట్టారా ?"

"ఆ! పెట్టారు. ఆమె వెన్నలాంటి మనసు"

"ఓహో! ఆ వెన్నకాచిన నెయ్యిలో మునిగితేలుతూ హాయిగా తుష్టిగా ఉన్నానం టావ్! లంతేగా!"

" .. "

"నన్ను పెళ్ళాడి ఉంటే నెయ్యిలో ఏం ఖర్మం తేనెలో కాదు కాదు, అమృతంలో ఓలలాడించేదాన్ని, ప్చ్! ఒట్టి కబుర్లకే ఇంత గొప్పగా చెప్పకుంటున్నావు !"

"ఛ! ఏమిటామాటలు? అరూ వింటంటే బాధపడుతుంది"

"అబ్బా! అరూటా—అరూ ముద్దుపేరు కాబోలు! ఆవిడకు బాధపడ్డంకూడ చేతవునా?


ఈ డిగ్రీతో ఏ ఉద్యోగమూ సంపాదించు కోలేకపోయాను!
దీన్ని మీరే ఉంచుకుని నే కట్టిన ఫీజు వాపసు ఇచ్చేయండి!!

బహుశ, ఇటువంటి బాధల్ని తట్టుకునే శక్తిని నువ్వే ప్రసాదించావేమో !"

" "

"నాతో మాట్లాడ్డానికూడ కష్టంగా ఉంది కదూ !"

"ఎందుకు కష్టం ?"

"లేకపోతే ఏమిటి ? ఏన్నాళ్లకో కనిపించింది కదాని మనసిచ్చి మాట్లాడుతున్నావా? ఒకనాడు నీ హృదయ సామ్రాజ్యాన్నేలుకున్న మనిషికి నువ్విచ్చవలసిన మర్యాదేనాయిది?.."

"అబ్బబ్బ ఏమిటిది కాళిందీ! . తోటి ఆడదనేది వింటే బాధ పడుతుందన్న ఆలోచనయినా లేకుండా ?"

"పాపం, కట్టుకున్నది వింటేనే ఇంత బాధపడిపోతుందని ఇదయిపోతున్నావ్ ? శాశ్వతంగా నాకు దక్కకుండా పోయినందుకు నేనెంత కుమిలిపోవాలి ?"

"నీకేం ? నువ్వెప్పుడూ హాయిగానే ఉన్నావు" ప్రభాకర్ కంఠంలో కాఠిన్యత పేరుకుంది.

"అని నువ్వనుకుంటే సరిపోతుందా ? నువ్వులేని భోగభాగ్యాలు నాకు సుఖాన్నివ్వవని నేనిదివరకే చెప్పాను. నువ్వు ఎప్పుడయినా వాగోడు వినిపించుకున్నావా ?"

"ఛ! ఇప్పుడలాంటి మాటలనకు కాళిందీ! నీకూ—నాకూ పెళ్లయిందికూడా !"

"నాకీ పెళ్లిళ్లమీద నమ్మకం లేదు"

వంటింట్లో ఉన్న అరవింద ఉలిక్కి పడింది చేతనున్న గ్లాసులోని కాఫీ తొణికి కాలిమీదపడి చుర్రుమంది

"ఛ ఛ ! నీకంతకంతకీ వివక్షత లేకుండా పోతోంది మనమాటలు వింటే ఎవరయినా నవ్వుతారు"

"నవ్వితే నవ్వనీ! నేనిప్పుడెవర్నీ లెక్కచేయ దలుచుకోలేదు"

"అంటే ?"

అరవింద గుండెలు దడదడలాడాయి నిస్సత్తువగా కూర్చున్న చోటనే కూలబడి పోయింది

"ఇంకా అర్థంకాలేదా ?"

"అర్థం కాకుండానే ఉండటం మంచిది"

"ఇదేనా నీ ఆఖరు మాట !"

"ఎప్పుడూ నాది ఒకటేమాట ! పదేళ్ల నాడూ ఇదే చెప్పాను పదేళ్ల తర్వాతకూడ ఇదే చెపుతాను"

"శ్రీరామచంద్రుడివి కదూ ! ఆడినమాట తప్పవు పాపం"

"గుర్తు తెచ్చుకో కాళిందీ నేనెప్పుడూ నిన్ను మభ్యపెట్టలేదు కావాలని నువ్వే సంకెళ్ళు తగిలించు కోవాలనుకున్నావు అవి ముడివడకుండా విడిపించి నిన్ను రక్షించాను"

"కాదు నా సంకెళ్లనుంచి నిన్ను నువ్వు రక్షించుకున్నావు"

"అలాగని నేనెప్పుడూ అనలేదు అంత స్తుకి మించి ఆలోచనలు చేయటం ఎవోటి వాడికి తగదు తగనిపని నేనెప్పుడూ చేయ లేదు"

"నిన్ను మరీ మంచివాడిగా చిత్రించు కుంటున్నావు .నేనుచెడ్డదాన్నని చెప్పాలనా?"

"ఇలా మాటమాటకీ అంతరార్థాలు తీస్తే నేనేం చెప్పగలను కాళిందీ !"

"పోనీ చెప్పదల్చుకున్నదేదో అర్థమయ్యేలా చెప్పు."

"నేనిప్పుడు కొత్తగా చెప్పాల్సిందేముంది?

నీకు తగినవాణ్ణి చూసి పెళ్లిచేసుకున్నావు అదే నాకానందం !"

"కాదు, అసూయ"

ప్రభాకర్ నవ్వు వంటింటి వరకు తెరలు తెరలుగా ప్రాకివచ్చింది "అసూయ పడటానిక్కూడా సమ ఉజ్జీ కావాలి కాళిందీ ! నీ భర్తెక్కడ ? నేనెక్కడ ?"

"కాని, అతడికి నాభర్త అయ్యాకనే ఆ అంతస్తొచ్చింది అంతకు ముందు నీకన్నా కటిక దరిద్రుడు "

" ." అరవింద కడుపులో దేవినట్లయింది

"మాట్లాడవేం ?

"దరిద్రులకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడే హక్కులేదు కాళిందీ!"

"కాని నా భర్తకు ఇప్పుడన్ని హక్కులూ ఉన్నాయి"

"అది అతని అదృష్టం"

"కావాలనుకుంటే నీ దయ్యేది"

"నేను అటువంటిది కావాలని ఎప్పుడూ కోరుకోలేదు"

"అలా ఎందుకనటం ! కావాలనే నన్ను కాలదన్నానని చెప్పరాదూ !"

"అలా అనుకుంటేనే నీకు తృప్తిగా ఉందా ?" ప్రభాకర్ గొంతులో అంతకంతకు ఓర్పు నశిస్తున్న జాడలు పొడసూపాయి

"మరో విధంగా అనుకోటానికి నా మాట విన్నావు కనకనా ?"

"ఇప్పుడవన్నీ అనుకొని ప్రయోజనంలేదు

మంచిని పెంచిచూడు

కాళిందీ! అందిన దాంట్లోనే ఆనందం అనుభవించటం ప్రతిమనిషి నేర్చుకోవాలి"

"నువ్వు నా కందని వాడివి కావే!"

కాళింది నవ్విన నవ్వది – అరవింద గుండెల దాకా పాకి వచ్చింది

"ఛ! ఏమిటీమాటలు? అరూ వింటుంటే ఎంత బాధపడుతుందో తెలుసా ?"

"ఇప్పుడు నీ ప్రియభార్య మన మాటలు వినటంలేదనుకుంటున్నావా ?"

"అంటే ? ఆమె వినాలనే ఇన్ని మాటలంటున్నావా ?"

"అవును నీ మీద నాకెంత హక్కుందో తెలియజెప్పాలనుకుంటున్నాను"

"అంతా నీ భ్రమ! ఇటువంటి చిన్న చిన్న టపాకాయలకి బెదిరిపోయే పిరికిది కాదు అరవింద."

"ఓహో! అంత ధైర్యవంతురాలా ?"

"అవును ఈ పేద బ్రతుకులో ఆనందమేదయినా మిగిలి ఉందంటే ఆమెతోటి గడిపే క్షణాలు మాత్రమే!"

"గడ్డిపూలని చూసి మురిసిపోయే వాడికింతకన్న ఏం తెలుస్తుందిలే!"

"కాగితపూలకన్న గడ్డిపూలే ఎప్పుడూ మెరుగే కాళిందీ!"

"ఇంటికి పిల్చి అవమానించాలనుకుంటున్నావా ?"

"లేదు పిలవకుండానే వచ్చి మమ్మల్ని అవమానించాలని నువ్వే అనుకుంటున్నావు లేకపోతే, ఇంత పరుషంగా మాట్లాడగలిగే దానివి కాదు"

"ఇన్ని మాటలెందుకు ? పొమ్మని ఒక్క మాటతో చెప్పరాదూ ?"

"రమ్మని చెప్పని వాణ్ణి పొమ్మని ఎలా గింటాను ?"


"ఛీ! నువ్వూ ఒక మగాడివేనా ? సిగ్గు విడిచి మనసంతా విప్పిచెప్పితే ఆదరించటం పోయి అవమానించి పొమ్మంటావా ? ఒకసారి వెనక్కు తిరిగి చూసుకో! నీ బ్రతుకంతా తెలుస్తుంది ఇంతకాలం ఆడది నీ అభిమానాన్నే చూసావు – ఇకముందు ప్రతీకారాన్ని చూస్తావు ! "

అరవింద ఇంక భరించలేకపోయింది గబగబ కాఫీ కప్పుతో వంటింటి బయటకు వచ్చింది ప్రభాకర్ స్థాణువులా నుంచున్నాడు కాళింది అక్కడలేదు! అరవింద పరిస్థితి అర్థం చేసుకునేసరికి బయట కారు స్టార్టయిన శబ్దం వినిపించింది ఆమెకేక నోట్లో ఉండగానే కళ్లల్లోకి దుమ్ము విరజిమ్ముతూ కాళింది కారు రయ్యిమని దూసుకుపోయింది!


* * *

"ఏమండీ! ఏమిటీ అన్యాయం ?" అంటూ బావురుమంది అరవింద


"బాధ పడకు అరూ! నువ్వే దిగజారిపోతే ఇంక పిల్లలకి, నాకు ధైర్యం చెప్పే వాళ్ళెవరున్నారు ?" ఊచల మధ్యనుంచి ఆమె చేతులు పట్టుకుంటూ అన్నాడు ప్రభాకర్ చటుక్కున కన్నీళ్ళొత్తుకొని, "అసలీ



'ఎన్నడూ లేదు, పోలీసోళ్లు కూడా సమ్మె చేస్తున్నారేంటి!...'
'ఛీ! సమ్మె చేస్తున్నవాళ్లు మధ్యవున్నారు! గొడవలు జరగకుండా పోలీసు బందోబస్తు ఎక్కువ చేసేరు... అంతే!!'



ఈ వేసవిలో ఎక్కడ చెమట పేలుడు సంభవిస్తుంది?



ఎక్కడ పేలినప్పటికి, జాన్సన్స్ ప్రిక్లీహీట్ పౌడరుతో అరికట్టండి ఒక్క జాన్సన్స్ ప్రిక్లీహీట్ పౌడరు మాత్రమే 3 రకాలుగా పనిచేయు ఋజువైన ఔషధీయుక్త ఫార్ములా కలిగియున్నది

- చెమటను పీల్చుకొని, చర్మముల రంధ్రములను మూసివేయుటను అరికడుతుంది
- క్రిముల పెరుగుదలను నిరోధిస్తుంది
- చల్లదనం, హాయిని చేకూర్చి తక్షణ ఉపశమనము చేకూరుస్తుంది

స్నానము తదుపరి మరియు నిద్రపోవుటకు ముందు జాన్సన్స్ ప్రిక్లీహీట్ పౌడరు విరళంగా చల్లండి అది ఒక్కటే ఔషధీయుక్తమైన పౌడరు, చెమట పేలుడు నుంచి ఉపశమనమును కల్గించేది–తక్షణమే



చందనపు సువాసనలో గూడా దొరుకుతుంది.

ఒక్క జాన్సన్స్* ప్రిక్లీహీట్ పౌడరు మాత్రమే మంటను ఆపుతుంది, దురదనుంచి ఉపశమనం ఇస్తుంది. తక్షణమే.

)BM-4317 TEL

* Trademark © J&J 75

Johnson & Johnson

కేసులో వీరెలా ఇరుక్కున్నారు నాకంతా నిజం చెప్పండి " అని అడిగింది అరవింద

"నీదగ్గర ఎప్పుడయినా ఏదయినా దాచానా అరూ! నిజంగా నాకేం తెలియదు మా షాహుకారు స్టేటుమెంటు చూస్తే కావాలనే నన్నీ కేసులో ఇరికించాడనిపిస్తోంది పేదవాడి బ్రతుకు అందరికీ లోకువ ఇన్నేళ్లుగా నామంచితనం చూసాడు అయినా ఈనాడు అన్యాయం చేయటానికి క్షణం వెనుకాడాడు కాదు"

"ఇక తప్పించుకునే మార్గమే లేదంటారా ?"

"ఈ కటకటాలవెనక్కు రానేకూడదు వచ్చాక తప్పించుకోవటం నాలాంటివాడి కంత సులభంకాదు"

"ఇప్పుడు నేనేంచేయను ? మీరు లేకుండా ఎలా బతకను ?"

"అధైర్యపడి ప్రయోజనం లేదు అరూ!

మంచిని పెంచిచూడు

మన ప్రయత్నం మన చేద్దాం ఆ తర్వాత ఎలా జరగాల్సిఉంటే అలా జరుగుతుంది!"

"షాహుకారుగార్ని కల్సుకొని మాట్లాడమంటారా ?"

"ప్చ్! లాభంలేదు విజిలెన్సు ఆఫీసరు ఎవరో తెల్సుకో! ఆయనకి నిజం చెప్పుకుంటే ఏమన్నా మార్గం కనిపించవచ్చు"

"అలాగే! నాశయశక్తులా ఆయనకు నచ్చచెపుతాను"

"మళ్ళీ ఎప్పుడు వస్తావు ?"

"మిమ్మల్ని చూడకుండ, ఒక్కపూట ఉండగలనా ?"

"టైమయిందమ్మా!" అని హెచ్చరించాడు జైలు జవాను

కన్నీళ్లతో వీడ్కోలు తీసుకుంది అరవింద!

ఏమయింది అరూ! ఆయన్ని కల్సుకున్నావా ?"

"లేదు ." అరవింద అడ్డంగా తల త్రిపింది

"ఏం దొరకలేదా ?"

"అసలు నేను వెళ్ళలేదు నిన్ననింటికెళ్ళేసరికి ఈ ఉత్తరం వచ్చిందని పిల్లలిచ్చారు ఇదిచూసాక ఇంక ఎవరి దగ్గరికి వెళ్ళాల్సిన అవసరం కనిపించలేదు!" అంటూ గాఢంగా నిట్టూర్చి కవరు ప్రభాకర్ చేతిలో పెట్టింది ఆమె

ఆశ్చర్యంగా కవరు తెరిచి ఉత్తరం బయటకు తీసాడు ప్రభాకర్

"నీభర్త విడుదల కావాలనుకుంటే నా దగ్గరకి వెంటనేరా- కాళింది "

అంతే, మరేంలేదు అందులో "రాక్షసి!" అని పళ్ళు పటపట లాడించాడు ప్రభాకర్.

* * *

వారఫలం

మహేష్

30-5-1975 శుక్రవారం మొదలు
5-6-1975 గురువారం వరకు

మేషం — అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి ప్రయాణాలు ఫలిస్తాయి మిత్రుల సహాయం లభిస్తుంది వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి వారం ఆఖరులో మీరు శ్రమపడినా, ఫలితం దక్కదు స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది వ్యతిరేకమైన వార్తలను వింటారు

వృషభం — మీ కార్యక్రమాలు బాగుంటాయి నూతన వ్యవహారాలు లాభిస్తాయి ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది సజ్జన సాంగత్యం లభిస్తుంది సాహసిక వ్యవహారాలు లాభించగలవు వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది స్త్రీలకు— విలువ వస్తువులు కొంటారు బంధుమిత్రులను కల్సుకొంటారు,

మిథునం — చేజిక్కిన అవకాశాలు జారిపోవచ్చును వృత్తిలో శ్రమ కలుగుతుంది వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు సాటివారిలో గౌరవం లభిస్తుంది

కర్కాటకం — వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు ప్రయాణాలు ఫలిస్తాయి. వారంమధ్యలో ఆందోళనకలుగుతుంది ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది వారం ఆఖరులో మీ కార్యక్రమాల్లో అనుకూలత లభిస్తుంది స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి బంధువులకు చికాకులు ఏర్పడతాయి.

సింహం — మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి రాజకీయ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది వారం ఆఖరులో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది దైవకార్యాలు నెరవేరతాయి

కన్య — వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి నూతన వ్యవహారాలు లాభిస్తాయి అనవసరమైన సందేహాలు కలుగుతాయి ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు వారం ఆఖరులో మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి

తుల — స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి ఉద్యోగంలో గౌరవంలభిస్తుంది విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. వారం ఆఖరులో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది బంధువులకు సహాయం చేస్తారు

వృశ్చికం — వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి సజ్జన సాంగత్యం లభిస్తుంది ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు.

ప్రయాణాలు వాయిదాపడతాయి వారం ఆఖరులో మీ కార్యక్రమాలు నిరాటంకంగా జరపేరతాయి స్త్రీలకు—వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు పుణ్యకార్యాలు చేస్తారు

ధనుస్సు — మీ శ్రమకుతగినఫలితం లభిస్తుంది నూతన వ్యవహారాలు బాగుంటాయి వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి ఉద్యోగంలో గౌరవంలభిస్తుంది స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది

మకరం — ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది ప్రయాణాలు ఫలిస్తాయి ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి రావలసిన డబ్బు అందుతుంది అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి సజ్జన సాంగత్యం లభిస్తుంది స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి వినోద కాలక్షేపాల్లో పాల్గొంటార

కుంభం — మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు వ్యాపారంలో శ్రమ కలుగుతుంది వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి నూతన వ్యవహారాలు లాభిస్తాయి విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు విలాస వస్తువులుకొంటారు

మీనం — వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది మిత్రుల సహాయం లభిస్తుంది వారం మధ్యలో చికాకులు ఏర్పడతాయి వ్యతిరేకమైన వార్తలను వింటారు వారం ఆఖరులో ప్రయాణాలు ఫలిస్తాయి ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది నూతన విషయాలను తెల్సుకొంటారు

విశ్వనాథ్ విశిష్ట దర్శకత్వానికి
డి.వి.యస్. వారి దీటైన నిర్మాణానికి
మహదేవన్ మధుర సంగీతానికి
మరపురాని మచ్చు తునక

డి.వి.యస్. ప్రొడక్షన్స్


జీవనజ్యోతి

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం:
కె. విశ్వనాథ్

నిర్మాత:
డి.వి.యస్. రాజు

సంగీతం:
కె.వి. మహదేవన్





VIJAYA

విజయచిత్ర

అతని చేతల్లో ఆ కాగితం నలిగి నామరూపాలు లేకుండా పోయింది

అరవిందను చూసేసరికి అతనికి కన్నీళ్ళ పర్యంతమయింది "అరూ!"

"మీరు బాధపడకండి కాలం కలిసి రానప్పుడు తాడే పామై కాటేస్తుందట ఏం చేస్తాం ? ఇప్పుడా మెను ఆశ్రయించటం తప్ప మనకు గత్యంతరంలేదు "

"లాభంలేదు అరూ ! కాళింది ఎటువంటిదో నీకు తెలియదు తొందరపడి ప్రేమలేఖ వ్రాసిన ప్రసాద్‌ను ప్రిన్సిపాల్‌తో చెప్పి డిబార్ చేయించింది—వాడుగుండె చెదరి ఆత్మహత్య చేసుకుంటే ఒక్క కన్నీటిబొట్టు రాల్చలేదు సరికదా — పిరికివెధవ అని నలుగురి ముందు అన్నారంది అది మనిషి కాదు అరూ! మానవ రూపంలో ఉన్న కాలనాగు ఆపడగ క్రింద బ్రతకలేకనే పారిపోయి వచ్చాను ఇన్నేళ్ళ తర్వాత మళ్ళీ ప్రత్యక్ష మయింది ఈసారి కాటువేయందే మనల్ని వదలిపెట్టదు తెలిసి దానిముందకి వెళ్ళటం మంచిదికాదు "

అరవింద స్థిరంగా నవ్వింది "ఇంతకన్న మనమిద ముంచుకు వచ్చే కష్టాలంటూ ఏవీలేవు నాకొక్క అవకాశం ఇవ్వండి జయాపజయాలు ఎవరివో మనమే తేల్చుకుంటాము"

"అరూ !"

"పిరికివాళ్ళ పదేపదే చస్తారు — ధైర్యవంతుల్ని పరమరణం ఒక్కసారే వరిస్తుంది— అని మీరొకసారి అనలేదూ ?"

ప్రభాకర్ ఆర్ద్రనయనాలతో అరవింద వైపు చూస్తుండిపోయాడు

"ఆమె అడ్రసు దీనిమీద వ్రాసియివ్వండి "

"తప్పదంటావా ?"

"మీకోసం నాకంటి వెలుగు కాపాడుకోవటం కోసం నాకిది తప్పదు "

* * *

"అమ్మగారూ ! అరవిందమ్మట వచ్చింది " పనిమనిషి చెప్పింది

"లోపలికి రమ్మను"

అరవింద లోపలికి అడుగు పెడుతూ చుట్టూ కలయజూసింది ఆగదిలో అధునికమైన ఆడంబరాలన్నీ ఉన్నాయి. గదిమధ్యగా సోఫాలో వయ్యారంగా కూర్చొని ఉంది కాళింది

"నేను మళ్ళీ పిల్చేవరకు నువ్వు లోపలికి రాకు ఎవ్వరినీ రానీకు "

మంచిని పెంచినవాడు

పనిమనిషి తలపంకించి వెళ్ళిపోయింది

అక్కడ కావల్సినన్ని కుర్చీలున్నాయి — సోఫాలున్నాయి కాళింది కూర్చోమని అనలేదు అరవింద కూర్చోలేదు గదిమధ్యగా స్థాణువులా అలాగే నిలబడి ఉంది ఆగదిలో నిశ్శబ్దం గా కటింది ఎవరు ముందు నోరువిప్పుతారో ఎవరికీ తెలియటంలేదు అసహనానికి ప్రతిరూపం అయిన కాళింది ఐదు నిముషాలకన్న ఓర్చుకోలేక పోయింది !

"ఎందుకు వచ్చావు ?"

"మీరు రమ్మన్నారని !"

"నేను రమ్మనకపోతే వచ్చేదానివి కాదా !"

> **పుస్తకాల ప్రభావం**
>
> ఫ్రెడరిక్ ఫార్సిత్ రాసిన ప్రముఖ నవల " డే ఆఫ్ ది జాకాల్ " పట్ల స్కాట్లండ్‌యార్డ్ చాలాఅసంతృప్తిగా వుందట మరణించిన వ్యక్తి తాలూకు బర్త్ సర్టిఫికేట్‌తో కొత్త పాస్‌పోర్ట్ ఎలా సృష్టించవచ్చో తెలియజేసే పద్ధతిని రచయిత ఈ పుస్తకంలో కళ్ళకుకట్టినట్టు చూపించాడు అంతేకాదు ఈ రచయిత చెప్పిన పద్ధతుల ప్రకారం పాస్‌పోర్టులు సంపాదించడానికి ప్రయత్నించారట ఈ పద్ధతిని ఎలా అరికట్టాలా అని స్కాట్‌లెండ్ యార్డ్ తెగ ఆలోచిస్తోందట

"జరిగిందేదో నాకు తెలియదు మీ ఉత్తరాన్నిబట్టి మీకు తెలుసుననుకొని వచ్చాను "

"నీ తెలివితేటలు నామీద ప్రయోగించకు ఏంజరిగిందో, ఎందుకు వచ్చావో చెప్పు " కటువుగా అంది కాళింది

అరవింద స్థిరంగా నవ్వింది "అంత తెలివితేటలే నాకుంటే మీదగ్గరికి రాకుండానే ఆయన్ని కాపాడుకునేదాన్ని "

"అంతరాలు తెల్సుకొని మనుషులు మసలుకోవాలి !"

"మిమ్మల్ని అవమానించాలని నేనిక్కడకు రాలేదు—నాగొప్పతనం ప్రదర్శించుకుందామనీ రాలేదు నేనేస్థితిలో ఉన్నానో నాకు బాగా తెలుసు మీ యింటికి వచ్చి మీమీద చెణుకులు విసిరేటంతటి తెలివితక్కువదాన్ని కాదు "

"అంటే ? దెప్పి పొడుస్తున్నావా ?"

ఒక్కడుగు ముందుకు వేసింది అరవింద ఆమె కన్నుల నీరు తిరిగింది " క్షమించండి నేనేం మాట్లాడినా మీకు వింత అర్థాన్నిస్తోంది అది నా దురదృష్టం తెలిసో తెలియకో నావల్ల ని, నేనుకాని మీ మనస్సు నొప్పిస్తే మమ్మల్ని క్షమించమని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నాను "

"నీ మొగుడు చేసిన అవమానాన్ని ఏ ఆడది సహించదు "

"పోనీ, నా ముఖంచూసి "

" నీవల్ల నాకేం ఒరుగుతుంది ? నాక్కావల్సింది ప్రభాకర్ దిగిరావటం "

" "

"ఈ కాళిందిని ప్రసన్నురాల్ని చేసుకోవాలని ఎందరో పడిగాపులు పడి ఏడుస్తున్నారు ఇంతమందిని లెక్కచేయని నేను తన స్నేహంకోసం పరితపించి పోతున్నానంటే గడ్డిపోచ క్రింద తీసిపారేస్తాడా ? ఏమిటా అహంకారం? ఏంచూసుకొని ఆపొగరు? "

" "

"మాట్లాడవేం ?"

"ఏం మాట్లాడాలో తెలియటంలేదు " అరవింద నిస్సహాయంగా అంది "

"రచయితగారి అర్ధాంగివి ఆ మాత్రం తెలియదూ ! తెలుసు నీ కన్నీతెలుసు. కాని, ఏం తెలియనట్లుంటావు నన్ను మీ ఆయన నానామాటలూ అంటుంటే వంటింట్లో కూర్చుని అన్నీ విన్నావు—నీలో నువ్వు మురిసిపోయావు పాపం ఇక్కడ మాట్లాడ్డం మాత్రం తెలియదుకదూ ?"

"మీ మాటల మధ్యకి రావటం అనుచితమని నేను రాలేదు రాకపోవటమే నా తప్పయితే మీరేశిక్ష విధించినా నేను భరిస్తాను "

"ఈ వెడబాణా కబుర్లు నాకు నచ్చవు కాని అసలు విషయం సూటిగాచెప్పు మీ ఆయన ఎందుకు జైల్లో పడ్డాడో నీకు తెలుసా ?"

"తెలియదు "

"నీకు తెలియకపోతేనేం—అతను చెప్పంటాడుగా ! ఏమని చెప్పాడు ?"

"దొంగసరుకులు నిల్వచేసినట్లు విజిలెన్సు వాళ్ళ అనుమానం మీద కేసు పెట్టారుట


తప్పక చూడండి
P.S.R. పిక్చర్స్ వారి
మాయా మశ్చీంద్ర
బాబూభాయి మిస్త్రీ
పింజల సుబ్బారావు
VIJAYA

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

వి. ఎస్. ఆర్‌- హైదరాబాదు.

వరకట్నాలంటూ మా మగవాళ్లని దుయ్య బడుతున్నారు కన్యాశుల్కము రోజులు మీకు గుర్తు లేక పోవడం విచారకరం ఆనాడు మీ ఆడువారిని వల్లెత్తు మాట అన్నామా ?

ఎందుకంటారండీ, ఆ నాడూ నష్టపడ్డది ఆడదే కద ! కాటికి కాళ్లు చాచిన వాళ్లు సహితం లోభులైన తల్లి తండ్రులకి డబ్బుపోసి కన్నెల గొంతుకలు కోయలేదా ?!

కలంకన్నా కత్తి పట్టివుంటే మగవారిపై మీ కక్ష మరింత నెరవేరేదేమో

పొరపాటు నాకు మగవారిమీద కక్షలేదు చుట్టూ సమాజం మారాలోయ్ అంటూ కాకి గోల పెడుతూనే ఆడది మారిపోతోంది మా తాతలనాడు ఎలా పడివుండేవారు ? అని యిద్దై పోయే అతని సంకుచిత తత్వం అంటేనే నాకు అసహ్యం.

వి ఆర్ పి ఏలూరు

ఏమండీ, మీ లాంటి పొగరుకలవాళ్ళ పొగరు ఎలా అణచాలి?

అణచలేరు ! గౌరవం యిచ్చి గౌరవం పుచ్చు కోవడం నేర్చుకుంటే మీకు నాదిపొగరుగా తోచదు.

ఎస్ ఎమ్ ఆర్‌- రాజాం

కె ఆర్ గారూ ఒక్క లెటర్‌కైనా జవాబివ్వ లేదు దీనిని పట్టి నీ కెంత మదముందో తెలు స్తోంది

సృష్టికి మూలం, విద్యలకు నిలయం, లక్ష్మికి స్థానం ఆడదానికి వుండకగర్వం మగాడి కెందుకుంటుందయ్యా ?!

జి. ఎస్ ఎన్ ఆర్‌- ఎబ్బెర్లు.

స్త్రీ అనగా అర్థం ?
ఆడది అని కాదా ?!

ఆభావానికి వ్యతిరేకంగా వున్నవారిని ఏమనాలి ?

ఏ భావానికి ? మీరనుకుంటున్నవంటింటికుందేలు స్త్రీ అన్నదానికా ? జగంలో సగం అన్న స్త్రీ గురించా మీరడిగేది ?

ఎస్. ఎస్‌- ఎమ్మిగనూరు.

హనుమంతుడు పొగడ్తవల్ల శరీరాన్ని పెంచు కుంటాడు కదా

బాబ్బాబు దీన్ని గురించి నాకేం తెలియదు దీనిమీద విమర్శనా గ్రంథం రాసిన రంగనాయకమ్మ గారికి లేఖ రాయండి. మీ అనుమానం తీరుస్తారు !

ఆర్. ఎస్ సి- కోసి.

జీవితం విలువైనదంటారు, మరి కాలానికి విలువ లేదా ?

జీవితాన్ని కాలంతోనే కదండీ కొలుస్తాం !

ఎ వి ఎస్ ఎన్ తెనాలి.

సమాజంలో స్త్రీకంటే పురుషులకే ఎక్కువ గౌరవం, మర్యాదలు లభిస్తుంటాయి కుటుంబ వ్యవహారాల్లో ఎక్కువగా జోక్యం కలుగ చేసుకునే వ్యక్తికూడా అతడే. ఏ కారణంవల్ల స్త్రీపురు షుల మధ్య యీ వైరుధ్యం ఏర్పడింది

పోషణభారాన్ని వహించేవాడు పురుషుడు కనుక అనాదిగా అదే దృక్పథం—పాతుకు పోయింది. పోషణ అన్నది డబ్బు ఒక్కటే కాదని, తల్లి, భార్య వాళ్ళచాకిరీకి ఖరీదు కట్టే షరాబులింకా

షాహుకారు తనమీదకి కేసు వస్తుందన్న భయంతో తనకేం తెలియదని – ఈయనదే తప్పని స్టేటుమెంటు ఇచ్చారుట దాంతో అరస్టు చేసారు కాని, ఆయన అటువంట వారుకాదు ''

''అలాగని నువ్వు, మీ ఆయన అనుకుంటే సరిపోతుందా ?''

''సరిపోదు అందుకనే ఆయనకు పడవల్సిన బేడీలు ఈయనకు పడ్డాయి ''

''అంతేకాదు విచారణ జరిగాక శిక్ష కూడ పడుతుంది. ఏడాదో, రెండేళ్లో కఠినశిక్ష వేస్తారు. అప్పుడు రోగం కుదురుతుంది!''

అరవింద కన్నీళ్లుగ్గ పట్టుకుంది ''వారికి శిక్ష పడటమే మీ కానందమా !''

''అవును అటువంటి వాడికి జన్మఖైదు వేసినా చాలదు ''

''దానివల్ల మీకు వచ్చే లాభమేముంది ?''

''అడివి మనిషివి నీకేంతెలుస్తుంది ? పగపట్టినా–ప్రతీకారం తీర్చుకున్నా నాబోటి వాళ్లకే తెలియాలి పాపం, అంటే అన్నాడు కాని ఇన్నాళ్లకు ఒక్కనిజం చెప్పాడు మీ ఆయన కాగితం పూలకి వాసన లేకపోతే పోనీ ... ఇలాంటి బంగళాల్లో ఫ్లవర్‌వాజ్‌లో ఉంచుకునే అర్హతయినా ఉంది గడ్డిపూలకేముంది ?... అందరి కాళ్ళక్రిందపడి నలిగి [illegible] మంటం తప్ప

మంచిని పెంచిచూడు

''అనాలోచితంగా అన్నమాటలకు మీరిం తగా శపించకండి నేనిప్పుడు కష్టంలో ఉన్నాను వారికి దూరమై నేనూ, మాపిల్లలిద్దరు ఒంటరివాళ్లమైపోయాము మాకు వారు తప్ప ఎవ్వరూ లేరు ఇప్పుడు మా అందరి జీవితాలు మీ చేతుల్లో ఉన్నాయి మా తప్పులు మన్నించి మమ్మల్ని గట్టున పడెయ్యండి మీ మేలు జన్మలో మర్చిపోము ''

''నాకిలాంటి మాటలంటే చిరాకు నాతో వ్యవహారం నిక్కచ్చిగా ఉండాలి నీకొక్కవల్సిం దేమిటో చెప్పు నాకొక్కవల్సిందేమిటో చెప్తాను ''

''వారు శిక్షపడకుండ విడుదల కావటం కన్న నాకొక్కవల్సిందేముంటుంది ?''

''విడుదలచేస్తాను, నాకు బదులేమి స్తావు ?''

''నాకంత శక్తి ఎక్కడది ?''

''నీ శక్తికి మించినది అడగను !''

''అప్పుడు మీరేది అడిగినా ఇవ్వగలను ''

''మాట తప్పవుగా !''

''అంత ఒట్టేయించుకోవల్సినంత అపూ ర్వమైనది నా దగ్గరేముంది ?''

''నీకు తెలుసు నటించకు !''

''క్షమించండి ఇంటిదీపాన్ని నిలపెడ తామన్నవారితో పరిహాసమాడేటంత నీచురాల్ని కాను మీరేం చెప్పినా ఒప్పుకుంటాను. వారిని నాకు దక్కించండి ''

''ఆడినమాట తప్పవుగా !''

చటుక్కున కాళింది పాదాలమీద వొంగి పోయింది అరవింద ''మీకు నా మాట మీద నమ్మకం లేకపోతే వారు విడుదలయి వచ్చేవరకు ఇక్కడే కదలకుండ కూర్చుం టాను ''

''అక్కర్లేదు. నీమాటమీద నాకు నమ్మకం ఉంది ''

''ఎంతచల్లనిమాట చెప్పారు!''

''కాని, ఈ విషయాలేవీ ప్రభాకర్‌కి తెలియకూడదు ''

''నేనిక్కడకువచ్చిన విషయం వారికి తెలుసు ! ఎలా దాచటం ?''

''ఆ విషయంకాదు నాకు నువ్విచ్చిన మాట విషయం !''

అరవింద అరక్షణం తటపటాయించింది.


''సందేహిస్తున్నావా ?''

''లేదులేదు వారికి చెప్పను వారికి తెలియకుండానే ఇక్కడికి వస్తాను...''

''సరే, ఇంటికివెళ్ళు.''

''నమస్కారం.''

[ఇంకా వుంది]



ప్రశ్నావళి

లేరని అందేత డబ్బుపెట్టి పోషించే పురుషుడెంతో—కుటుంబపోషణలో తలమునకలుగా వుండే స్త్రీ కూడా—అంతేనని యిప్పటికీ గ్రహించక, గ్రహించినా, సర్వాధికారాన్ని వదులుకోలేక తికమకలు పడుతున్నారు పురుషులు ఈ సంకుచిత మనస్తత్వంవల్లే —'ఆడదాని సంపాదనను కూడా అలుసుగా చూడ్డం జరుగుతూంది (అక్కడికి తమ సంపాదన కష్టపడి సంపాదించిన దన్నట్టు —ఆడది తేలికగా సంపాదించినట్టు! ఇద్దరు చేసేది ఒకేరకం ఉద్యోగాలే అయినా—యీనాటికీ అలవాటైపోయిన పురుష ప్రకృతి

ఎ వి ఎస్ ఆర్ గుంటూరు

సంపాదించే ఉద్యోగినిని వివాహం చేసుకున్నాను ఆమెవల్ల సాంసారిక జీవితంలో ఎన్నో చిక్కులు వచ్చినా సహించాను. ఇద్దరు పిల్లలు ఇప్పుడు

మీ కోర్కె మెచ్చుకోదగిందే కాని మీరామెని ఉద్యోగం కోసమే వివాహం చేసుకున్నారా? భార్యగా ప్రేమించాలని చేసుకున్నారా? సర్వసాధారణంగా "సంపాదించే" మనిషిగా చూస్తూ — యింకా ఇంటి బాధ్యతలలో "కనేయంత్రం"గానే వుండాలంటూ కోరుకునే యీనాటి కొందరు మగవాళ్ళ ద్వంద్వ నీతులకి, ద్వంద్వ వ్యక్తిత్వాలకి—ఉద్యోగినులైన భార్యలు బలిఅయి పోతున్నారనడం అబద్ధంకాదు సంపాదించే మగవాడికెంత గౌరవం వుందో—అలాగే సంపాదించే ఆడదానికి కూడా ముఖ్యం (ఆమె తల్లి అయినంత మాత్రాన పెళ్ళాం అయినంత మాత్రాన, సోదరి అయినంత మాత్రాన వ్యక్తిత్వం అనవసరం అనుకోకండి)

పి వి ఆర్ నాగిరెడ్డిపల్లి

ఆత్మీయత, అనుబంధం అంతా నాటకం అంటే ఏకీభవించ లేను మీరు?

అంతా బూటకం కాదుకాని యత్కించిత్ స్వార్థంతో కూడి వుంటాయంటాను

కె ఎస్ బి అమృతలూరు

అదికారం నుంచి భర్త అధీనం నుంచి తప్పించుకుంటున్న నవస్త్రీ పోకడలకీ ఎంతో గౌరవానివ్వాలనిపిస్తోంది ఒక పురుషుని నీడకింద నివసించే బతుకన్ని ధిక్కరించకల్గే యిల్లాలు ఈనాడు ఎంతోగౌరవంపేర, ఉద్యోగంపేర, ఫేషన్‌పేర వెయ్యిమందికి దాస్యం చేస్తోంది మరి ఏది మీ స్వతంత్ర సాధించిన ప్రగతి?

గుక్క తిప్పుకుని మాట్లాడు బాబూ! అధికారం, అధీనం, బానిస, దాస్యం —యివన్నీ — ఒక పురుషుని నీడలో అనుభవించేకంటె స్వేచ్ఛగా వుండి—ఆ బతుకు ప్రపంచంలో తన్నెత్తు అనుభవించడానికి ధైర్యం చేస్తున్న స్త్రీ — ప్రగతి పథంలో నడుస్తున్న స్త్రీ భర్త యీ వ్యక్తిత్వానికి తగిన చోటు యిచ్చి వుంటే—మీరన్నట్టు ఒద్దొక్కవసిన పనేముంది? మొగుడు కొడితే దెబ్బ నపోయే మాదాకవళంవాడూ కొట్టాడన్న సామెత మీరు వినలేదా?! అంచేత స్త్రీ సాధించుకల్గిన ప్రగతి ఎప్పుడూ పురుషుని మానసిక వైశాల్యాన్నిపట్టే వుంటుందనీ, అది మీకూ నాకూ మంచిదనీ గ్రహించండి

జి. వి ఆర్ ఎమ్మిగనూరు

'ఎవరు స్నేహితులో యీ రోజుల్లో తెలుసుకోవడానికి లేకుండా వుంది

తెలిసీ తెలియని స్నేహితుడికంటె —బాగా తెలిసిన శత్రువు మెరుగు బ్రదర్

సీరియల్

శమంత - హేమంత

పి.వి.ఆర్. శివకుమార్

(గత సంచిక తరువాయి)

"ఎందుకు తీశావురా? ఏం చేశావు దాన్ని?" అరిచింది సావిత్రి

"పరీక్ష ఫీజు కట్టటానికి తీసుకెళ్లాను"

"ఆఁ! పరీక్ష ఫీజు వారం రోజుల క్రితమే నేనిచ్చానుగా ఆ డబ్బు?"

"ఆ డబ్బు ఫీజు కట్టలేదు ఒక ఫ్రెండ్‌కి కావాలంటే, అప్పు యిచ్చాను"

"నీకు ఫీజు కిచ్చిన డబ్బు స్నేహితుడి కివ్వడమేమిటి? ఆ విషయం యింట్లో చెప్పక, యివాళ గొలుసు దొంగిలించుకుపోవట మేమిటి? సవ్యంగా బ్రతకదల్చుకోలేదుట్రా, దౌర్భాగ్యుడా!"

బలవంతంగా లేచి, శంకరంమీదకు వెళ్లారు అంతవరకూ ప్రేక్షకుడుగా వుండిపోయిన బలరామయ్యగారు

"మీరు మాట్లాడకండి నాన్నా, మీకేం తెలుస్తుంది యింట్లో కూర్చుని? ఒక్క పైస చేతి ఖర్చు కిమ్మంటే యివ్వరు బయట నాకెన్ని ఖర్చు లుంటాయో తెలియదు అదేమంటే, ఒకటే లెక్చర్లు దరిద్రపు ఏడుపు"

"ఎంత మాటన్నావురా, రాస్కెల్! దొంగపన్లు చేస్తోంది చాలక, యింకా ఎదురుతిరిగి మాట్లాడుతున్నావా?

గెటౌట్! ఆ గొలుసు తీసుకువచ్చేదాకా యింట్లో అడుగు పెట్టావా, నరికి పాతేస్తాను ఫో బయటికి ఫో"

రౌద్రంగా అరిచాడు బలరామయ్యగారు

"పోతాను నాకేం బ్రతకటం చేతకాదనుకుని బెదిరిస్తున్నారా? యీ నరకంలో పూట పూటా మాటలు పడుతూ బ్రతికేకన్న, బయటకు పోవటమే మేలు! కూలి చేసుకునన్నా బ్రతగ్గల్ను"

ధీమాగా తలెగరేస్తూ పౌరుషంగా అన్నాడు వాడు

"కూలి కాదురా పైస ముష్టి కూడా వెయ్యడెవ్వడూ నీ మొహాన! అడుక్కున్నా రోజు గడవక, కుక్కలా రావాల్సొంటుంది మళ్లీ నా కాళ్ల దగ్గరకే! ఫో"

మారు మాట్లాడకుండా, విసురుగా బైటికి నడిచాడు శంకరం

"త్రాష్ఠుడు! వంశాన చెడబుట్టాడు"

గుండెలు పట్టుకు మంచంమీద కూలబడిపోయారు బలరామయ్యగారు వంటింటి గుమ్మంలోనే చదికిలబడిపోయింది సావిత్రి శమంత తండ్రి పక్కలో కూర్చుని, గుండెలు రాయసాగింది

మరో గంట గడిచేక, భోజనంచేసి రూముకి వెళ్తూ, చూసిపోదామని వచ్చిన ఆదిత్య, విషయమంతా తెలుసుకొంటూనే కంగారుపడుతూ బలరామయ్యగార్ని పరీక్షించాడు ఎవరితోనూ ఒక్క మాట గూడా మాట్లాడకుండా బయటికి వెళ్లి, టాక్సీ తీసుకువచ్చాడు

"ఆయన్ని వెంటనే హాస్పిటల్‌కు తీసుకువెళ్లాలి" అన్నాడు సావిత్రి భయంతో శోకాలు పెట్టబోయింది

"మీరనవసరంగా భయపడకండి పిల్లలు యుడుసుకుంటారు ఏం ఫర్వాలేదు నేనూ, శమంతా తీసుకువెళ్తాం" తనూ వస్తానని బలవంతపెడుతున్న ఆమెను ఆపి, ఆయన్ని టాక్సీలోకి చేర్చాడు

వెళ్లీ వెళ్లటంతోనే ఎమర్జెన్సీ వార్డులో అడ్మిట్ చేయించాడు ఆ అర్ధరాత్రివేళ, స్పెషలిస్ట్‌కి ఫోన్ చేయించి పిలిపించాడు తనకు చేతనయినంతవరకూ పోరాడాడు

ఎన్ని చేసినా లాభంలేకపోయింది చివరిసారిగా హాస్పిటల్‌తో తనకున్న రెండుగంటల ఋణాన్ని తీర్చుకు వెళ్లిపోయారు బలరామయ్యగారు

వాకిట్లో టాక్సీ ఆగిన చప్పుడుకి, మగతగా కునుకుతున్న సావిత్రి గబగబ లేచివచ్చింది

"ఏమిటే అప్పుడే వచ్చేశారు? జాయిన్ చేయనవసరం లేకపోయిందా? ఎలాగుందాయనకి?" అంటూ కంగారుగా అడిగింది ఎదురుగా వచ్చిన శమంతని కొంగు నోటికి అడ్డంపెట్టుకు, లోపలికి నడిచింది శమంత

డ్రైవర్ సాయంతో ఆదిత్య లోపలికి తెస్తున్న 'కట్టె'ని చూడగానే గుండె ఆగిపోయింది ఆమెకి

"అయ్యో! ఏమయిందిరా దేవుడా! ఏంచేసి, తీసుకొచ్చావు బాబూ ఆయన్ని?" అంటూ గభాలున ఆ శవంమీద పడిపోయింది.

మాట్లాడకుండా, శమంత పరిచిన చాపమీద ఆ శవాన్ని పడుకోబెట్టి, "మీ పిన్నిగార్ని పట్టుకో శమంతా! ఆమె ఏడుస్తుంటే, పిల్లలుగూడా బెంబేలుపడిపోతారు" అతి కష్టంమీద అన్నాడు

అప్పటివరకూ అణచిపెట్టుకున్న దుఃఖం ఒక్కసారిగా పొంగిపొర్లింది శమంతకు

"పిన్నిని నేను ఓదార్చాలి! నన్నెవరు ఓదారుస్తారు ఆదిత్యబాబూ! నాకున్న ఒక్క వ్యక్తీ, శక్తీ మా నాన్న! ఆయనే వెళ్లిపోయిన యీ లోకంలో యింక నాకు దిక్కెవరు?

నాన్నా నాన్నా అప్పుడే వెళ్లిపోయారా! మీకోసం యిన్ని కష్టాలుపడుతున్న నాతో చెప్పనైనా చెప్పకుండా వెళ్లిపోయారా" అంటూ మీద పడి, అవిరామంగా విలపించసాగింది

ఆ హడావిడికి చుట్టుపక్కలవాళ్లు గూడా చేరసాగారు ఆదిత్య కళ్లు తుడుచుకుంటూ, కావల్సిన పనులు చూడసాగాడు

సావిత్రికి నలుగురక్కలూ, ఇద్దరు తమ్ముళ్లూ వున్నారు ఆమె తల్లిదండ్రులకీ, నలుగురక్కలకీ టెలిగ్రాములు పంపాడు బలరామయ్యగారికి అన్నదమ్ములెవ్వరూ లేరు ఒక్క చెల్లెలు మాత్రం వుంది ఆమెకీ టెలిగ్రాం పంపాడు

ముందురాత్రి బయటికి వెళ్లిపోయిన శంకరం, మర్నాటి ఉదయానిక్కూడా రాలేదు అంత దుఃఖంలోనూ పక్కింటి కుర్రాడికి చెప్పి, శంకరంకోసం వాడి స్నేహితులనబడే వాళ్లందరి యిళ్లలోనూ వెదికించింది శమంత అతడెక్కడా లేడు!

'ఆఖరికి కడసారి చూపు దక్కించుకు, తలకొరివి గూడా పెట్టవుట్రా తమ్ముడూ' అంటూ ఆమె విలపిస్తుంటే, ఓదార్చటం ఎవ్వరితరం కాలేదు

సాయంత్రం నాలుగుగంట లవుతోందిగానీ, బంధువులెవ్వరూ రాలేదు అంతా దూరాల వున్న వాళ్లే కావటాన అంత త్వరగా రాగల అవకాశమూ లేదెవ్వరికీ సావిత్రి తల్లీ, తండ్రీ మాత్రం దగ్గర్లోనే వుండటాన మధ్యాహ్నానికే వచ్చేశారు వచ్చినా వాళ్లు చేయగలిగిందేమీ లేదు — మాట సహాయానికి పెద్ద దిక్కుగా నిలబడటంతప్ప ఇద్దరూ ఆరు పదులు దాటిన వృద్ధులే! కూతుర్ని చూస్తూనే యిద్దరూ కుప్పకూలిపోయారు — నిన్ను అన్యాయం చేశాం తల్లీ — అంటూ

నాలుగు దాటటంతో చుట్టుపక్కలవాళ్లకి చురచుర పుట్టుకొచ్చింది

"ఎంతసేపు చూసి ఏం లాభం? శవాన్ని పెట్టుకు కూర్చోలేంకదా! కానియ్యండి, కర్మకాండ మొదలుపెట్టం"డంటూ తొందరపెట్టసాగారు

అప్పటికే ఆదిత్య ఆ పనులన్నీ చూస్తున్నాడు అతడే వెళ్లి బ్రాహ్మల్ని పిల్చుకువచ్చాడు వాళ్లు తమతోనే, కావల్సిన సరంజామా అంతా తీసుకువచ్చారు పాడె' కట్టటం ప్రారంభించారు

పుట్టేటప్పటికన్న ఎక్కువ ఖర్చూ, శ్రమా, ఆర్భాటమూ అవసరమవుతాయి మనిషి చచ్చిపోయినపుడు!

పుట్టుకయినా, చావులయినా కలిగినింటనే ఆర్భాటంగా జరుగుతాయిగానీ, లేనింట ఏదయినా ఒక్క రీతిగానే, నిరాడంబరంగా జరిగిపోతాయి నలుగురు విలపించేవాళ్లుగూడా లేకుండానే లేచింది

జరిగిన కథ 6 ధనలక్ష్మి కొడుకు ఆదిత్య డాక్టరు శమంత తండ్రి బలరామయ్యగారికి గుండెజబ్బు ఆదిత్య వైద్యం ప్రారంభిస్తాడు శమంత సంపాదనపై ఆధారపడాల్సి వచ్చినందుకు బాధపడుతూంటారు బలరామయ్యగారు మేనకోడలు శమంతను వివాహం చేసుకోవాలనుకుంటాడు ఆనంద్ స్త్రీ వ్యక్తిత్వాన్ని గుర్తించని ఆనంద్ శమంతకు నచ్చడు శమంత ఆరోగ్యం దెబ్బతింటుంది ఆమెను వివాహ మాడ్తానని ఆదిత్య ఆమెకు తెలియజేస్తాడు శంకరం గొలుసును దొంగిలిస్తాడు

బలరామయ్యగారి శవం! శమంతా, సావిత్రీ, ఆమె తల్లిదండ్రులూ తప్ప మనస్ఫూర్తిగా బాధపడుతున్న వాళ్ళెవ్వరూ లేరక్కడ. పిల్లలిద్దరూ చిన్నవాళ్ళు. అయోమయంగా ఏడవటం తప్ప, అర్థం చేసుకునే వయసు కూడా లేని అభాగ్యులు.

శవాన్ని ఎత్తటానిక్కూడా పేచీయే వచ్చింది. ఎవరూ ముందుకు రావటంలేదు. కిరాయి మనుషుల్తో మోయించటం సావిత్రి తండ్రికి యిష్టం లేకపోయింది. చివరికి, ఆదిత్య ముందడుగు వేసి, ఒక కొమ్ము పట్టగా, ఇరుగు—పొరుగులోంచి మిగతా ముగ్గురూ రాక తప్పలేదు. చిన్నవాడే అయినా రెండో కొడుకు చేతికి 'కుండ' నిచ్చి, నడిపించారు బ్రాహ్మలు.

అప్పటివరకూ నిగ్రహించుకున్న శమంత, అందరూ కదిలేసరికి యిక ఆపుకోలేకపోయింది. ఒక్కసారిగా పెద్దగా విలపించింది,

"నువ్వున్నావనే ఆశతోనే, ధైర్యంతోనే యిన్నాళ్ళూ జీవిస్తున్నాను నాన్నా! అమ్మని ఎరక్క పోయినా, మీలోనే ఆమెనీ చూసుకు ఓదార్పు పొందాను. ఇప్పుడు మీరుగూడా పోతే, యింక దిక్కెవరు నాన్నా... వెళ్ళకండి నాన్నా!



అంతర్దర్శనం

ఆకలి ... ఆకలి.

"నన్ను జూడు — నా అదం జూడు..."

కొవ్వెక్కిన సినిమా పాట

నిరుద్యోగం ... నిరుద్యోగం.

"ప్రభుత్వ కార్యాలయాల్లో

నియామకాలు రద్దు..." గర్జింపు.

పట్టభద్రుల నీసుతున్న విశ్వవిద్యాలయాలు

నవ్వుతున్నాయి పక్కన

అయ్యో — కరువు ... కరువు.

"నమ్మగ్లర్లను పట్టుకుంటున్నామాగండయ్యో

కరువు నివారణకు"

విషపు ఊటలాంటి నవ్వు.

అయ్యో—చీకట్లో దిష్టిబొమ్మల్లా కృంగిపోతున్నాం

"ఇంకేం ... మీ ఒంటిమీద బట్టలుకూడా

అక్కర్లేదన్నమాట...ఒకరికొకరుకనబడరుగా—"

హహహ్హా

అయ్యో — చస్తున్నాం.

"పోవయ్యో ఒట్టిజోకు — ఆ విస్కీని

గ్లాసులో వంపరా."

.........,

ఈ దారి ఎటు —

— రామా చంద్రమౌళి

ఆదిత్యబాబూ, తీసుకెళ్లకండి ఆదిత్యబాబూ! మా నాన్నని నాకు దూరం చేయకండి.

అనాడు, ముక్కూ మొహం ఎరగని మిమ్మల్ని అర్ధరాత్రివేళ వచ్చి పిల్చుకొచ్చిందీ, ఆశ్రయించిందీ ఆయన్ని బుగ్గిపాలు చేస్తారనేనా?

'నీకేం ఫర్వాలేదు శమంతా, నా ట్రీట్‌మెంట్‌తో ఆయన్ని మామూలు మనిషిని చేస్తాను. ఆయన ప్రాణానికి నా ప్రాణం అడ్డు' అంటూ కబుర్లు చెప్పారే, అవన్నీ కబుర్లుగానే మిగిలిపోవలిసిందేనా? చెప్పండీ..."

అంటూ రోదిస్తుంటే, ఆదిత్య గుండెను ఎవరో పిండినట్లయింది. అశక్తుడై, బరువుగా ముందుకు కదిలాడు.

బేలగా వున్న ఆమె రోదనకి ఆ యింటి పరిస్థితులూ, సావిత్రి ప్రవర్తనా తెలిసిన అందరూ కళ్లు తుడుచుకున్నారు.

* * *

వారంరోజులు గడిచిపోయాయి. శంకరం జాడ లేదు. జరగవల్సిందంతా రెండవ కొడుకుచేతే జరిపిస్తున్నారు. ఖర్చు విషయమంతా ఆదిత్య చూసుకుంటున్నాడు. శమంత తన దగ్గరున్న డబ్బు అతని చేతిలో పెట్టింది. అప్పుడేమీ వాదించకుండా ఆ డబ్బు తీసుకున్నా, అది విడిగానే వుంచి, తన డబ్బే వాడుతున్నాడతను.

శమంత – హేమంత

అయిదోరోజు నుంచీ ఆఫీసుకి వెళ్తోంది శమంత.

ఆ అయిదురోజులూ యింటవున్నా, ప్రతి క్షణమూ తండ్రి గుర్తువచ్చేవాడు. బంధువుల ఓదార్పులు, ఇరుగు — పొరుగుల రాకపోకలు, కర్మకాండ హడావిడి, వుండి వుండి మధ్యలో ఎవరో వచ్చినప్పుడల్లా చెలరేగే ఏడుపులు — ఆమెకు పిచ్చెత్తించేలా తయారయింది పరిస్థితి.

శమంతకు వంటరిగా ఏ అడవిలోకన్నా పోయి, బరువుతీరా ఏడవాలనిపించసాగింది. ఇంటికన్న ఆఫీసులోనే నయమేమోననిపించింది. అక్కడన్నా మౌనంగా, ఏకాంతంగా కూర్చోగలదు. పని చెయ్యగలిగితే, మనసు కాస్త మరిపించుకోవచ్చు. లేదా, మౌనంగా కూర్చున్నా తన ఆఫీసర్ ఏమీ అనడు.

అందుకే ఆమె ఆఫీసుకు వెళ్లివస్తోంది.

క్రమంగా పన్నెండురోజులూ పూర్తయ్యాయి. వచ్చిన బంధువులంతా వెళ్లిపోయారు.

సావిత్రినీ, పిల్లల్నీ తమతో వచ్చెయ్యమన్నారు ఆమె తల్లిదండ్రులు.

"ఎందుకు తాతగారూ! పిన్నీ, తమ్ముళ్ళూ నాతోనే వుంటారు." అంది శమంత.

"ఈ పిల్లకి వాళ్ల మేనమామ నిస్తామన్నారు కాదుటే అమ్మా? మరి ఎందుకు కాలేదూ? ...

... ఆ డాక్టరెవరే, ఎందుకంత చనువుగా తిరుగుతున్నాడు యింట్లో? ... అందుకేనా ఏమిటీ మేనమామని కాదన్నదీ పిల్ల?

... ఏమోనమ్మా, జాగ్రత్తగావుండు! గుండెమీది కుంపట్ని దించుకోకుండానే, నీమీద వదిలి వెళ్లిపోయాడు అదృష్టవంతుడు! గుర్రమంటి పిల్లా, పరుగులెత్తే వయసు — అదుపులేని రోజులూనూ! ... ఖర్మ" అంటూ శమంతకు వినీ, వినపడకుండా ఆరాలుతీసింది, సావిత్రితో ఆమె తల్లి.

శమంతకు అసహ్యంవేసింది. బాధ గల్గింది. బావురుమని ఏడవాలనిపించింది. ఏమీ చెయ్యలేక, ఆ మాటలు విననట్లు వూరుకుంది.

సావిత్రి తల్లిదండ్రులూ వెళ్లిపోయారు.

15

ఒకప్పుడు అత్యంత ఆనందాన్నిచ్చే సంఘటనలే, మరొకప్పుడు — మరో రకం పరిస్థితుల్లో—విచారానికీ కారణమౌతూ వుండటం లోకసహజం.

ఆదిత్యకు, ఎన్నాళ్ళగానో ఎదురు చూస్తున్న ఫారిన్ ట్రైనింగ్ అవకాశం వచ్చింది!

ఆరు నెలలపాటు 'హార్ట్ డిసీజెస్' విషయమై స్టేట్స్‌లో శిక్షణ పొందటానికి ప్రభుత్వం అవకాశాన్నిచ్చింది అతడికి. నెల రోజుల్లో బయల్దేరవల్సి వుంది.

ఆ మధ్యాహ్నమే ఫోన్ చేశాడు ఆదిత్య శమంతకు, ఆ సాయంత్రం ఒక్కసారి పార్కుకు రమ్మని. ఇంటిదగ్గర అన్ని విషయాలు మాట్లాడే స్వేచ్ఛ దొరకటం యిప్పుడు అసాధ్యం!

సాయంత్రం ఆమెకు చెప్పాడు,

"ఈ అవకాశం ఏడాదినుంచీ ఎదురు చూస్తున్నది! అదృష్టం బావుండివుంటే... స్టేట్స్‌నుంచి రాగానే... మొదటి పేషెంట్‌గా... మీ నాన్నగారికే ట్రీట్ చెయ్యాలని ఆశపడ్డాను!

నాకా అవకాశం, అదృష్టం లేకపోయాయి!"

ఆదిత్య గొంతు గద్గదమైంది. అతడి కళ్లలో నీటి బిందువులు నిల్చాయి.

తల దించుకుంది శమంత.

"నేను వెళ్లేలోగానే మీ పిన్నితో, మన వివాహ విషయం చెప్పేస్తాను."

"అమ్మో! వద్దు." కంగారుగా అంది శమంత, "ఇప్పుడు... కొండంత దుఃఖంలో వుంది... ఆమెతో యిలాంటి మాటలు వద్దు. మీరు తిరిగి వచ్చిన తర్వాతే మాట్లాడవచ్చు."

జాలిగా చూశాడామెవైపు ఆదిత్య.

"అసలు నా ఉద్దేశ్యం వేరు శమంతా!

ఇక్కడి, యీ వాతావరణ పరిస్థితుల్లో, నేనూ లేకుండా నువ్వు వంటరిదానివై మనలేవు. వీలు కుదుర్చుకుని యీ నెలలోనే ఏ గుళ్లోనో పెళ్లి కానిచ్చేస్తే, యిద్దరం కలిసే వెళ్లిరావచ్చు."

"ఇంకా నయం! అదెలా కుదురుతుందండీ! నాన్న పోయిన దుఃఖ భారం యింకా తీరనన్నా లేదు. తగుదునమ్మా అని, నేను... పెళ్లి పీటలమీద కూర్చోనా?"

"నువ్వలా బాధ పడొద్దు శమంతా! స్థిమితంగా నా మాట అర్థం చేసుకో.

ఆయన పోయిన ఏడాదిలోగా, కూతురుకి పెళ్లిచేస్తే, ఆ కన్యాదానఫలం ఆయనకే దక్కుతుందంటారు.

అలాటి మూఢనమ్మకాల్తో మనకి పనిలేకపోయినా, ఆ కారణంవల్ల యీ పెళ్లిని ఎవరూ ఆపహసించరు.

ఇంక, నేనుగూడా దూరంగా వెళ్లిపోతే, నీకు యిక్కడెవరుంటారు చెప్పు!

ఒక్కతెవీ చచ్చీ, చెడీ ఆ ఉద్యోగమూ, యింటి చాకిరీ చేస్తూ, మీ పిన్ని సానుభూతికి కూడా నోచుకోకుండా, యిలాగే గడుపుతూ వుంటావా? ఎందుకోసం?

మీ నాన్నగారు ఏనాడైతే మనకి దూరమైపోయారో, నీకూ యీ యింటికీ ఆనాడే ఋణం తీరిపోయింది. ఇంకా ఏం బావుకోవాలని, నువ్వక్కర్లేదంటూ చీదరించుకునే ఆ యింటివాళ్ల కోసం నీ శ్రమా, శక్తీ ధారపోసుకుంటావు?

పైనుండి మీ నాన్నగారుకూడా నువ్వో ఇంటిదానివై, జీవితాన్ని అనుభవిస్తుంటేనే సంతోషిస్తారు — ఆత్మశాంతిని పొందుతారుతప్ప — తను బ్రతికుండగా కూడా నువ్వీ బాధ్యతల్నీ, బాధల్నీ భరిస్తుండటం సహించక బాధపడిన మనిషి, యింకా నువ్వీ గానుగలోనే తిరుగుతుండటాన్ని ఏమాత్రమూ హర్షించరు!

నామాట విని, ఆమెను పుట్టింటికి వెళ్లిపోనీ! నువ్వు నాతో వచ్చెయ్!"

"మీకు తెలియదు ఆదిత్యబాబూ! మా పిన్ని పుట్టింటికి వెళ్లినా సుఖంగా బ్రతకలేదు. అక్కడ ఈమెనీ, తమ్ముళ్లనీ కూర్చోపెట్టి పోషించగల ఆస్తి ఏమీలేదు. ఆమె తల్లిదండ్రులే రోజుల్ని దినదిన గండంగా గడుపుతున్నారు. ఇలాటి పరిస్థి

తుల్లో ఆమెని పుట్టినింటికి భారంచేస్తూ పంపేసి, నా బాగు నేను చూసుకుని, ఎక్కడో వున్న మా నాన్న ఆత్మకి ఆ చర్య శాంతి కల్గించిందని నమ్మనా ?''

''వద్దు శమంతా ! పోయిన ఆయన ఆత్మకి శాంతి కలుగుతుందేమోనన్న భ్రమతో బ్రతికున్నంత కాలమూ నీ జీవితాన్ని బలిపెట్టుకోవద్దు.

నీ మొహం ఈమధ్య ఎప్పుడన్నా అద్దంలో చూసుకున్నావా ? ఎంత భయంకరంగా చిక్కిపోయావో యీమధ్య — నీకసలు తెలుస్తోందా ? ఇలాగైతే, కొన్నాళ్ళకి నువ్వు ఎముకలగూటిగా మారిపోయినా ఆశ్చర్యంలేదు.

లాభంలేదు శమంతా, నిన్నిక్కడ వంటరిగా వదిలి, నేను వెళ్ళిపోలేను. మారు మాట్లాడక, నాతో వచ్చెయ్.

నీకు ట్రీట్‌మెంట్, విశ్రాంతి, మనశ్శాంతి చాలా అవసరం. ఇలా ఎన్నేళ్ళు కాచుకున్నా యీ సమస్యలు తీరేవి కావు, నా మాట విని, అర్ధం లేని త్యాగాలు చెయ్యకు.''

''సారీ ఆదిత్యబాబూ !'', స్థిరంగా అంది శమంత, — ''కనీసం మా శంకరం తిరిగివచ్చేంత వరకైనా మేమంతా ఇక్కడుండాలి. తప్పదు. మా పిన్నికి వాడిగురించి అపరిమితమైన బెంగగా వుంది. వాడిని నేనే తొందరపడి, మాటలనిపించి, వెళ్ళగొట్టానని ఆవిడ భావం ! .

తండ్రి పోయిన కబురన్నా తెలియదు. ఎక్కడున్నాడో, ఏం చేస్తున్నాడో! వాడొచ్చి యింటిని ఆదుకుంటే తప్ప, నాకు స్వతంత్రం రాదు. అందాకా నే నెక్కడికీ కదిలిరాలేను.

మీరు క్షేమంగా వెళ్ళి... లాభంగా ... రండి.''

కన్నీళ్ళలోంచే నవ్వింది శమంత.

''మొండిదానివి శమూ ! ఎంత చెప్పినా వినవు. నీ స్థైర్యమూ, మనోధైర్యమే నిన్ను కాపాడాలి.'' బాధగా, నిరాశగా అన్నాడు ఆదిత్య. ''నే నొక్కణ్ణీ అక్కడికి వెళ్ళినా, నా మనసు ఎప్పుడూ నీ చుట్టూనే పరిభ్రమిస్తూ వుంటుంది. తిరిగివచ్చేసరికి యిదివరకటి శమంతలా మళ్ళీ ఆనందంగా, ఆరోగ్యంగా ఎదురొస్తావు కదూ !

రేపుదయం ఒక్కసారి హాస్పిటల్‌కి రా ! మా ఫ్రెండ్ మరో డాక్టర్‌కి పరిచయం చేస్తాను. నేవచ్చే వరకూ, నీ ఆరోగ్యం విషయం కనిపెట్టే బాధ్యత ఆయన కప్పగిస్తాను.


ఎవరికెన్ని చెప్పినా, నా కోసమైనా నువ్వీ దుఃఖాన్ని మరిచి, సంపూర్ణారోగ్యం పుంజుకు తిరిగాలి శమంతా ! దయచేసి, యిలాగే కృశించిపోయి, నా బ్రతుకునీ చీకటి చెయ్యకు. నాకు నువ్వు కావాలి— నువ్వే కావాలి ! నువ్వు లేందే నా కింక యీ లోకంలో మరేం మిగలదు...'' అతడి గొంతు గద్గదమైంది.

మర్నాడే ఆమెను తీసుకువెళ్ళి, తనకు తెల్సిన స్పెషలిస్ట్‌కి పరిచయం చేశాడు. అతనితో విడిగా ఆమె పరిస్థితుల్నీ, తనామెని వివాహ మాడబోతున్న విషయాన్నీ, ఆమె ఆరోగ్యం కోలుకునేలా చూడవల్సిన బాధ్యతనీ చెప్పాడు.

అతడి భరోసాతో కొంత భారం తీర్చుకున్నట్లు ఫీలయాడు. చివరికి, వెళ్ళవల్సిన రోజు రానేవచ్చింది. కన్నీటితోనే వీడుకోలిచ్చింది శమంత.

[ఇంకా వుంది]

''మాశావులోయ్ ! మనుషుల్ని బోనుల్లోపెట్టి ఎలా తిప్పుతున్నారో మనమధ్య'' అనుకుంటున్నట్లు వున్న యీ ''సింహాల కుటుంబం'' 'ఫ్లోరిడా' [అమెరికా] అడవుల్లో విలాస యాత్రీకులు చూడటానికి అనువైన ''వన్యమృగ రక్షిత ప్రాంతం''లోనివి. ఇక్కడ ఖడ్గమృగాలు, ఏనుగులు, జీబ్రాలు అవీ తిరుగాడుతుంటే, మనంకూడా ''ఎయిర్ కండిషన్డ్'' కారుల్లో లోపల తలుపులు తాళాలేసుక్కూర్చొని ఎంతసేపయినా తిరగ వచ్చును.





"పెళ్లికాని తండ్రి"

అక్కినేని ప్రోగ్రామ్

యావద్భారతం గర్వించదగ్గ శృంగార నాయకుడు, దక్షిణభారతం మెచ్చదగ్గ మేటి నాయకుడు, యిప్పటికీ ఆంధ్రుల అభిమాన నాయకుడు ఎవరయ్యా అని ప్రశ్నిస్తే వచ్చే సమాధానం నాగేశ్వరరావనే.

అమెరికాలో శస్త్రచికిత్స అయిన తరువాత అక్కినేని మరింత ఆరోగ్యవంతుడుగా అగుపిస్తున్నారు. ఆయన ఎప్పట్నుంచి షూటింగుల్లో పాల్గొంటారో తెలుసుకుందామని వుర్విళ్లూరేవాళ్లు కొందరైతే, ఎవరెవరికి అంగీకరించారో తెలుసుకుందామని వుబలాటపడేవాళ్లు మరికొందరున్నారు.

అక్కినేని ప్రస్తుతం అంగీకరించిన చిత్రాలు మూడు. మొదటి చిత్రంగా క్షేత్రయ్య, రెండవ చిత్రంగా బంగారుబొమ్మలు, మూడవ చిత్రంగా సెక్రటరి ప్రారంభమవుతాయి.

ఈ మూడుగాక మరో పదిమంది అక్కినేనితో చిత్రాలను నిర్మించబోతున్నారు. ఈ పదిమందిలో కొందరి పేర్లు యిప్పుడే బయటపడితే, త్రిల్ పోతుంది.

సెక్రటరి ఎప్పుడు ?

ప్రేక్షకులు ఆతురతతో ఎదురుచూస్తున్న

మహిజా పిక్చర్స్ !

ఒక సాంఘికాన్ని తెలుగు, కన్నడ భాషల్లో నిర్మించబూనుకుంది. రెండు భాషలను తెలిసిన హీరోయిన్లను నిర్మాత ప్రకాశరావు పెట్టదలచారు. తెలుగులో రామకృష్ణ హీరోగా నటించగలరు. సి. ఎస్. రావ్ దర్శకుడు.

పౌరాణిక చిత్రాలను నిర్మించడంలో అద్వితీయుడు అనిపించుకొంటున్న చెరుకూరి ప్రకాశరావుగారు యిూతూరి పాంచాలి జీవిత చరితమ వర్ణచిత్రంగా నిర్మించగలరని తెలుస్తూంది.

"యశోదా కృష్ణ" చిత్రాన్ని సర్వజనరంజకంగా రూపొందించిన సి. ఎస్. రావ్‌గారే దర్శకత్వాన్ని నిర్వహించగలరు.

1975 లో విడుదలైన చిత్రాలలో (మే వరకు) "యశోదా కృష్ణ" చిత్రం అత్యధిక వసూళ్లను ఆర్జించిపెట్టింది. ఆరుచోట్ల వంద రోజులు ఆడింది.

ఏనుగులతో పతాక సన్నివేశం

మురళీకృష్ణా మూవీస్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న చిత్రం సరికొత్త కథాసంవిధానాన్ని గొనియున్నది. ఈ చిత్రంలో ఏనుగుల ప్రతాపం ప్రత్యేక ఆకర్షణగా వుంటుంది.

ఆంధ్రదేశంలో ఏనుగులు లభించని కారణంగా,

*** సినిమా విశేషాలు ***

మనుషుల్లో దేవుడు

నేను యిలా అంటున్నది వి. బి. రాజేంద్రప్రసాద్‌గార్నే. సమర్థించడానికి ఎన్నో సంఘటనలు వున్నాయి.

ఇటీవల జరిగిన ఒక విచిత్ర సంఘటన గూర్చి వివరిస్తాను. జగపతి స్పాన్ ఎంటర్‌ప్రైజెస్ వారి "పిచ్చిమారాజు" వర్ణచిత్రం షూటింగు ఉడిపికి సమీపాన గల సెంట్‌మేరీస్ దీవిలో జరిగింది. సముద్రంలో ఏడుమైళ్ళు పయనించాల్సి వచ్చింది.

ఉదయం ఏడున్నర గంటలకు ఒక బోటులో దర్శకుడు వి. బి. రాజేంద్రప్రసాద్, హీరో శోభన్‌బాబు, హీరోయిన్ మంజుల, నృత్య దర్శకుడు హీరాలాల్, నిర్మాత పి. ఎస్. రెడ్డి పయనించారు. బోటు ఆరవమైలు చేరేసరికి, అలల ఉధృతం ఎక్కువైనమూలాన, బోటు యిసకలో యిరుక్కుపోయింది. పడవ నడిపేవాడికి ఒళ్లంతా చెమటలు పట్టాయి. బోటు ప్రమాదానికి గురి అవుతుందన్న భయం రెడ్డికి తెలిసింది. ఈ విషయా లేవీ రాజేంద్రప్రసాద్‌గారికి తెలియదు. హీరాలాల్‌తో పిచ్చాపాటీ మాట్లాడుతున్నారు.

పడవనుంచి ఒకతను నీళ్లలోకి దూకి బోటును నెట్టాడు. ప్రాణగండం తప్పింది. గట్టు చేరేవరకు యీ ప్రమాదం సంగతి రాజేంద్రప్రసాద్‌గారికి తెలియదాయె !

ఆయన "మనుషుల్లో దేవుడు" గాబట్టే, మేమంతా ప్రాణాలతో బయటపడ్డాం అన్నారు నిర్మాతలలో ఒకరైన పి. ఎస్. రెడ్డి.

వసుధగా గంగ !

"మావూరి గంగి" చిత్రం విడుదలైన తర్వాత "వసుధ"ను నిర్మించే వుద్దేశ్యం రాధికా ప్రొడక్షన్స్ అధినేతకు వున్నదని తెలుసుకొన్నాను.

"వసుధ" కథనుకూడా సరోజిని రాశారు. మాటలను, సినిమా అనువాదాన్ని డి. వి. నరసరాజు వ్రాస్తారు.

వసుధ పాత్రను గంగ పోషించడానికి వుబలాట పడుతున్నదంటె, ఆ పాత్ర గంగకు ఎంతో నచ్చి వుండాలిగా.



"స్వామి ద్రోహాలు"లో జి. వరలక్ష్మి



"సెక్రటరీ" చిత్రం ఎప్పుడు ప్రారంభమవుతుందని సురేష్ అధినేతను అడిగాను.

మొదటి వెర్షన్ తయారైంది. రెండవ వెర్షన్ కూడా పూర్తికావచ్చింది. ఆచార్య ఆత్రేయ గారు ఎంత త్వరగా రాసిస్తే, వెంటనే ప్రారంభమవుతుంది అన్నారు నాయుడు.

"ప్రేమనగర్" కన్నా వందరెట్లు ఎక్కువ ప్రజాదరణ పొందగల వర్త్ "సెక్రటరీ"కి ఉన్నది. ప్రేక్షకుల అభిమాన ప్రేమజంట నాగేశ్వరరావు, వాణిశ్రీ ప్రధాన జంటగా నటిస్తారు.

ఒకేరోజున మూడు చిత్రాలు ప్రారంభం

ఏప్రిల్ ఇరవైఆరు ఎంతమంచిరోజయ్యుంటె, మూడు చిత్రాలు ప్రారంభమవుతాయి ?

వాహినీ స్టుడియో ఆరవ ఫ్లోర్‌లో సురేష్ ప్రొడక్షన్స్ వారి "సోగ్గాడు" (వర్ణ చిత్రం) అయోలా కళాశాలలో అనంతలక్ష్మి కంబైన్స్ వారి "ఈకాలపు పిల్లలు", హైదరాబాద్ సారథీ స్టుడియోలో పల్లవి యింటర్నేషనల్ వారి వర్ణ చిత్రం ఒకే ముహూర్తాన ప్రారంభం అయ్యాయి.

మొదట పేర్కొన్న చిత్రానికి నవయుగ, రెండవదానికి అన్నపూర్ణ, మూడవదానికి లక్ష్మి పంపిణీదారులు

"సోగ్గాడు" చిత్రానికి బాపయ్య, "ఈకాలపు పిల్లలు" చిత్రానికి లక్ష్మీదీపక్, పల్లవి ఇంటర్నేషనల్ చిత్రానికి విక్టరీ మధుసూదనరావు దర్శకులు.

"అనురాగాలు"లో శుభ



ముదుమలై అడవులకు వెళ్లి, షూటింగు జరపాల్సి వచ్చింది అన్నారు నిర్మాత ఎం. కె. రాధా. పతాక సన్నివేశ చిత్రీకరణకు మాత్రం లక్ష ఖర్చయింది.

ఈ చిత్రం ద్వారా సుచిత్ర అనే నూతన నాయిక పరిచయం అవుతున్నది. ముఖ్య పాత్రలను దేవిక, జయమాలిని, రంగనాథ్, ప్రభాకరరెడ్డి, కాంతారావు, గిరిబాబు, కొత్త నటుడు కోటేశ్వరరావు పోషిస్తున్నారు.

"సుజీ, విజీ" పేర్లను గొప్ప చిన్ని ఏనుగులు చిత్రం ఆద్యంతం విచిత్రమైన చర్యలతో ఆశ్చర్యపరుస్తాయి. కవలపిల్లలు బ్రతకడం కష్టమట. "సుజీ—విజీ" పూర్వజన్మ సుకృతఫలంగా జీవించి వున్నారుట. ఈ కవలల్ని అక్షరూపాయలకు ఒక విదేశీయుడు బేరమాడినా, యివ్వలేదట.

ఈ చిత్రం కె. ఎస్ ఆర్. దాసుకు, ఎన్. ఎస్. లాల్‌కు, అర్జునదకు, రమేష్‌నాయుడుకు పేరు ప్రఖ్యాతులను తెచ్చిపెట్టగలదు. కథ, సినిమా అనువాదం దాసరి చేశారు

శ్రీ నందిని ఫిలింస్ !

ఈ బ్యానర్‌లో మొదటి చిత్రమే అయినా, లోగడ "శ్రీ" లేకుండా నందినీ ఫిలింస్ బ్యానర్‌లో మూడు మంచి చిత్రాలను అందించి యున్నది.

ఈతూరి తయారయ్యే చిత్రంలో శ్రీధర్‌కు బలే వేషం యివ్వబడింది. హీరోయిన్ పాత్రలను చంద్రకళ, జయసుధ, సత్యప్రియ పోషిస్తున్నారు. ప్రధాన తారాగణంలో గుమ్మడి, అల్లురామలింగయ్య, చంద్రమోహన్, గిరిబాబు, మాడా, రావుజీ, కె. విజయ, నిర్మల, కల్పనా రాయ్ వున్నారు.

కథను పి. లలిత రాయ, మాటలను జాన్సన్ సమకూర్చారు దర్శకత్వం, సినిమా అనువాదం పి. చంద్రశేఖరరెడ్డి నిర్వహిస్తున్నారు. సహకారానికి ముత్యాల సుబ్బయ్య, సహాయానికి మధు, వెంకట్రామిరెడ్డి వున్నారు. కె. సుబ్బిరెడ్డి సమర్పకుడు. జె. ఏ. రామసుబ్బయ్య నిర్మాత.

బిగువైన కథాబలం, పాత్రలకు సరితూగే తారాబలం, మహదేవన్ సంగీతబలం, గట్టి దర్శకుని సారథ్యం శ్రీ నందిని ఫిలింస్‌కు సత్ఫలితాన్ని యివ్వకపోతుందా ?



"అమ్మాయిల శపథం"లో లక్ష్మి



''సంసారం''లో రామారావు

ఎన్. టి. ఆర్. తో సంభాషణం

వేకువజామున అయిదుగంటలకు ''నటరత్న'' గారింటికి వెళ్ళాను. అప్పటికే ఆయన ఫైల్స్ తిరగేస్తూ, తన నిర్మాత లిద్దరితో పిచ్చాపాటీ జరుపుతున్నారు.

నమస్కారమండీ అంటూ గదిలోకి అడుగు పెట్టాను. రండి శ్రీనివాస్ అంటూ సీటు చూపించి, మంచి తేనీరు తెప్పించారు.

ఆంధ్ర సచిత్ర వార పత్రిక పాఠకులకు ఒక చిన్న యింటర్‌వ్యూ యివ్వగలరా ? అని ప్రశ్నించాను. ''విత్ ప్లెషర్'' అన్నారాయన.

నాడు - నేడు

మదరాసులో స్టుడియో నడపడం కష్టతరమవుతున్నదని చెప్పి, కార్మికవర్గం ఎప్పటికప్పుడు పెడుతున్న యిబ్బందులకు తన విచారాన్ని వ్యక్తం చేస్తూ, 1950 నుంచి 1962 వరకు ప్రశాంతంగా వుండిన వైనాన్ని సోదాహరణంగా వ్యక్తం చేశారు.

ఆ రోజుల్లో డివోషన్, కాన్‌సెన్ట్రేషన్ వుండేది. వాటి స్థానంలో తొందరపాటు, అజాగ్రత్త చోటుచేసుకొన్నాయి అన్న రామారావుగారి మాటల్లో ఒక్క శాతంకూడా అసత్యం లేదనిపించింది.

యజమానులను ఎంతగానో గౌరవిస్తూవచ్చిన పనివారలు, దానికి భిన్నంగా ప్రవర్తించే విధానాన్ని అలవాటు చేసుకొన్నారు. కోర్కెలు కోరుతున్నారే గాని, దానికి తగ్గట్టు పని చెయ్యగల్గుతున్నారా అంటె, నెగటివ్ సమాధానం లభిస్తుంది.

పరిశ్రమలో పనిచేసే ప్రతి మనిషి దాని శ్రేయస్సును కాంక్షించే మనస్సును గొనియున్ననాడే, సత్ఫలితం వస్తుంది అన్న రామారావుగారి వాదం న్యాయబద్ధమైనదే.


రాజధానిలో పరిశ్రమ

ఆంధ్రప్రదేశ్‌లో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందే సుదినం త్వరలోనే రాగలదన్న నమ్మకాన్ని వ్యక్తపరిచారు. ప్రభుత్వం అన్నివిధాలా సహకరించే ధోరణి కనిపిస్తున్నది గాబట్టి, తెలుగు సినిమారంగానికి చెందిన వాళ్ళందరూ భాగ్యనగరానికి వెళ్ళే రోజు దగ్గర్లోనే వున్నదంటారు శ్రీ రామారావు.

చిత్రాలను అమ్మడంవల్ల, కొన్నవాడు తన యిష్టానుసారంగా ప్రదర్శించే ఏర్పాటును చేస్తాడు గాబట్టి, రన్ రాదు సరికదా ఆర్టిస్టుల గ్లామర్ కూడా బూడిదలో పోసిన పన్నీరవుతుంది ... పెట్టుబడి పెట్టిన నిర్మాత తన డబ్బు వస్తేచాలు అనుకొంటె, కష్టపడిన కళాకారులు, టెక్నీషియన్సు, అభిమాన ప్రేక్షకులు అసంతృప్తిని ప్రకటించక మానరు. చిత్రాలను డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదలచెయ్యడమే శ్రేయస్కరమంటారు నటరత్న.

రామకృష్ణ స్టుడియో !

హైదరాబాదులో రామకృష్ణ సినీ స్టుడియో వచ్చే జనవరి నుంచి షూటింగు కార్యక్రమాలతో తీరికలేకుండా వుండగలదని చెప్పి, తను పద్నాలుగు లక్షల ఖర్చుతో నిర్మిస్తున్న ఫ్లోర్ ప్లాన్‌ను చూపించారు.



''ఒక సంబంధం''లో శ్రీ

స్టుడియోలో మేకప్ గదులు ఆరు... కాంటీన్ ఒకటి ... విశ్రాంతి గదులు ఆరు ఫ్లోర్ ప్రక్కనే నిర్మితమవుతాయి అని అయన అన్నారు.

మూడు చిత్రాల నిర్మాణం

1976 లో హైదరాబాద్ స్టుడియోలో మూడు చిత్రాలను నిర్మించే వుద్దేశ్యం ఎన్టీఆర్‌కు వున్నది. [''దాన వీర శూర కర్ణ'' మొదటిది. చిరంజీవి. బాలకృష్ణతో ''బాబీ''ని బోలిన శృంగార చిత్రం రెండవది. రామారావుగారు, హరికృష్ణ నటించే చిత్రం మరొకటి.]

ఇతరులను యిబ్బంది పెట్టి, అక్కడికి రమ్మనడం ఎందుకని ఎంచి, మొదట్లో తన చిత్రాల షూటింగును పెట్టుకొన్నట్టు చెప్పి, ఒకటి రెండు సంవత్సరాలు కష్టపడినా, ఫలితం ప్రయోజనకరంగా వుంటుందని అభిప్రాయపడుతున్నారు, తారకరామారావు.

వాహినీ బోలిన స్టుడియో !

వాహినీ స్టుడియో ఏ పద్ధతులలో కట్టబడిందో, అదేవిధంగా రామారావుగారి స్టుడియో వుండగలదని ఆయన చూపించిన స్కెచ్ వెల్లడి చేసింది. రామకృష్ణ సినీ స్టుడియో మన రాజధానీ నగరానికి వినూత్న శోభను చేకూర్చగలదనిపించింది. [అంత చక్కని అందమైన ప్లాను.]

బ్రదర్ నాగేశ్వరరావుగారితో నటించడానికి తనకెలాంటి అభ్యంతరము లేదన్నారు, రామారావు.

[ఇదే మాటను నాగేశ్వరరావుకూడా అన్నారు, నే జరిపిన యింటర్వ్యూలో.]

అదృష్టజాతకుడు

చిత్రాల విడుదల ప్రసక్తి వచ్చింది. ఈ కాంపిటీషన్లో ఎవరూ తగ్గరు. అదృష్టజాతకుడు జయాన్ని చవిచూస్తాడు. మిగతావాళ్లు పరాజయాన్ని పొందుతారు. లక్షలు ఖర్చుపెట్టి చిత్రాలను నిర్మిస్తున్న నిర్మాతలకు "ఇప్పుడు చెయ్యండి ... అప్పుడు చేస్తే మంచిదండి" అని చెప్పడం మంచిదికాదేమో అన్నారు రామారావు.

ప్రేక్షకులు యిప్పటికీ నందమూరిని ఆదరిస్తున్నారంటే, వారిపట్ల చూపించే ప్రేమాను రాగాలే కారణమని, నా కళ్లెదుట జరిగిన సంఘటన తెలియచేసింది.

నే జరిపిన ఇంటర్వ్యూ పూర్తై, బయల్దేర బోతున్న సమయంలో వందలాది ప్రేక్షకులు రామారావుగారి గేటును తోసుకుని, వరండాలోకి ప్రవేశించారు. వారందరితో కుశల ప్రశ్నలు జరిపి; చిరునవ్వుతో వారిని ఆనందపర్చినప్పుడు "రామారావు గారికి జై ! కలియుగ దేవుడికి జై" అంటూ హర్షధ్వానాలు చేశారు.

ప్రస్తుతం రామారావుగారు నటిస్తున్న చిత్రాలు ఎన్నన.

గజలక్ష్మి వారి వర్ణ చిత్రం (యాదోంకీ బారాత్), త్రివేణీ ప్రొడక్షన్స్ వారి "బంగారు మనిషి", శ్రీ భాస్కర చిత్ర వారి ఆరాధన, రామ కృష్ణ సినీ స్టుడియోస్ వారి "వేములవాడ భీమ కవి", ఆదిత్య చిత్ర వారి "బంగారుపతకం", తారకరామా పిక్చర్స్ వారి కొత్త చిత్రం.

విడుదలయ్యే చిత్రాలు : అనిల్ ప్రొడక్షన్స్ వారి 'సంసారం', పి. ఎస్. ఆర్. పిక్చర్స్ వారి 'మాయామశ్చీంద్ర'; రాజేశ్వరి ఫైన్ ఆర్ట్స్ వారి "రాముని మించిన రాముడు"

మరొక్క విషయం : శ్రీ రామారావుగారు అంగీకరించాలెగాని, ఆయనతో చిత్రాలు నిర్మించ డానికి యిరవై మంది సుముఖంగా వున్నారు.

ఆరాధన"


పుండరీకాక్షయ్య నిర్మించే చిత్రాలలో సంగీతానికి ప్రాధాన్యత వుంటుందని ప్రేక్షకులు అంటారు. నిజమేమరి.

"గీత్" హిందీ చిత్రాన్ని ఆధారంగా తైకొని శ్రీ భాస్కర చిత్ర ఈస్ట్మన్ కలర్లో నిర్మిస్తున్న చిత్రానికి "ఆరాధన" అని పేరు పెట్టబడింది.

ఈ పేరు గల హిందీ "ఆరాధన", జగపతివారి "ఆరాధన" అమోఘ ప్రేక్షకాదరణ పొందినట్టే, పుండరీకాక్షయ్యగారి యీ "ఆరాధన" కూడా జనామోదానందాన్ని అందుకోగలదు.

ఈ చిత్రంలో మహ్మద్ రఫీ పాడిన పాటలన్నీ హిట్ కాగలవు అంత కమ్మగా పాడారాయన.

"ఆరాధన" చిత్రం యొక్క అవుట్డోర్ షూటింగు "కులు" వ్యాలీలో జరగగలదని నిర్మాత చెప్పారు. నటరత్న, అగ్రనటి ప్రధాన జంటగా నటిస్తున్న యీ చిత్రానికి బి. వి. ప్రసాద్ దర్శకుడు.



"లక్ష్మణరేఖ"లో చంద్రమోహన్, జయసుధ

అన్నదమ్ములుగా తండ్రీ కొడుకులు

గజలక్ష్మి చిత్ర ఈస్ట్మన్ కలర్లో నిర్మిస్తున్న "యాదోంకి బారాత్" చిత్రం శరవేగంతో తయారవుతూ వుంది.

ఇందులో ధర్మేంద్ర పాత్రను "నటరత్న" ఎప్పుడైతే అంగీకరించారో, అప్పుడే ఆ చిత్రానికి మహర్దశ వున్నదని తెలిసిపోయింది. తారిక్ పాత్రను చిరంజీవి బాలకృష్ణ పోషించడం మరొక విశేషం. తండ్రీ కొడుకులు అన్నదమ్ములుగా నటించడం యింకొక విశేషం.

విజయ్ ఆరోరా పాత్రను మురళీమోహన్ బలేగా పోషిస్తున్నాడట. సహాయ భూమికలను ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, గిరిబాబు, లత, కాంచన, జయమాలిని ధరిస్తున్నారు.

దర్శకుడు ఎస్. డి. లాల్ ఎంత అదృష్టవంతుడంటె, 'నిప్పులాంటి మనిషి' వలె మరొక సిల్వర్ జూబ్లీని చవిచూడ గలిగేంత.

సంగీతానికి చక్రవర్తి, కళకు బి. ఎన్. కృష్ణ, ఛాయకు శేఖర్ సింగ్, కూర్పుకు దండపాణి అధినేతలు. రాబోయే వర్ణచిత్రాదిలో గజలక్ష్మి చిత్రకు ధనలక్ష్మి ప్రాప్తించడం తథ్యం.

(47వ పేజీ చూడండి)

"ఉత్తమురాలు"లో జయంతి, విజయలలిత





"మీరు దిగాల్సిన స్టాప్ వచ్చింది సార్ !"

శూన్యంలోకి చూస్తున్న నేను కండక్టర్ కేకతో ఉలిక్కిపడ్డాను

"థాంక్యూ!" అంటూ సూట్‌కేసు పుచ్చుకొని బస్సు దిగాను

పచ్చటి చేల నడుమ పొడవుగావున్న కంకర రోడ్డుమీద నడక సాగించాను అప్పటికింకా సూర్యుడు పూర్తిగా అస్తమించలేదు

ఆకాశంలో కొంగల బారులుతీరి పరుగులు తీస్తున్నాయి

ఏపుగా పెరిగిన వరి పైరులు గాలికి తలల వాడిస్తూ నాట్యం చేస్తున్నాయి చలిమాత్రం శరీరాన్ని వణికించసాగింది ఈ చలిలో ఓ మైలు దూరం నడవాలన్న విషయం గుర్తుకు వచ్చేసరికి నా శరీరం మరింత వణకసాగింది మురుగుకాల్వ

వంతెనమీదికి వచ్చాక సూట్‌కేసు తెరచి మఫ్లర్‌ను బయటకు తీసాను గాలి వెళ్లకుండా చెవుచుట్టూ చుట్టుకొని నడక సాగించాను

అసలీరోజు నేనిలా ఈ రోడ్డుమీద నడవాల్సి వస్తుందని కలలోకూడా అనుకోలేదు ముందురోజు సాయంత్రం నేను ఆఫీసునుంచి యింటికి రాగానే నాన్నగారు పిల్చి 'నువ్వు మీ మామయ్య దగ్గరకు వెళ్లిరావాలిరా!' అన్నారు నాన్నగారు హఠాత్తుగా ఈ వార్త చెప్పగానే నేను ఆశ్చర్యపోయాను 'మీ మామయ్య సంగతి నాకు బాగా తెల్సురా! స్వయంగా ఇంటికివచ్చి ఆహ్వానించలేదన్న మిషతో పద్మ పెళ్లికి ఎగ్గొట్టినా మనం ఆశ్చర్యపడనక్కర్లేదు' అన్న నాన్నగారి మాటలను వంటింట్లోంచి అమ్మ విన్నది కాబోలు చీరకొంగుతో చేతులు తుడ్చుకొంటూ వచ్చి 'మా అన్నయ్యను ఏమీ ఆక్షేపించనక్కర్లేదు మేనకోడలు పెళ్లికి ఎగ్గొట్టే మూర్ఖుడుకాదు!' అంది 'మామయ్యగారి వూరు వెళ్లాలంటే నాకు చాలా భయం! దారీ డొంకలేని వూరు!' అని నేను అనగానే 'నీకా భయం అక్కర్లేదురా! ఈమధ్య మీ మామయ్య పంచాయితీ ప్రెసిడెంట్ అయ్యాడుగా! వాళ్ల ఊరికి రోడ్లు, బస్సులు, కరెంటు వగైరా సౌకర్యాలన్నీ ఏర్పాటు చేసుకొన్నాడులే! బస్సు దిగి నువ్వు తిన్నగా మీ మామయ్య యింటికి వెళ్లొచ్చు' అన్నారు నాన్న ఆ రాత్రికి రాత్రే బయల్దేరాను విజయవాడ చేరే సరికి మర్నాడు పదయింది భోజనంగ్రటా చేసి మామయ్యగారి వూరిమీదుగా వెళ్లే బస్సెక్కాను దార్లో బస్సు చెడిపోయి ఓ అరగంట ఆలస్యమైంది ఎంత త్వరగా వాళ్ల వూరు చేరుకొందామనుకొంటు న్నానో అంతకంటె ఎక్కువ ఆలస్యమైపోతూంది బయల్దేరిన క్షణం బాగుండలేదేమో?

ఆలోచనల్లోపడి ఆ ఊరి పరిసరాలకు చేరు కొన్నాను ఊరి మొదట్లో వున్న పెద్ద పెద్ద మర్రి చెట్లు గొడుగులు వేసుకొని కాపలా కాస్తున్న సిపాయిలను స్ఫురింపజేస్తున్నాయి

ఆ చెట్ల నీడలో తలదాచుకొన్న మనుషుల్ని చూడగానే నా గుండె గుభేలుమంది ఆ చెట్లక్రింద ఆడవాళ్లు, మగవాళ్లు, పిల్లలు జట్లు జట్లుగా కూర్చునివున్నారు కొంతమంది ఇటుకరాళ్ల పొయ్యిలమీద వంట చేసుకొంటున్నారు మరికొంత మంది చిరిగిపోయిన ఈతాకుల చాపలను పరచుకొని నడుం వాల్చటానికి సిద్ధపడ్డారు వాళ్ల తాలూకు సామాన్లు కొన్ని మర్రిచెట్ల కొమ్మలకు వ్రేలాడు తున్నాయి వాళ్లందరూ చెట్లక్రింద బ్రతకాల్సిన దుస్థితి ఎందుకు కల్గిందో ఎంత ఆలోచించినా అర్థంకాలేదు పెద్ద పెద్ద పట్టణాల్లో ఫుట్‌పాత్‌ల మీద జీవితాలు గడుపుతున్న దురదృష్టవంతులు వున్నారని విన్నానుగాని, గ్రామాల్లోకూడా తల దాచుకోటానికి చోటులేని యిలాంటి నిర్భాగ్యులు వుంటారని ఎన్నడూ ఊహించలేదు

"ఏం అబ్బాయిగారూ! ఇదేనా రావటం?" అన్న పల్కరింపు వినగానే తలెత్తి చూశాను

ఎదురుగా ఓ ముసలాయన కన్పించాడు

"ఏమిటయ్యా, ఆశ్చర్యంగా చూస్తున్నావే? నువ్వు మా వీరభద్రం మేనల్లుడివికదూ!"

"అవునండి! మీకెలా తెలుసు?"

'భలేవాడివోయ్! రెండేళ్లక్రితం నేను, మీ మామయ్య హైద్రాబాద్ వచ్చాం! మీ యింట్లో ఓపూట భోజనంకూడా చేశాం!"

"అలాగా!" అన్నాను అడుగులు వేస్తూ

ఊళ్లో ఎక్కడ చూసినా పెంకుటిల్లు, డాబాలే! లోగడ నేను వచ్చినపుడు ఆ ఊళ్లో అన్నీ తాటాకు యిళ్లే! పదేళ్లకాలంలో ఊరు బాగా మారిపోయింది రోడ్డు కిరుప్రక్కల వున్న యిళ్ల వైపు పరీక్షగా చూస్తూ అడుగులు వేస్తున్నాను ఊరంతా చాలా సందడిగా వుంది ఎటు చూసినా మామిడి తోరణాలు, రంగురంగుల కాగితం జెండాలు నయనానందకరంగా వున్నాయి జనమంతా చక్కగా దుస్తులు ధరించి రోడ్డుమీద హడావిడిగా తిరుగు తున్నారు పిల్లలు ఆనందంతో రోడ్లవెంట గంతులు వేస్తున్నారు

"ఊరంతా ఉత్సాహంగా వుంది ఏమిటండీ విశేషం?" అని ప్రక్కనున్న మీసాలాయన్ని అడిగాను

"అరె! నీకింకా తెలీదా? ఈవూళ్లో దేవుడు వెలిశాడు ఆయనకు ఓ పెద్ద మందిరం కట్టించాం ఇవ్వాళ మినిస్టర్‌గారు ఆ మందిరాన్ని వోపెన్ చేస్తారు ఇక కొద్దిసేపట్లో మినిస్టర్‌గారు వస్తారు"

"అయితే మా మామయ్య చాలా బిజీగా వుంటాడన్నమాట"

"అసలు ఆ మందిర నిర్మాణానికి ముఖ్య కారకుడు మీ మామయ్యేనయ్యా! ఆయన నడుం కట్టబట్టే మేమంతా పూనుకొని నెలరోజుల్లోనే మందిరాన్ని నిర్మించాం! ఆ అడుగో! మీ మామయ్యగారి పాలేరు వస్తున్నాడు! పిలుస్తా నుండు" అంటూ చప్పట్లుకొట్టి ఓ నల్లటి యువకుణ్ణి పిల్చాడు అతను దగ్గరకు రాగానే "మీ దొరగారి మేనల్లుడు పట్నంనుంచి వచ్చాడురా! జాగ్రత్తగా యింటికి తీసికెళ్లు" అన్నాడు నా చేతి లోని సూట్‌కేసును లాక్కొని అతనికి అందిస్తూ

"రండి, బాబుగారూ!" అంటూ అతను నడక సాగించాడు

మీసాలాయన "వస్తాను బాబూ!" అంటూ ప్రక్క వీధిలోకి వెళ్లిపోయాడు

మరో ఐదు నిమిషాల్లో మామయ్యగారి బంగళా చేరుకొన్నాం

గేటు తీసుకొని లోపలికి అడుగు పెడ్తుండగా "ఛీ! పోరా వెధవా!" అన్న మామయ్య కంఠం విన్పించింది


"ఏంటి మామయ్యా! రాక రాక అల్లుడు వస్తే పొమ్మని తిడ్తున్నావ్" అన్నాను హాస్యంగా

నన్ను చూడగానే మామయ్య కొయ్యబొమ్మలా మారిపోయాడు

"అరె మధు నువ్వట్రా? యిదేనా

మీ ఇంటర్వ్యూ

*



కుమారి ఎమ్ మీరా యింగ్లీష్ మీడియంలో 'టెన్త్' 1974–'75 సం నికి గాను వాళ్ల స్కూలు వాళ్లు యీ అమ్మాయిని ఉత్తమ విద్యార్థినిగా గుర్తించి ఒక షీల్డు బహూకరించారని చెప్పిరది సినిమాల మీద మీరాకి చాలా అభిప్రాయం వుంది "నేటి సినిమాలు కేవలం కాలక్షేపం కోసరమే పనికొస్తున్నాయి వాటిల్లో నీతి తక్కువ అంచేత విద్యార్థి దశలో ఎక్కువ సినిమాలు చూడరాదు" — అందుకనే యీ అమ్మాయి తక్కువ సిని మాలు చూస్తుంది అమితాబ్ బచ్చన్ జయాబాధురీలు అంటే యిష్టం చాలా హాబీలున్నాయి స్టాంప్‌లు సేక రించటం, గేయాలు, నాటికలు గ్రటా రాయటం, పెద్దవాళ్ల మాటలు వినటం యిత్యాదులు సితార్ అన్నా, వీణ అన్నా, సరదా సంగీతం నేర్చుకుందా మనుకుంటున్నది

ప్రధాన మంత్రి యిందిరాగాంధి గురించి యిలా అన్నది "ఆమె రాజ్య కాలంలో దేశ పరిస్థితి ఏమీ బాగుపడ లేదు ఆమె మొదలుపెట్టిన "గరీబీ హటావో" ఉద్యమం 'గరీబీ కో హటావ్' ఉద్యమంగా తయారైంది ధరలాకాశాన్నంటుతున్నాయి నిత్యావసర వస్తువులు కరువైపోతున్నాయి అందుచేతనే బంగ్లాదేశ్ ప్రజలను కాపాడిన ఆమెకు ప్రపంచ ప్రశంస లందాయితప్ప దేశ ప్రజానీకం ప్రశంసలు అందలేదు" అంటూ చాలా చెప్పింది

డాక్టర్ అయి ప్రజాసేవ చేయాలన్న ఆశ వున్న 'మీరా'కి రచయిత్రిగా కూడా రాణించాలనుందిట!

తల్లిదండ్రులు గురించి మీరా యిలా అంటున్నది "మనం ఏ వయస్సులో వున్నా తల్లిదండ్రులకు వారి సలహాకు గౌరవం యివ్వాలి ఎందుకంటే వారు అనుభవజ్ఞులు కాని మారుతున్న కాలంతోపాటు పెద్దల మనస్తత్వంలో, భావాలలో, ఆదర్శాలలో మార్పులు వస్తూంటాయి వాటిని మూఢాచారాలతో అణగ్రత్రొక్కకుండా తల్లిదండ్రులు కూడా వుండాలి వుంటేనే యువతరానికి వారిపై గౌరవం పెరుగుతుంది అంటుంది హైద్రాబాద్‌అమ్మాయి మంచిదేగా

రావటం! రా రా! అక్కడే నిలబడిపోయావే? అంటూ ఆహ్వానించాడు

బాబూ! ధరమపెబుపులు! ఓ పాతగుడ్డ యివ్వండి! దీనంగా అర్థించింది ఓ కంఠం

ఒరేయ్! నీక్కాదట్రా చెప్పేది? పాత గుడ్డలు ఎప్పుడు కావాలంటే అప్పుడు దొరుకుతా యనుకొన్నావా? ఫో ఫో అని కసురుకొన్నాడు మామయ్య

ఎదురుగావున్న వ్యక్తిని చూడగానే జాలేసింది శరీరమ్మీద గోచీతప్ప యేమీ అచ్ఛాదనలేదు చేతిలో మాత్రం ఓ గిన్నె వుంది

చలికి చచ్చిపోతున్నాను దొరా! అతని కంఠం వణికింది

ఒరేయ్ హనేశూ! ఆణ్ణి బయటకుగెంటి గేటువేసెరా! అని నా వెనుకనున్న పాలేరుకు పని పురమాయించి నన్ను మేడమీదికి తీసికెళ్లాడు మామయ్య

ఎమేవ్ మీ అల్లుడొచ్చాడు హైదరాబాద్ నుంచి! అంటూ అత్తయ్యను పిల్చాడు

ఏమయ్యా! ఎప్పుడు రావటం? అంతా కులాసాయేనా? అంటూ నవ్వుతూ పలామర్శించింది అత్తయ్య

నాకవతల చాలా పనులున్నాయి! మినిస్టర్ గారు వచ్చే వేళయింది! శాంతా! స్వామివారికోసం తెప్పించిన పట్టు పీతాంబరాలు ఇలా తెచ్చియివ్వు! అని అడగ్గానే అత్తయ్య గదిలోకి వెళ్లి ఓ పాకెట్ తీసుకువచ్చి మామయ్యకు అందించింది

చూడు శాంత! మధు స్నానంచేస్తాడు కాని వెంకణ్ణి పిల్చి నీళ్లు తోడమను! అని అత్తయ్యకు ఆజ్ఞాపించి నావైపు తిరిగి చూడు మధూ! ఇవ్వాళ మా వూళ్లో కృష్ణ మందిరాన్ని ఓపెన్ చేయటానికి మంత్రిగారొస్తున్నారు స్నానంచేసి నువ్వుకూడా అలా మందిరం దగ్గరకు రావయ్యా! అనేసి గబగబ మెట్లుదిగి వెళిపోయాడు

మరో అరగంటలో స్నానాదులు ముగించుకొని అత్తయ్య వేసిన కుశల ప్రశ్నలకు సమాధానాలు కూడా చెప్పి కృష్ణ మందిరం దగ్గరకు బయల్దేరాను.

"మందిరం కట్టింది ఏ వీధిలో నత్తయ్యా?" అని అడిగాను అత్తయ్యను.

పిచ్చివాడి కల

నీకు బాగా పరిచయమున్న ప్రదేశమేనే! నీవు చిన్నప్పుడు సెలవులకని వచ్చి కోతికొమ్మచ్చి లాడటానికి వెళ్లేవాడివే—ఆ స్థలంలోనే! గుర్తు లేదా? అంటూ నవ్వింది అత్తయ్య

అంటే రేవొడ్డున వున్న మామిడితోపు దగ్గరా? ఆశ్చర్యంగా అడిగాను

అవునయ్యా! అక్కడే! అయినా ఆ స్థలం యిప్పుడు బాగా మారిపోయిందిలే! మొన్నటిదాకా లేబర్ గుడిసె లుండేవక్కడ!

మరి ఆ గుడిసెల్లోని మనుష్యులు ఎక్కడకు వెళ్లారు? అని నేను ప్రశ్నించగానే అత్తయ్య అదోలా ముఖంపెట్టి (నేను వేసిన ప్రశ్న అమాయకు డన్న ధోరణిలో) ఎక్కడికి పోతారు? ఎవరిదారిన వాళ్లు పోయారు! అదిసరే! నీకు దారి తెలుస్తుందో లేదో ఎవరినైనా తోడు పంపనా? అని అడిగింది

అక్కర్లేదులే అత్తయ్యా! నేను వెళ్లగలను! అంటూ మేడదిగి వచ్చాను

పది నిమిషాల్లో మందిరం దగ్గరకు చేరుకొన్నాను

అక్కడంతా కోలాహలంగా వుంది

ఎటు చూసినా ఉత్సాహమే!
ఎటు చూసినా ఆనందమే!
రంగు రంగుల షామియానాలు!
రంగు రంగుల విద్యుద్దీపాలు!
రంగు రంగుల మనుష్యులు!
రంగు రంగుల మనస్తత్వాలు!
రకరకాల వాహనాలు!
రకరకాల వాద్యనాదాలు!
రకరకాల వయస్కులు!
రకరకాల కానుకలు!

జనమంతా సింహద్వారం నుండి లోపలికి వెళ్లటానికి హడావుడి పడుతున్నారు నేనుకూడా నెమ్మదిగా మందిర ప్రాంగణంలోకి అడుగుపెట్టాను

విశాలమైన ప్రాంగణంలో నిర్మింపబడ్డ ఆ మందిరం మనోజ్ఞంగా వుంది. ఆ మందిరానికి శోభనిచ్చిన రంగులు, పాలరాతి కట్టడాలు ఆ మందిర నిర్మాణం ఎంత డబ్బును హరించిందో తెలియజేస్తున్నాయి ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రారంభమైనట్లుంది మినిస్టర్‌గారు తదితర పెద్దలు గర్భగుడిలోనే వున్నారు ఒకరినొకరు త్రోసుకొంటూ జనం గర్భగుడిలోకి ప్రవేశించటానికి ప్రయత్నిస్తున్నారు నాకు మాత్రం ఎందుకనో ఆ జనాన్ని త్రోసుకొని లోపలికెళ్లి దేవుణ్ణి చూడా లన్పించలేదు కాని మామయ్యగారి పాలేరు అటు వెళ్తూ తప్పుకోండి! ప్రెసిడెంటుగారి మేనల్లుడొచ్చారు! అంటూ జనానికి హెచ్చరికచేసి నాకు దారిని కల్పించి లోపలికి తీసికెళ్లాడు అక్కడ మినిస్టర్‌గారితో సహా పెద్దలందరూ జడ్జీముందు నిలబడ్డ దోషుల్లా తలలు వంచుకొని చేతులు కట్టుకొన్నారు పురోహితులు మంత్రాలు చదువుతున్నారు మామయ్య ప్యాకెట్ విప్పి పట్టు పీతాంబరాలను స్వామివారి విగ్రహానికి అలంకరించాడు నా దృష్టి కృష్ణ విగ్రహమ్మీదికి మళ్లింది!


గతుక్కుమన్నాను!

ఏదో స్మృతి మనస్సులో కదలాడింది—


దాదాపు పది సంవత్సరాల క్రితం దసరా సెలవుల్లో నేనా వూరు వచ్చాను అదే సమయంలో ఆ ఊరికి ఓ పిచ్చివాడు వచ్చాడు పిల్లలందరూ వాడిచుట్టూ చేరి వాణ్ణి ఏడ్పించారు వాడి చేతిలో ఓ పెద్ద మూటకూడా వుంది దాన్ని లాక్కొని అందులో ఏముందో చూడాలని కుర్రాళ్లందరూ నిర్ణయించుకొన్నారు అందుకనే వెంటపడ్డారు మా బాబు మా కన్నతండ్రి అంటూ కుర్రాళ్లకు అందకుండా పరుగుతీశాడు కుర్రాళ్లు వాణ్ణి చాలా దూరం వెంబడించారు కాని పిచ్చివాడు ఎవ్వరికీ దొరక్కుండా రేవొడ్డుకు పారిపోయాడు ఆకాశంలో దట్టంగా మబ్బులు పట్టడంచేత వాన వస్తుందని భయపడి పిచ్చివాణ్ణి అంతటితో వదిలేశారు కుర్రాళ్లు కాని నాకుమాత్రం వాడి మూటలో వున్న వస్తువును తెల్సుకోవాలనే జిజ్ఞాస ఎక్కువైంది వానచినుకులు పడుతున్నా లెక్కచేయకుండా పిచ్చివాడు వెళ్లినవైపు పరుగుతీసాను వాన ఎక్కువయ్యేసరికి ఓ మామిడిచెట్టు దగ్గర కెళ్లి తల దాచుకొన్నాను ఆ పిచ్చివాడుకూడా నావైపే వస్తున్న విషయాన్ని గమనించి వాడికి కన్పించకుండా వుండాలనే వుద్దేశ్యంతో చెట్టుచాటుకు వెళ్లాను వాడు చెట్టు ప్రక్కనుంచే కొంతదూరం వెళ్లాక తక్కున ఆగిపోయాడు ఆకాశమ్మీదికి ఓసారి పరీక్షగా చూశాడు వాన కురుస్తూనేవుంది

అయ్యో బాబూ! నువ్వుకూడా తడిసిపోతున్నావా? అంటూ మూటను క్రిందికి దించుతూ చూశాడు ఓ మూల చిన్న గొయ్యి కన్పించింది గబగబ గొయ్యి దగ్గరకు ఆ మూటను తీసుకువచ్చాడు

నీకు తొందర్లోనే పెద్ద మేడ కట్టిస్తానే బాబూ! అందాక యిక్కడ పండుకో అంటూ మూటవిప్పి అందులో వున్న వస్తువును బయటకు తీశాడు అది కృష్ణ విగ్రహం!



వైకుంఠపాళి లో ఇద్దరు విలన్‌లు



పేపర్సు డైరీ

అమ్మాయిల ఎగుమతి !

అరబ్బు దేశాలకు మన దేశంనుంచి "అన్ని పనులకూ" అమ్మాయిలను ఎగుమతి చేయడం చాలా ముమ్మరంగా జరుగుతోందని జమ్ము కాశ్మీరు, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లకు చెందిన 38 మంది అమ్మాయిలను పీర వెలో పట్టి కుక వేషం వేస్తుండగా పోలీసు పట్టుకున్న విషయం అందరికీ తెలిసినదేనని, యీ ఆడపిల్లల రవాణాను ప్రభుత్వం అరికట్టలేకపోవడం చాలా విచారనీయమని ఉత్తరప్రదేశ్ విధాన సభలో ప్రతిపక్ష నాయకుడు [illegible] అన్నారట

తెలిసిచేసే పనికి హెచ్చరిక ?

సిగరెట్లు తయారుచేసే కంపెనీలు ప్రతి సిగరెట్టు పెట్టెమీదా "సిగరెట్టు త్రాగుట ఆరోగ్యానికి హాని" అని ముద్రవేసే మరీ అమ్మాలని, ఆరకమైన హెచ్చరికలేని సిగరెట్టు పెట్టెలు అమ్మవీలులేదని లోక్‌సభలో చట్టం ప్రవేశ పెట్టారట ఆరోగ్యమంత్రిగారు ప్రపంచంలో యీరకం హెచ్చరిక (సిగరెట్టు పెట్టెలమీద) యునైటెడ్ స్టేట్స్‌లోనూ బ్రిటనులోనూ అమలులో వున్నదట ఎవరిగాపోతే సిగరెట్టు కాల్చేవారికి అది హానిఅనిగాని, తాగేవారికి అది హాని అనిగాని తెలీకనా ఆ పనులు చేసేది తెలిసి చేస్తున్నారు గనుకనే ఆ పనులుచేసేవారని మానుకోటంలేదు

లాకప్‌లో యువకుని మరణం !


తమిళనాడు ఆర్కోణానికి చెందిన 24 ఏళ్ల కుర్రాడు బెంగళూరులో ఓ దొంగతనంలో పట్టుబడ్డాడట పోలీసులు ఆ కుర్రాడిని (కుమార్) కమర్షియల్ స్ట్రీట్ లాకప్‌లో మార్చి 30 వ తేదీన పెట్టారట ఏప్రియల్ ఒకటో తేదీ ఉదయం ఆతను ఆ లాకప్‌లో చనిపోయివున్నాడట శేషాద్రిపురం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు మిస్టర్ ఎల్యాలా షెట్టి ఆవురోయుండ కమర్షియల్ స్ట్రీట్ పోలీస్‌స్టేషనుకు వెళ్లిచూస్తే ఆ కుర్రాడినోట్లో వస్త్రం వుందట గదిలో కిటికీకి ఓ దుప్పటికట్టి వుందట ఎడమచెవి వెనుక భాగంలో పెద్దగాయం వుందట గదిలో ఓ బక్కెట్టు వున్నదట, ఈ బక్కెట్టు గదిలో వుండడాని అక్కడ అధికారులు ఏ సంజాయిషీ చెప్పలేకపోయారట వారికందిన ప్రకారం కుమార్ ఆత్మహత్యచేసుకోలేదని అతను హత్యచేయబడినట్టు తన అనుమానమని ఆయనన్నారట పైగా శరీరాన్ని తాను చెప్పేవరకూ ఏమీచేయవద్దని చెప్పినా అక్కడి అధికారులు ఆ కుమార్ శరీరాన్ని పాతి పెట్టించేశారని కూడా ఆయన్నారట ఈ కేసు కోర్టులో యింకా తేలలేదు


పెంపుడుపిల్లి తెచ్చిన ప్రమాదం

కాంటాయ్‌కి చెందిన ఓ గ్రామంలో 26వ తేదీ ఓ ఇద్దరు అన్నదమ్ములు ఓ గదిలో కూర్చుని మందుగుండు సామాను తయారు చేస్తున్నారట ఇంతలో వాళ్ల పెంపుడు పిల్లి మ్యావు మంటూ వచ్చి ఆనందంతో కుప్పించి ఎగిరి బల్లమీది నూనె దీపాన్ని తన్నిందట ఆ దీపం మందుగుండుసామాను మీద తిరగబడి డాం డామ్మని ప్రేలి, ఆ అన్నదమ్ములు చనిపోయారట.

కాలాతీతం !

ఖమ్మం స్టేషనులో కష్టప్పు జాబులో పనిచేసే తన భర్త చనిపోయాడని కనుక ఆయన పెన్షను వగైరాలను తనకు ఇవ్వవలసినదిగా 1956లో దవులత్ బీబీ అనే ఆమె ప్రభుత్వానికి అర్జీ పెట్టుకుందట ఈ విషయం మీద ప్రభుత్వములో అన్ని శాఖలూ కదిలి ఆ విషయం అడిగి యీ విషయం అడిగి, చివరికి 19 ఏళ్ల తరువాత మొన్న "కాలాతీత మవడంవల్ల మీ అర్జీ తిరస్కరించడమైనది" అన్న శ్రీముఖం ఆమెకు పంపారట దాంతోపాటు మీవారి జీతంలో బకాయి మొత్తం ఇరవై నాలుగు రూపాయల మూడు పైసలు యివిగో అని ఆ డబ్బు పంపారట ఇప్పుడు దవులత్ బీబీ 75 ఏళ్ల వృద్ధురాలట— మరికేం ద మనీ ఈజ్ స్పెంట్ ఫర్దర్!





స్కందుని బ్రహ్మచర్యం

పార్వతీపరమేశ్వరుల పుత్రుడైన స్కందునికి — అనగా కుమారస్వామికి ఇద్దరు భార్యలున్నారని లోకంలో వాడుక ఉన్నది, కాని వాస్తవానికి అయన బ్రహ్మచారి అతడు అవివాహితుడై యావజ్జీవం బ్రహ్మచారిగానే ఉండిపోయాడు

అతడు బ్రహ్మచారిగానే ఉండిపోవడానికి కారణాన్ని యిలా చెప్తారు

సుబ్రహ్మణ్యుడు చిన్న బాలుడుగా ఉన్నప్పుడు వినోదంగా తమ యింట్లో తిరుగుతున్న ఒక పిల్లిబుగ్గను గట్టిగా గిల్లివేశాడు తర్వాత అతడు తల్లియైన పార్వతీదేవిముఖం చూడగా ఆమె బుగ్గపైని రక్తం చిమ్ముతున్న రక్కు కనబడింది అది చూచి అతడు 'అమ్మా! నీ బుగ్గను ఎవరు గిల్లారమ్మా! రక్కు ఎడింది' అని ప్రశ్నించాడు

"నీవే గిల్లివేశావు నాయనా!" అన్నది పార్వతి

"నేనా? నేనా? నే నిలాంటిపని చేస్తానా అమ్మా! నేను గిల్లలేదే" అన్నాడు కుమారుడు

"నువ్వు ఆ పిల్లిబుగ్గను గిల్లలేదా?" అన్నదామె

'అవును తమ పాకు గిల్లాను'

"ఆ పిల్లిని గిల్లితే నన్ను గిల్లడమే"

'అదెలాగమ్మా!'

'నాయనా! నీవు గ్రహించలేదు కాని, ఈ ప్రపంచం అంతటికీ నేనే తల్లిని మీ నాన్నగారే తండ్రి ప్రతి ప్రాణిలోనూ నా అంశ వుండనే ఉంటుంది ఆ అంశ లేకుండా ఏ ప్రాణీ లేదు అందువల్లనే పిల్లిని గిల్లినా నన్ను గిల్లడమే అయింది' అన్నది ఆమె


షణ్ముఖుడు తన తప్పును తెలుసుకున్నాడు అతనికి ప్రతి స్త్రీలోనూ మాతృరూపం కనబడసాగింది పెళ్ళి చేసుకోవాలని అనుకున్నా—తాను చూచిన కన్యలందరిలోనూ మాతృత్వమే ప్రత్యక్షమయేది అందువల్ల ఏ కన్యనూ వివాహమాడడానికి మనస్కరించ లేదు అతడు శాశ్వతంగా బ్రహ్మచారిగానే ఉండిపోవల్సి వచ్చింది

అయితే అతనికి ఇద్దరుభార్యలున్నట్లు చెప్తారే! అది ఎలా కుదురుతుంది?

తారకాసురుడిని సంహరించడంకోసం దేవసేనకు ఆధిపత్యం వహించినందున—అతడు దేవసేనకు భర్త అయినందున—దేవసేనను భార్యగానూ, కుమారస్వామి భర్తగానూ గాథను కల్పించారు అంతేకాని, దేవసేన వాస్తవానికి స్త్రీ కాదు

ప్రధానమైన దేవుళ్లకు ఇద్దరేసి భార్యలు ఉన్నట్లు సంప్రదాయం ఉన్నది కాబట్టి మరో గాథను చెప్పి వల్లిని మరొక భార్యగా చెప్పడం జరిగింది


అన్నయ్యైన గజాననుని వలెనే తమ్ముడు షడాననుడు కూడా బ్రహ్మచారియే



నిజె అన్నయ్య ఉన్నాడని నాతో చెప్పలేదేం రాధా!!







ఈ సంఘంలో కుటుంబమే ఇది!

అన్నపూర్ణ

(గత సంచిక తరువాయి)

మార్కెట్‌లో నాలుగు రకాల కూరగాయలు తీసుకొని ఎక్కడా ఆగకుండా ఇంటికి వచ్చాడు గోపాలరావు

అప్పటికే పెద్దవాడు రాముడు లేచినట్లున్నాడు – దేనిమీదో తల్లితో ఘర్షణ పడుతున్నాడు

"నేను నా యిష్టం వచ్చినట్లు తిరుగుతాను ఎటూ వెళ్లొద్దని శాసించటానికి మీ రెవరు ?"

"అదంత నాకు తెలియదు అలా అని మీ నాన్నగారు ఎప్పుడన్నారు చెప్పాను నువ్వు దీన్నిగురించి ఏమైనా అడగదలుచుకొంటే వచ్చాక ఆయన్నే అడుగు"

"అలాగే అడుగుతాను సరేకానీ, నాకు ప్రాణావసర మొచ్చింది ఒక పది రూపాయలు ఉంటే ఇవ్వు"

"ఇంతకాలం మీ నాన్నగారికి తెలిసో తెలియకో – ఇచ్చిందేమిటో ఇచ్చాను ఇక మ తం నావల్లకాదు."

"ఇవ్వవా ?"

"ఇవ్వను"

"నువ్వివ్వకపోతే బీరువాతాళం బద్దలుగొట్టి తీసుకుపోతాను"

"అలాగే చెయ్ ఈవేళ మీనాన్నగారు కూడా ఇంటి దగ్గరే ఉన్నారు. నీకు ఈ యింటికి వచ్చి వేళకు నాలుగు మెతుకులు తినే వంతులేకపోతే అలాగే చెయ్యరా ..నీ ముఖాన బాగుపడి సుఖపడే రాతలేదు మరి అందుకే ఈ పాడుబుద్ధులు పుడుతున్నాయి నీకు"

"వాదన అనవసరమమ్మా" అస్తమానమూ పేకాటలో కూర్చొని వందలకు వందలు తగలేసే నాన్నగారికంటే నేనేం చెడిపోలేదు నాకు కావలసింది వందలుకాదు పదులు పాడుబుద్ధులుట – ఎవరివి పాడుబుద్ధులు ?"

"ఒరేయ్, నీకు అన్ని మాటలు అనవసరం"

"ఇంతకూ నే నడిగిన పదిరూపాయలూ ఇవ్వనంటావా ?"

"లేవు ఇవ్వను"

"సరే నేనే తీసుకుంటాను." అంటూ విసురుగా లోపలకు వచ్చి ఎదురుగా నిలబడివున్న తండ్రిని చూసి టక్కున ఆగిపోయాడు

"ఉఁ, వెళ్ళరా వెళ్ళి బీరువా తాళాలు బద్దలుకొట్టు ఆగావేం" – అని ఆ ఒళ్లు మరిచిన కోపంలో రాముడి చెంపమీద బలంగా ఒక దెబ్బవేశాడు గోపాలరావు

అంతటితో రాముడు దెబ్బతిన్న పులిలా చూసి, "నా ఒంటిమీద దెబ్బవేస్తావా?. నన్ను కొట్టటానికి నువ్వెవరు?" అని బలంగా వెనకకు ఒక్క తోపు త్రోశాడు తండ్రిని

ఆ తోపుకు గోపాలరావు వెళ్లి గోడకు గుద్దుకున్నాడు తలకు బలంగా దెబ్బ తగిలిందేమో– "అమ్మా" అన్నాడు ఒక్కసారి

"అన్నయ్యా!. నీకేమయినా పిచ్చి పట్టిందటరా?.. నాన్నగారూ." అంతకుముందు తండ్రి మాటలు విని గది మొత్తం దగ్గర నిలబడి చూస్తున్న కృష్ణ – ఆ సంఘటనతో వెర్రివాడయిపోయాడు

పడిపోయిన తండ్రిని లేవదీయటానికి వెళ్ళిన కృష్ణకు ఆయనకు తలనుంచి కారుతున్న రక్తధార కనిపించింది

> **జరిగిన కథ 2** గోపాలరావు పిల్లలు పెడత్రోవ పడ్డారు భార్య కామేశ్వరి వద్దంటున్నా పేకాటకెళ్తుంటాడు. రాముడు మైట్రిక్ తప్పి తిరుగుతూ, కృష్ణ నిరుద్యోగిగా, కాలేజీలో శ్యామల ప్రేమకలాపం, మధు కాలేజీకి సరిగా వెళ్ళకా విసిగించగా తన బాధ్యత గుర్తిస్తాడు గోపాలరావు.

ఈలోగా గదిలో దిక్కుతోచకుండా కూర్చొనిఉన్న శ్యామల, మధు వంటిట్లోంచి కామేశ్వరి అక్కడికి వచ్చారు.

"ఏమండీ–ఏమైంది?" అంటూ దాదాపు దుఃఖస్వరంతో వెళ్లి భర్త చేయి పట్టుకొంది కామేశ్వరి

కృష్ణ సహాయంతో లేచి నిలబడ్డాడు గోపాలరావు

"ఈ నరరూపరాక్షసుడు నాన్నను గోడకేసి కొట్టాడమ్మా"–బొంగురు పోయింది కృష్ణ స్వరం

దూదిని టింక్చర్‌లో తడిపి తెచ్చి. కృష్ణ చేతికిచ్చింది శ్యామల దెబ్బ తగిలినచోట వేశాడు అతడు దాన్ని

ఈలోగా కామేశ్వరి ప్రళయరూపం దాల్చింది ఎప్పుడూ డబ్బులకోసం తనను పీడించి అయిదులు–పదులూ బలవంతానా తీసుకువెళ్ళి విలాసాలకు వాడుకొనే పెద్ద కొడుకు రాముడంటే కొన్ని రోజులుగా లోలోపల అసహ్యం కలుగుతూనే ఉంది ఆమెకు. ఈవేళ తండ్రిమీద కూడా చేయి చేసుకోవటంతో అతడంటే పూర్తిగా మనసు విరిగిపోయింది ఆ తల్లికి

"రామిగా ఇకనీకు ఈ యింట్లో స్థానం లేదు బయటకు నడు. ఇంతకాలం నీ మీద ఎన్నో ఆశలు పెట్టుకొన్నాను ఎప్పటికప్పుడు బాగుపడతావనే–నువ్వు అడిగిందంతాయిచ్చాను. ఈ రోజుతో నా ఆశలు అడియాసలైపోయాయి చివరకు కన్నతండ్రిమీద చేయి చేసుకొనేంతటి నీచత్వానికి దిగజారావ్, తల్లిదండ్రులు, తోడపుట్టిన వాళ్లు– వీళ్లెవరి అవసరం లేదు కానీ వీళ్ళడబ్బుకావాలి ఎవరేమైపోయినా నువ్వుమాత్రం విలాసంగా కాలం గడపాలి నీకు మే మెవరం లేనట్లే, నీవూ మా కెవరికీ లేవు నా పెద్దబిడ్డ పురిటిలోనే సంధికొట్టి చచ్చిపోయాడు. నాకు ముగ్గురే బిడ్డలున్నారు అనుకుంటాను వెళ్లు నీ యిష్టం వచ్చిన చోటుకు. ఈ యింట్లో మాత్రం ఇంకొక క్షణంకూడా ఉండటానికి వీల్లేదు," అంది నిక్కచ్చిగా.

ఆమె మాటలను సమర్థిస్తున్నట్లే ఉండిపోయారు. మిగతావాళ్ళు.


తల్లితో వాగ్వివాదాలు ఎన్నోసార్లు పెట్టుకున్నాడు కానీ తండ్రిని ఒక్కసారైనా ఎదిరించలేదు రాముడు అలాంటిది ఈ వేళ ఆయన తనచెంపమీద కొట్టటం, ఆకోపంతో

తను అనుకోకుండా ఆయన్ను వెనక్కి నెట్టి వేయటం అంతా యాదృచ్ఛికంగానే జరిగింది.

తండ్రి తలచిట్లి నెత్తురు కారటం చూశాకమాత్రం అతడు కొయ్యబొమ్మ అయిపోయాడు.

మారు మాట్లాడకుండా వెళ్లి తనబట్టలు వేసుకొని బయటకు వెళ్లిపోయాడు.

రాముడు వెళ్లిన దిక్కే జాలిగా చూస్తూ "పిచ్చిదానా! వాణ్ణెందుకే అనవసరంగా అన్ని



మాటలన్నావ్?...పరిస్థితి ఇలావిషమిస్తుందని వాడు మాత్రం ముందు అనుకున్నాడా? కాని జరిగిపోయింది అంతా—కలలా... ఎంత మొరటుగా ప్రవర్తించినా రాముడిలో పశ్చాత్తాపం ఉండే. నేను గమనించాను... వాడి కారణంగా నా తలకు తగిలిన ఈ దెబ్బ రేపీపాటికి మాయమై పోతుంది...కానీ, నా కన్న బిడ్డలలో నే కొందరు నా గుండెలమీద సమ్మెట దెబ్బలు కొడుతున్నారు. ఆబాధే నేను భరించలేకుండా ఉన్నాను..."అన్నాడు శ్యామలవైపుచూస్తూ.

తండ్రి మాటలలో గల ఉద్దేశ్యాన్ని గమనించిన ఆమె ఇక అక్కడ నిలబడలేక తిరిగి తన గదిలోకి వెళ్లిపోయింది.

"మునుమున పుట్టినబిడ్డ...మీకూతెలుసు నేను రాముడిమీద ఎన్ని ఆశలు పెట్టుకున్నానండీ మొదట్నుంచీ...కా నీ... వాడు..." తలుచుకొంటున్న కొద్దీ దుఃఖం ఆగటంలేదు కామేశ్వరికి.

"కాముడూ!...నా మాట విను. నువ్వు రాముణ్ణి గురించి దిగులుపడకు. ఈనాటి ఈ సంఘటన వాడి మనసులో కలకాలం నిలిచి ఉంటుంది...అంతపశ్చాత్తాపపడి వెళ్లాడు... వాడు తొందరలోనే మారి పోతాడు. నామాట నిజమవకపోతే చూడు కొద్ది రోజులలో..."

భర్త ఆశా పూరితమయిన మాటలు విన్నాక కామేశ్వరి మనసుకొంత ఊరడిల్లింది.

"మనమిక ఆలోచించవలసిందల్లా మిగిలిన వాళ్లను గురించేనే...వీళ్ళే-ముందు ముందు ఏమైపోతారా అని బెంగగా ఉంది నాకు..." అన్నాడు.

"ఎవరిఖర్మలో ఎలా రాసి ఉంటే అలా జరుగుతుంది అందుకు మనమేం చేస్తాం ఎంత దిగులుపడి మాత్రం?" ఒక విధంగా మనసు దిటవుపరచుకుంది కామేశ్వరి

"అంతేనే అంతే" అని భార్యకోసమని ఆమాట పైకన్నా గోపాలరావు హృదయాంతరాళాల్లో చిచ్చు చిచ్చుగానే ఉండిపోయింది.

"మీరు విశ్రాంతిగా కాసేపు పడుకోండి. నే నీలోపల వంట పూర్తి చేస్తాను" అని ఆమె లోపలకు వెళ్ళింది.

వసారాలోఉన్న మంచం తెచ్చి హాలులో వేశాడు కృష్ణ.

దిండు తెచ్చిచ్చాడు మధు. పడుకున్నాడు గోపాలరావు.

తను తలపుచీటీ సరాసరి ఆఫీసరుగారికే యిచ్చివచ్చినట్లు చెప్పాడు మధు. తర్వాత,

"మధ్యాహ్నం కాలేజీకి వెళ్ళమంటారా నాన్నగారూ?" అడిగాడు వాడు.

"చెప్పానుగా వెళ్ళొద్దని" అన్నాడు గోపాలరావు.

"వెనకటిలా కాకుండా శ్రద్ధగా చదువుకుంటాను..."

"ఆలోచించి చెబుతాను... అందాకా గడప దాటి బయటకు వెళ్ళకు..."

మధు మరి మాట్లాడలేదు.

* * *

సాయంత్రం అయిదుగంటల ప్రాంతంలో "నాన్నగారూ, నేనలా వెళ్ళివస్తాను' అని బయలుదేరాడు కృష్ణ.

అతణ్ణి "ఎక్కడికి? ఏమిటి?" అని ప్రశ్నించకుండానే "సరే వెళ్ళు... త్వరగా వచ్చేయ్' అన్నాడు గోపాలరావు.

ఆతర్వాత ఏమాలోచన వచ్చిందో కామేశ్వరిని సినిమాకు ప్రయాణమవమన్నాడు. "మీరు రారా?' అంటే "నేను రాను అమ్మాయిని తీసుకు వెళ్ళు"అన్నాడు...అయితే శ్యామల "నాకు తలనొప్పిగాఉంది నేనురాను" అంది. "సరే మరో మారు వెళ్తాలెండి" అంది కామేశ్వరి. "కాదు. ఈ వేళే వెళ్ళు... పోనీమధు తోడు వస్తాడులే"అన్నాడు గోపాలరావు పట్టుదలగా.

ఎలాగోలా మధును తోడు తీసుకొని సినిమాకు బయలుదేరింది కామేశ్వరి. ఆ నెకు

చాలా కాలంగా మనసులో ఉంది ఓ సినిమాకు వెళ్ళాలని కానీ వీలుపడలేదు అటువంటిది ఈవేళ భర్తే స్వయంగా వెళ్ళమనటంతో ఆమె సందేహించకుండానే ఒప్పుకొంది

తమ్మా వీధిలోకివచ్చి తల్లి కొడుకులను రిక్షా ఎక్కించి బజారుతలుపు గడిపెట్టి లోపలకు వచ్చాడు గోపాలరావు

లోపలకు వచ్చిన అతడికి గదితలుపులు వేసి ఉండటం కనిపించింది నెట్టి చూశాడు లోపల బోల్టు బిగించింది శ్యామల

తన ప్రయత్నమంతా విఫలమైపోయినట్టే నీరసపడిపోయి కుర్చీలో కూలబడ్డాడు గోపాలరావు

ఉన్నట్టుండి తను అంత బలవంతం చేసి కామణ్ణి సినిమాకు పంపింది శ్యామలతో కొన్ని విషయాలు వంటరిగా మాట్లాడాలనే ఏదోమాట వరసకు అమ్మాయినికూడా తీసుకు వెళ్ళు అని భార్యతో అన్నాడు కానీ—కూతురు సినిమాకు వెళ్ళటం అతడికి బొత్తిగా ఇష్టం లేదు లోలోపల అలాగే శ్యామలకూడా సినిమా వైపు మొగ్గు చూపలేదు ఇంకేం? సమయం చిక్కింది కూతురు మనసు — దాని నిర్ణయము ఏమిటో ముఖాముఖిగా మాట్లాడి తేల్చేసుకోవాలని ఆరాటపడి లోపలకు వచ్చాను తీరాచూస్తే — తల్లిని సినిమాకు ఆయత్తం చేయటంలో తండ్రి ఆంతర్యం గ్రహించింది శ్యామల తనూ ఆమెతో వెళ్దామనుకొంది అయితే మనసే మాత్రం బాగుండలేదు ఒకవేళ తను కాదంటే తల్లి బలవంతం వల్లయినా ఆమెతో తండ్రి సినిమాకు వెళ్తాడేమో తను వంటరిగా ఇంట్లో కూర్చొని కావల్సినంత ఆలోచించుకోవచ్చు అనుకొంది అయితే అలా కాకుండా మధు వెళ్లాగు తల్లితో ఇంట్లో తను, తండ్రి మిగిలారు వంటరిగా కనిపించిన తనను ఆయన ఏమడుగుతారో, అందుకు ప్రతి సమాధానం ఏమని చెప్పవలసి వస్తుందో నన్న భయంతో శ్యామల గది తలుపులు బిడాయించేసుకొంది

ఏమీ పాలుపోక కాసేపు అలాగే కూర్చుండి పోయ్యాడు గోపాలరావు తర్వాత తప్పుదన్నట్లు

"అమ్మా, శ్యామూ! నా మాట విను నిన్ను నేనేమీ అనను అసలు నేను ఎవర్నీ ఏమీ అనదలుచుకోలేదు , నా బిడ్డలు నన్ను కాదని ప్రవర్తిస్తున్నారంటే అందుకు

ఈ సంఘంలో కుటుంబమే ఇది!

కారకుణ్ణి నేనే మిమ్మల్ని అనటంలో కాదు నన్ను నేను నిందించుకొని బాధ పడటంలోనే నా ఆత్మకు కొంత శాంతి లభిస్తుంది తలుపు తీసి బయటకు రామ్మా నీతో కొన్ని ముఖ్య విషయాలు మాట్లాడాలి" అన్నాడు కొంచెం స్వరం పెంచి

తండ్రి ఆ మాటలు విన్నాక కొంత ధైర్యం వచ్చినట్లు చటుక్కున తలుపు తీసుకొని ఇవతలకు వచ్చి మూగగా గోడకు ఆనుకొని నిలబడి పోయింది శ్యామల

లోపల చీకటి తెరలు వ్యాపిస్తూండటం గమనించి గోపాలరావు లేచి లైటు స్విచ్ వేసి కూతురి వైపు తిరిగాడు

'అతనెవరు?''

నిజం చెబితే నమ్మరూ?

లండన్‌లో అలెక్స్ హాబ్స్‌కి ఒక కార్ల రిపేరు షాపు వుంది తన షాపులో వున్న ఇనప్పెట్టి మీద దొంగలకి ఒక హెచ్చరిక నోటీసు అంటించాడట తన ఇనప్పెట్టిలో డబ్బు ఏమీ లేదని, అనవసరంగా కాలం పాడ చేసుకొని జైలుపాలి పడవద్దని ఆ హెచ్చరిక నోటీసులో వుంది కాని దొంగలు ఆ హెచ్చరికను లెక్క చేయకుండా ఇనప్పెట్టెను బద్దలు కొట్టి చూశారు అందులో పాత రశీదులు కట్టలు కట్టలు ఉన్నాయట

తండ్రివైపు ఒకసారి చూసి తల దించేసుకొంది శ్యామల

"నువ్వతణ్ణి ప్రేమించావా?"

నేలను కాలి వేళ్లతో గీయటం మినహా సమాధానం లేదు ఆమెనుంచి అతడి ఊరు, పేరు, కులం, గోత్రం అన్నీ అడిగాడు గోపాలరావు

రాబోతున్న దుఃఖాన్ని ఆపుకొనే ప్రయత్నంగా క్రింది పెదవిని మునిపంటతో నొక్కి పట్టింది శ్యామల

"నీ నుంచి సమాధానం రాదన్నమాట నాతో మాట్లాడాలంటేనే నీకంత అసహ్యంగా ఉందిగామాట పోనీలే, మాట్లాడకు .. నా కన్న బిడ్డలకు కూడా నేను పరాయి వాణ్ణే" అప్రయత్నంగా గోపాలరావు కళ్ళ చెమర్చాయి

తండ్రి కంట తడి చూసిన తర్వాత ఇక శ్యామల మనసు ఆగలేదు

"నన్ను క్షమించండి నాన్నగారూ" అంటూ అమాంతంగా అతడి పాదాల మీద వాలిపోయింది

గోపాలరావు హృదయం ద్రవించి.....

"నా కాళ్ల మీదపడి క్షమాపణ చెప్పుకోవలసినంత చెడ్డపని నీవు ఏంచేయలేదు లేమ్మా లే" అంటూ కూతుర్ని తన చేతులతో లేవదీశాడు తర్వాత,

"నీవు ఒకవేళ ఏదైనా పొరపాటు పని చేసుంటే అందుకు కారణాలు రెండమ్మా ఒకటి నా అలసత్వం, రెండు నీ వయసు — అది పెట్టే తొందర ఇప్పటికీ మించిపోయిందిలేదు జరిగి పోయిన దాన్ని గురించి పరితపించేకంటే జరగబోయేదాన్ని గురించి జాగ్రత్త పడటం మంచిదమ్మా అమ్మగానీ, నేనుగానీ— ఎవరుకోరేవా ఆడపిల్లనైన నీసుఖ సంతోషాలే [నీవు సంఘంలో గౌరవ పదంగా బ్రతకటంకంటే మాకు కావలసింది మరొకటి లేదు అది గుర్తుంచుకొని మసలుకొంటే నీ బ్రతుకే బంగారుబాట అవుతుంది] . ఇక నైనా నేను అడిగినవాటికి సమాధానం చెప్పు అతనెవరమ్మా?" అని సానునయంగా అడిగాడు

శ్యామల సంకోచించకుండా చెప్పేసింది.

"అతడి పేరు ప్రకాష్ నాన్నగారు నాక్లాస్‌మేట్ అరుణకు అన్న అరుణకు, నాకు స్నేహం దానికారణంగా అప్పుడప్పుడు వాళ్లింటికి వెళ్తూండేదాన్ని. ప్రకాష్ కలుపుగోలు మనిషి తను నవ్వుతూ చమత్కారమైన మాటలతో ఎదటివాళ్లను నవ్విస్తూంటాడు అతడంటేనూ నాకు సదభిప్రాయం కలిగింది మాయిద్దరిమధ్య సారధిగా నిలబడింది అరుణ"

"అతడెంతవరకు చదువుకున్నాడు? ఏం చేస్తూంటాడు?"

"బి ఎ వరకు చదువుకున్నాడు? వాళ్లకు స్వంత వ్యాపారముంది."

"స్థితిపరులా?"


"అవును"


"తల్లిదండ్రులు ఉన్నారా?"

"ఉన్నారు"

నిలబడలేక మళ్ళీ కూర్చుండిపోయాడు కుర్చీలో గోపాలరావు

"శ్యామూ!.. నువ్వు అందని ద్రాక్షపండ్ల కోసం ఆర్రులు చాస్తున్నావమ్మా





కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో నోటి దుర్వాసనను ఆపండి... రోజంతా దంతక్షయాన్ని నివారించండి!

కాల్గేట్ 10 మందిలో 7 గురికి వెంటనే నోటి దుర్వాసనను నివారించినదని, భోజనము అయిన-వెంటనే కాల్గేట్ పద్ధతిలో పళ్లు తోముకొంటే ఎక్కువ దంత క్షయమును, ఎక్కువ మందికి అరికట్టినదని దంతశాస్త్ర చరిత్రలో పూర్వము ఎప్పుడూ ప్రకటింపబడనట్లు శాస్త్ర పరీక్షలు నిరూపించేయి ఎందుకంటే. కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో ఒకసారి పళ్లు తోముకొంటేనే 85% వరకు నోటి దుర్వాసన మరియు దంతక్షయమును కలిగించే సూక్ష్మ క్రిములు పోతాయి

ఎంత చక్కని పెప్పర్‌మెంట్ రుచి కూడ ఉంది—కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో రోజూ పళ్లు తోముకొనుటకు పిల్లలు యిష్టపడతారు!

శుభ్రమైన, తాజా శ్వాసకు మరియు తెల్లగా మెరిసే పళ్లకు...ఎక్కువ మంది జనులు ప్రపంచములో ఏ యితర టూత్‌పేస్టుకంటే కాల్గేట్‌నే కొంటారు!

పూర్తి దంత రక్షణకు
కాల్గేట్ టూత్ బ్రష్
వాడండి. 16 రకములలో
ప్రతివారికి అనువైనది
లభించును

సామాన్యుడికీ, స్థితిపరుడికీ మధ్య అంతస్తుల అడ్డుగోడలు ఉంటయ్యన్న లోకన్యైజాన్ని ఏదో గుడ్డివ్యామోహంలో పడి గుర్తించలేక పోతున్నావ్.. నీకు అతడు ఉత్తముడిగా కనిపించవచ్చు ఆ విషయం యదార్థమూ కావచ్చు... అయితే అతని పెద్దలు తమ కోడలిగా అంగీకరిస్తారను కొంటున్నావా నిన్ను ?... కొడుకు పెళ్ళిద్వారా వచ్చే లక్షల కట్నాన్ని ఒక సామాన్యుడి కూతురివైన నిన్ను గురించి త్యాగం చేస్తారంటావా ?... పిచ్చిభ్రమ ఇది డబ్బు ప్రపంచం ... డబ్బు తర్వాతేనమ్మా ఈలోకంలో మిగిలినవన్నీ.. శ్యామూ, నామాటవిను మించిపోక ముందే నీకు నువ్వు జాగ్రత్తపడు కాని ఆలోచనలకు స్వస్తిచెప్పు అవమానాలపాలై నీ తల్లిదండ్రి నలుగురిలో తలెత్తుకోలేక బలవంతాన ప్రాణాలు తీసుకొనేంత వరకు తీసుకురాకు పరిస్థితిని...'' అని చెప్పవలసింది అంతా చెప్పాడు.

తండ్రిమాటలు విన్నాక శ్యామల హృదయంలో కలకలమే రేకెత్తింది. ఆయన అన్న మాటల్లోని నిజాలను గూర్చి ఆలోచిస్తూ కాసేపు అక్కడే నిలబడింది.

ఈలోగా వాతావరణంలో కొంత మార్పును కోరిన గోపాలరావు,

''మీ అమ్మ సినిమా నుంచి వచ్చేవరకు ప్రొద్దుపోతుందేమో—ఓపిక ఉంటే కాస్త వంటచేసి పెట్టమ్మా'' అన్నాడు

శ్యామల మారు సమాధానం లేకుండా వంటింటివైపు వెళ్ళింది

కూతురి విషయంలో తన అనుమానాలే నిజమయ్యాయి మొదట్లోనే కాముడి మాటలకు కాస్తంత గుర్తింపు యిచ్చి వున్నట్లైతే ఈ నాడింత విషమంగా తయారయ్యేదా తన కుటుంబ పరిస్థితి ?— ఒకటే పరితాపం గోపాలరావుది.

* * *

క్రితంరోజు తన ఆఫీసరుకు సెలవు కాగితంలో నాకు జ్వరం వస్తోందని రాసిన అబద్ధం మరునాటి ఉదయానికి సబద్ధంగా తయారయింది. తెల్లవారి నిజంగానే జ్వరం వచ్చింది గోపాలరావుకు.

''ఆఫీసుకు సెలవు పెట్టారు ఏదో ఇంట్లో అందరితోకలిసి కులాసాగా తిరుగుతారు అనుకొంటే మీకు ఈ జ్వరమేమిటండీ...'' —కామేశ్వరిది ఒకటే విలాపం.

''ఇది మామూలు జ్వరమే. దీన్ని గురించి నువ్వు కలవరపడనక్కరలేదు కాముడూ. రేపటికల్లా అదే తగ్గిపోతుంది'' అంటూ భార్యను ఓదార్చాడు గోపాలరావు

''భగవంతుడి దయవల్ల—మీ రన్నట్లే ఈ జ్వరం రేపిపాటికి తగ్గిపోతే శనివారం వేంకటేశ్వరస్వామి పూజ చేసుకుందామండీ...'' —దేవుడంటే పిచ్చినమ్మకం కామేశ్వరికి

''అలాగే చేసుకుందాం '' దేవుడి మీద నమ్మకంమాట అటుంచి—తాత్కాలికంగా భార్య విచారాన్ని ఉపశమింపచేయాలన్న ఆరాటంలో అన్నాడు గోపాలం—రెండు రాత్రులు సరిగా నిద్రలేక పోవటం, శక్తికిమించిన ఆలోచనలతో తన మనసు పూర్తిగా అలసిపోవటం వల్లే లనకీజ్వరం వచ్చిందని అతనికి తెలుసు

''రాముడు,కృష్ణుడు—ఇద్దరూ రాలేదండీ రాత్రి.'' అంది చివరకు చీర కొంగుతో కళ్ళొత్తుకొంటూ.

రాముడు రాలేదంటే—నిన్నజరుగకూడనిది జరిగిందయె మరి ఆ పరితాపంలో వాడు వచ్చి తన కళ్ళబడటానికి సిగ్గుపడి రాకపొవచ్చు మరి కృష్ణ? ఇంటికి త్వరగానే వస్తానని వెళ్ళాడు? వాడెందుకురాలేదు? ఏమయిపోయాడు ?, మనసుకు కొంత విశ్రాంతి కోరుకొనే గోపాలరావులో మళ్ళీ ఆలోచనల్లు.

ఇంతలో వీధి మొత్తదగ్గర ఎవరోమనిషి అలికిడి—''గోపాలరావుగారూ!''అన్న పిలుపు—

'మీ కోసం ఎవరో వచ్చినట్లున్నారు'' .. కామేశ్వరిలేచి ఆ వ్యక్తికి ఎదురువెళ్ళి, ''లోపల ఉన్నారు ,రండి''అని తనులోపలకు వెళ్ళింది.

''నమస్కారమండి''—

కోదండాన్ని చూసి తన అన్ని దిగుళ్ళూ ఒక్కసారిగా మరిచిపోయాడు గోపాలరావు

''నమస్తే ..రా కోదండం... ఇలా వచ్చి కూర్చో ..''అంటూ ప్రక్కనే ఉన్న కుర్చీ చూపాడు.

కోదండం కూర్చొని, ''మీకు జ్వరం వచ్చిందన్నారు ..ఎలా ఉందోచూసి వెళ్దామని వచ్చాను'' అంటూ తన రాక సందర్భాన్ని గురించి చెప్పాడు

''నిన్న ఏం లేదుగానీ ఈవేళే కొంచెం ఉష్ణం తగిలింది కోదండం ...'' అంటూ ఉన్న విషయం చెప్పాడు గోపాలరావు

వాళ్ళిద్దరిదీ ఒకటే డిజిగ్నేషన్. అయితే కోదండం వయసులో చిన్నవాడు అదీగాక

కుటుంబమే ఇది !

'అండి' అని 'గారు' అని పిలిపించుకోవటం అతనికి ఇష్టం ఉండదు. అలాఅని ఆఫీసులో తన కొలీగ్స్‌కు చెప్పాడు. అప్పట్నుంచీ అతడి సహచరులంతా అతన్ని పేరుపెట్టే పిలవటం సాగించారు. తనుమాత్రం వయోభేదాన్నిబట్టి తనకంటే చిన్నవాళ్ళను పేరుపెట్టి, పెద్దవాళ్ళను గౌరవసంబోధనతో పిలవటం అలవాటు చేసుకున్నాడు.

తల్లిఇచ్చిన కాఫీకప్పులు తెచ్చి ఒకటి కోదండానికి, ఒకటి తండ్రికి అందించాడు మధు.

కాఫీఅయ్యాక కాసేపు ఆమాట ఈమాట మాట్లాడుకున్నారు. తర్వాత మాత్రం గోపాలరావుకు ఏదో ఆలోచనవచ్చి,

"కోదండం .. నేను నీకంటే వయసులో పెద్దవాణ్ణి.. నామాట ఆలకిస్తావన్న నమ్మకంతోటే నీకోటి చెప్పదలచాను. చెప్పనా ?" అన్నాడు.

"నిస్సందేహంగా చెప్పండి. ఎవరేం చెప్పినా వింటాను. అయితే నాకు నచ్చితేనే చేస్తాను ఏదైనా" అన్నాడు కోదండం కల్మషరహితంగా.

"నీ వయసెంత ఇపుడు ?"

"దాదాపు ముప్ఫై అయిదు"

"ఇంతవరకూ నీవెందుకు పెళ్ళి చేస్కోలేదు ?"

"...., ..."

"కోదండం ! .. మొన్నటి ఆ సంఘటనతో నాకు బాగా తెలిసివచ్చింది నీ మనస్తత్వం. అంత మంచితనం ఉండీ మోయకూడని నిందలు ఎందుకు మోయాలి నువ్వు నలుగురిలో ?"

"అది నా దురదృష్టం."

"నిన్నుగురించి చాలామంది చాలారకాలుగా అనుకొంటూండగా విన్నాను .."

"నిజమే. నన్నుగురించి నలుగురూ అనుకుంటున్నారు. వాళ్ళనుకొనేదేమిటో కూడా నాకు తెలుసు. నేను తాగుతాను. తిరుగుతాను, ఇది ఉన్న విషయమే. అందుకు ఒకళ్ళేదో అన్నారని బాధపడటం ఎందుకు ?"

"ఎదటివాళ్ళు వేలెత్తిమాట అనే అవకాశం లేకుండా చేసుకోరాదూ నువ్ ?"

"ఎలుకలకోసం ఇల్లు చిచ్చుపెట్టుకోలేనండీ. ఒకళ్ళనుగురించి నా మనసు మార్చుకోవాలంటే అది జరిగేపని కాదు .. తిరిగి 'అశాంతి భరితం' చేసుకోలేను నా హృదయాన్ని !!!"

"గతంలో ఏమైనా అనుభవాలయ్యాయా ?"

"విడమరిచి నేను చెప్పలేను... మీరే ఊహించుకోండి "

గోపాలరావుకు అర్థమైంది కోదండం ఆంతర్యం. గతానుభవాల ఫలితమే అతని ఇప్పటి ప్రవర్తనా సారాంశం అనుకున్నాడు.

"ఇప్పుడు రాజారావు, మాధవరావు వాళ్ళు నాఇంటికి రావటంలేదు .." అని కోదండం అనటంతో వాళ్ళ సంభాషణ మరోపుంత తొక్కింది.

"మీ — ఆ సంఘటనే నా కళ్ళు తెరిపించింది. వాళ్ళకు కులాభిమానం ఎక్కువ కావలసినంత సంఘబలం ఉంది ఈ ఊళ్ళో .. ఇతర కులానికి చెందిన మిమ్మల్ని వంటరివాళ్ళను చేసి ఎలా పరాభవించాలని చూశారో అలాగే ఏదోనాడు మీలాంటి నన్నూ ఏదైనా చేయటానికి ప్రయత్నించవచ్చు ... ఏ ప్రయత్నాలైనా నేను వాళ్ళకు లొంగననుకోండి ... అయినా ఒకే ఆఫీసులో పనిచేసే వాళ్ళమధ్య అంతఃకలహాలు ఉండటం మంచిది కాదు కద ?... అందుకే ముందు జాగ్రత్త చర్యగా ఇలా చేస్తున్నాను ... సాయంత్రమయ్యేసరికి ఎటో తప్పుకొని ఏ అర్ధరాత్రికో ఇంటికి చేరుతున్నాను...ఆఫీసులో కాలుగాలిన పిల్లిలా నా చుట్టూ తిరుగుతున్నాడు రాజారావు... ఏదేమైనా నా పట్టుదలను సడలించుకోను లెండి .." అన్నాడు కోదండం.

ఆ మాటలు వింటున్న గోపాలరావుకు పాయసం తాగుతున్నట్లే ఉంది.

> మామూలు మైక్రోస్కోపుకి అందని చిన్న రకం సూక్ష్మక్రిములు లేక బాక్టీరియా రకం ఒకటి ఉంది. దాని పేరు టి మైకోప్లాస్మ. ఇది గనుక పురుషుల వీర్యంలోకి వెడితే వారి లైంగిక శక్తిని తగ్గించగలదుట. దీనికొక మందుఉంది అది వో్రబామయిసిన్ అనే ఆంటీబయోటిక్. ఈమధ్య బెర్లిన్‌లో జరిగిన ఆంద్రోలాజికల్ కాంగ్రెస్ (పురుష శాస్త్ర సమావేశాలా ?) లో వెలువడిన ఎన్నో కొత్త సంగతులలో ఇదొకటి. పురుషశాస్త్రం ఇంకా శైశవ దశలోనే ఉందని నిపుణుల అభిప్రాయంట.
>
> (జర్మన్ ట్రిబ్యూన్ నుంచి)

దేశంలో పెచ్చుమీరిపోతున్న కులతత్వం, మతతత్వం, వర్గతత్వం—వీటిమీద వాళ్ళిద్దరూ కొంచెంసేపు చర్చించుకున్నారు. ఆ తర్వాత కోదండం పని ఉందని వెళ్ళిపోయాడు.

గోపాలరావు విశ్రాంతిగా కాసేపు నడుం వాల్చాడు.

ఈలోగా మధు తన కాలేజీ మాట అడిగాడు.

"ఏం కాలేజీరా ? అయినా ఎందుకు ?... గాడిద్దులా ఊరువెంట బలాదూర్‌గా తిరగటానికా ? సిగ్గేదు." అంటూ కసురుకున్నాడు వాణ్ణి.

ఏడుపొక్కటే తక్కువన్నట్లు తయారయింది మధు ముఖం.

ఆ ముఖాన్ని చూశాక కొంచెం జాలిపించింది గోపాలరావుకు.

"నిన్న కాలేజీకి పంపటంలో మా ఉద్దేశమేమిటిరా ? నువ్వు చదువుకుంటావు, అభివృద్ధిలోకి వస్తావనేగా ? అలాంటిది నిన్న మొన్నటివరకు నువ్ చేసిందేమిటి ? చదువుకు స్వస్తిచెప్పి ఆ స్నేహితులనీ ఈ స్నేహితులనీ — వాళ్ళకూ, వీళ్ళకూ అడ్డమైనపనులూ చేసిపెడుతున్నావ్ కూటికి, గుడ్డకు కొరవ్వొచ్చిన బజారు వెధవల్లే .. ఆ స్నేహితులతో పిడుబట్టుకు తిరగలేదనేగా కాలేజీ కాలేజీ అని ఇంత ఆరాటపడుతున్నావ్ ?"

"కాదు నాన్నగారూ, ఈ ఒక్కసారికీ నామాట నమ్మండి .. నేను అదివరకులా స్నేహితులవెంట తిరిగితే మీ ఇష్టంవచ్చినట్లు చేయండి .. ఇకనుంచీ మాత్రం శ్రద్ధగా చదువుకుంటాను. కాలేజీకి వేళకువెళ్ళి వేళకు ఇంటికి వస్తాను" అన్నాడు మధు ప్రాధేయపూర్వకంగా.

"ఈమాట మీద నిలబడితే సరేవెళ్ళు... ఎప్పుడైనా నీ నడతమీద నాకు అనుమానం వచ్చిందో — కాలేజీకి పంపక పోవటంకాదు ఈ ఇంట్లోనే ఉండనివ్వను .గుర్తుంచుకో" —అంటూ గట్టిగా హెచ్చరించి వదిలివేశాడు వాణ్ణి. అందుకు తల ఒగ్గాడు మధు.

"ఏమండీ .. మరి మీరు హాస్పిటల్‌కు వెళ్లరూ ?" అంటూ వచ్చింది కామేశ్వరి.

"ఈ మాత్రపు జ్వరానికే హాస్పిటల్ దేనికి కాముడూ. ఒక జ్వరపు మాత్ర తెప్పించి వేసుకుంటాలే. మధుకు డబ్బులిచ్చి

తెప్పించు . అంతకూ తగ్గకపోతే రేపు సంగతి రేపు చూసుకోవచ్చు'' అన్నాడు గోపాలరావు శాపీగా

అలాగే చేసింది కామేశ్వరి. మందు మాత్రలు తెచ్చిచ్చి కాలేజీకి వెళ్ళాడు మధు తమ్ముడిలానే తనూ తండ్రిని అడగాలను

ఈ సంఘంలో కుటుంబమే ఇది !

కొంది శ్యామల కాలేజీ విషయం కానీ, తండ్రి ముందుకు ఎలా వెళ్లటం? ఏమని అడగటం? .. నమ్మకం కోల్పోయింది నిప్పులాంటి నిజం బయట పడింది మరి

అలవాటు ప్రకారం లటు కాలేజీకి వెళ్లలేక, ఇటు యింట్లో కూర్చొని వంట రిగా మగ్గలేక సతమతమయి ... శ్యామల

[ఇంకా వుం

"వేణూ! కాలేజికి టైమవుతోంది. త్వరగా తయారవు!" అన్నాడు రఘు పుస్తకాలు సర్దుకుంటూ!

"నేను ఈరోజు కాలేజికి రావటంలేదు." తాపీగా సమాధానంచెప్పాడు వేణు.

"ఎందుకని ?"

"ఈరోజు "జాడలేని ఆడది" పిక్చర్ విడుదల. కొత్త పిక్చర్ విడుదల రోజే, చూడటం నాకలవాటని నీకు తెల్సుగా !"

"వేణూ! నువ్విలా, వారానికి రెండు రోజులు కాలేజి మానేశావంటే, నేను నీతో కల్పివుండను. రేపే ఈగది ఖాళీచేసి వెళ్ళిపోతాను." కోపంగా అన్నాడు రఘు.

"ఒరేయ్ రఘూ! ఈ ఒక్కరోజుకు నా మాటవిను. కొత్త నటీ, నటులతో తీసిన కలర్ పిక్చర్. మాతనతార, అద్భుతంగా నటించిందట. అలాంటి మంచి పిక్చర్ ! విడుదలవుతున్న రోజు కూడా, కాలేజీ ఏమిటిరా !" విసుగ్గా అన్నాడు వేణు.

"మన తెలుగులో, ఒక సామెతవుంది. పండగ పూట గూడా, పాతమొగుడేనా ! అని అలావుంది నీ వ్యవహారం. పిక్చర్‌కు ఆదివారం నాడు వెళ్లవచ్చు. నేనూ వస్తాను. ఈరోజు కాలేజికి వెళదాంరా !"

"ఏమిటి! నువ్వు సినిమాకొస్తావా ? సూర్యుడు తూర్పు దిక్కునే ఉదయిస్తున్నాడా ? అని అనుమానంగావుంది. పరవాలేదు. నువ్వూ, మనిషిగా మారుతున్నావు." నవ్వుతూ అన్నాడు వేణు.

"కాలేజికి వస్తున్నావా ? లేదా ?"

"సరే! నీకోసం పిక్చర్ ప్రోగ్రామ్ కాన్సిల్ చేసుకుని కాలేజికి వస్తాను."

"త్వరగా తయారవు !"

• • •

వేణు, రఘు ఒక వూరివాళ్ళు. చిన్ననాటి నుంచీ, ప్రాణస్నేహితులు. ఇరువురూ, బి. ఏ. రెండవ సంవత్సరము చదువుతున్నారు. వాళ్ళిద్దరూ, ప్రాణస్నేహితులయినా, వాళ్ల అభిప్రాయాలు [illegible], విభిన్నమైనవైనా, ఏకీభవించవు.

రఘు ది మధ్యతరగతి కుటుంబం. వేణు, లక్షాధికారి [illegible] సంతానం. వేణుకు చదువుకంటే సినిమాలూ, స్నేహితులతో షికార్లు, క్లబ్బులు, అమ్మాయిలను [illegible] పించడం అతని హాబీ!

రఘు తన చదువేమో, తనేమో అన్నట్టు ఉంటాడు అతని స్నేహితులు అతని కిచ్చిన బిరుదు పుస్తకాల పురుగు

ఆరోజు, వేణూ అతని మిత్రబృందం కబుర్లు చెప్పుకుంటూ, కాలేజీ నుంచి వస్తున్నారు.

అదే కాలేజీలోనే చదువుతూంది రాధ. రాధకు కాలేజీ అబ్బాయిలిచ్చిన బిరుదు "కాలేజీ బ్యూటీ!" అని. అమ్మాయిలందరూ అందగత్తెననే అహంకారము, గర్విష్టి అంటారు. రాధ ఎవరితోనూ మాటాడదు



విపరీతమన్నా పట్టించుకోదు. ఆమెకి పిల్లలందరి మాటలూ పట్టించుకునే తీరికా, ఓపికా లేవు. ఆమె లక్ష్యం ఒకటే! పగలనకా, రాత్రనకా తనకోసం ఎన్నోవిధాలా కష్టపడు తున్న తన తల్లిని సుఖపెట్టాలి. కాలేజీ నుంచి రాగానే, వాళ్ళమ్మ కుట్టివుంచిన బట్టలకు గుండీలు కుట్టటం, [illegible] సహాయపడటం అంతే !

"వీళ్ళకు కొద్దిగజాల దూరంలో ముందు నడుస్తుంది రాధ. వీళ్ళమాటలూ, నవ్వులూ రాధకు వినిపిస్తూనే వున్నాయి

"ఒరేయ్ వేణూ! కాలేజి బ్యూటీ రాధరా! అబ్బ! ఏం అందం! హంసలాంటి ఆ నడకా, పిరుదులమీద నాట్యమాడుతున్న నల్లతాచు లాంటి ఆ జడ" అన్నాడు నానాటికి పెరిగిపోతున్న నాగరికతకు, ప్రతిరూపంగా ఒక్క తోక తప్ప మిగతా అలంకరణ అంతా, కోతిని పోలినట్టువున్న బుచ్చిబాబు.

"అవునురా! రాధ మన కాలేజీకే, అందాని తెచ్చింది. ఆమె కాలేజీకి రానిరోజు, ఎన్ని వందలమంది క్లాస్లు ఏదో వెలితిగానే వుంటుంది" అన్నాడు తను నాగేశ్వరరావు అంతటి హీరో కావాలని కలలు కనే, శేఖర్ పోజుపెట్టి.

"వేణూ! అమ్మాయిల నందరినీ అల్లరి పెడతావు. క్యాలేజీ బ్యూటీ అయిన రాధ జోలికి పోవేరా! చెంప పగులుతుందని భయమా?" అన్నాడు బి. ఏ. రెండుసార్లు

ఫెయిలయి మూడో సంవత్సరం చదువుతున్న అనంతపద్మనాభప్రసాద్. ప్రతిమాటా అతడు రాజబాబును అనుకరిస్తూవుంటాడు.

వీళ్ళందరి మాటలతో, వేణు రెచ్చిపోయి వీళ్లను వదలి, వేగంగా నడుస్తూ రాధను సమీపించాడు రాధను రాసుకుంటూ నడిచాడు.

కోపంగా చూసింది రాధ, వేణువైపు.

"అబ్బ! కోపంలో మీరెంత అందంగా వున్నారండీ!" అన్నాడు చిలిపిగా నవ్వుతూ వేణ

"మిష్టర్! ఇలా ఆడపిల్లలవెంట పడటానికి సిగ్గులేదూ?" అంది కోపంగా రాధ.

"సిగ్గెందుకండీ!" హాస్యంగా అన్నాడు వేణు

"నీకు మాటలతో చెపితే, లాభంలేదా?"

"ఒక్కటిచ్చి, ఒక్కసారి నీవాణ్ణి చేసుకో!" అంటూ పాడటం మొదలుపెట్టాడు వేణు

చేసేదిలేక, కోపాన్ని తగ్గించుకుని అతని అల్లరి భరిస్తూనే ఇల్లుచేరింది రాధ.

* * *

అలా, అలా, కావాలని సరదాకోసం కాలేజీ బ్యూటీ అయిన రాధతో పరిచయాన్ని పెంచుకున్నాడు. అలాగే స్నేహితులతో పందెం వేసి నీరజతోనూ, రత్నతోనూ స్నేహాన్ని పెంచుకున్నాడు వేణు.

లక్షాధికారికొడుకు అందగాడు. నేర్పుగా, చలాకీగా మాట్లాడే అతని మాటలు సులభంగానే, అమ్మాయిల నాకట్టుకుంటాయి. అలా అమ్మాయిలతో తిరగటం అతని హాబీ!

కానీ, ఇతని సరదాలను, హాబీలను తెలుసుకోలేని రాధ, వేణు మనస్తత్వాన్ని అర్థం చేసుకోకముందే, అతని నటననూ, మోసాన్ని తెలుసుకోలేక అతనికి మనసిచ్చింది అతని జీవిత భాగస్వామిగా కావాలని ఆశపడింది

వేణూ! ప్రతి అమ్మాయితోనూ, ప్రవర్తించేతీరు నేను నీవాణ్ణే! అన్నట్టుండేది

వేణును కాబోయే భర్తగా వూహించుకునే, అప్పుడప్పుడు అతనితో సినిమాలకూ, అతని గదికీ వస్తుండేది

రాధ అమ్మగారు, రాధకు తెలియకుండానే తన తమ్ముణ్ణి శలవు పెట్టించి పిలిపించింది అతనికి రాధను ఇవ్వాలని ఆమె కోరిక అతను తాలూకా ఆఫీసులో గుమస్తాగా పని చేస్తుంటాడు అతనికి రాధ అంటే ఎంతో యిష్టం అక్క ఉత్తరం వ్రాయగానే, శలవు పెట్టి వచ్చాడు. వచ్చి రెండురోజు లవుతుంది పెళ్ళి విషయంలో రాధను వత్తిడి చేస్తున్నారు వాళ్ళమ్మగారు రాధ, వేణును ప్రేమించిన విషయం తానుగా అమ్మకు చెప్పలేక, వేణూ ద్వారానే చెప్పించాలనుకుంది. కాలేజి వదలగానే, వేణు రూమ్‌కు వచ్చింది గదిలో నుంచి మాటలు వినరావటంతో, అలాగే గుమ్మం ప్రక్క నిల్చుండి పోయింది

"వేణూ! నామాటవిను! నీ హాబీని మార్చుకో! ఎవరినయినా నీ మనస్సుకు నచ్చిన అమ్మాయిని ప్రేమించి పెళ్ళిచేసుకో మిగతావాళ్ళ జోలికి పోకు! వాళ్ళందరికీ, నీ మీద ఆశలు పెంచుకునే అవకాశాన్ని కలిగించకు"

రఘుమాటలకు పెద్దగా నవ్వాడు వేణు.

"రఘూ! నువ్వు వెయ్యి సంవత్సరాల క్రితం పుట్టవలసిన వాడివిరా! పరిచయమయిన ప్రతి అమ్మాయినీ చేసుకోమంటే ఎలాగరా! అలా అయితే, నేను ఈ కాలపు కృష్ణుణ్ణి కావాలి"

"వాళ్ళతో షికార్లకూ, సినిమాలకూ తిరగటమెందుకు?" కోపంగా అన్నాడు రఘు.

"రఘూ! ఇది కాలేజిలైఫ్! హాయిగా, ఆనందంగా, చీకూ, చింతా లేకుండా, మనం గడపగలిగేది ఈ కాలేజిలైఫ్‌లోనేరా! ఇలాంటి ఎంజాయ్‌మెంట్ వుండే లైఫ్ మనకు మరి జీవితంలో రాదు. తర్వాత ఏముంటుందిరా! ఆర్థికమైన ఇబ్బందులూ, చంటిపిల్లల రోగాలూ, శ్రీమతి సాధింపులూ, ఇవేగా మనకు జీవితంలో మిగిలేవి! ప్రతిరోజూ, పండుగలా గడపగలిగేది ఈ కాలేజిలైఫ్‌లోనే! అందినంత ఆనందాన్ని అనుభవించటమే!"

"వేణూ! నీవాదన సరి అయినదికాదు."


"రఘూ! అదొకసరదా! అంతే! జీవితం అనుభవించటం తెలియాలిరా! అమ్మాయిలతో స్నేహం అదొక సరదాగా వుంటుంది,"

"వేణూ! మనం వున్నది అమెరికాలో కాదు. నా మాట విను రాధ చాలా అందంగా వుంటుంది నిన్ను ప్రేమిస్తుంది. నువ్వూ ప్రేమిస్తున్నావు రాధను పెళ్ళి చేసుకుని, హాబీలను మార్చుకో! నీ అలవాట్లు మంచివికావు"

"ఏమిటిరా ఆ మతిలేనివాగుడు? రాధ అంతస్తు ఏమిటి? మన అంతస్తు ఏమిటి? కాలేజీకి రావటానికి మంచి చీరయినాలేని ఆ నిరుపేద రాధను నేను పెళ్ళిచేసుకోవటమా? ఇంపాజిబిల్! నీతో వాదించే తీరిక నాకు లేదు అక్కడ నీరజ నాకోసం ఎదురు చూస్తూ వుంటుంది. నేను వెళ్ళాలి."

అతను బయటకు వస్తాడని, అతని ముఖం చూడటానికి కూడా ఇష్టంలేక, రాధ త్వరగా నడుస్తూ రోడ్డుమీదకు వచ్చింది

రాధ వెళ్ళటం రఘు చూశాడు. వాళ్ళ



"ఆహాహా... అపూర్వమైన కొత్త సౌరభాన్ని చిందిస్తోంది లక్స్"

అంటున్నారు జయలలిత

మిమ్మల్ని ఆహ్లాదపరిచే మృదువైన లక్స్ యొక్క సరికొత్త సౌరభాన్ని మీరు ఎంతో మెచ్చు కుంటారు. ఎందుకంటే, లక్స్ ఎంతో శుద్ధమైనది మరియు మృదువైనది. అది మీ రూపాన్ని కోమలంగా తీర్చిదిద్దుతుంది— అవును. జయలలితవలెనే

LUX
PINK

లక్స్— సినిమా తారలువాడే శుద్ధమైన, మృదువైన సబ్బు

హిందుస్థాన్ లీవర్ వారి
విశిష్ట ఉత్పాదన



మాటలు రాధ విన్నదని వూహించాడు ఇప్పటి కయినా నిజం తెలుసుకుని రాధ మనస్సు మార్చుకుంటుందని రఘు సంతోషించాడు

* * *

రాధ హృదయంలో అగ్నిగోళాలు బ్రద్దలవుతున్నాయి వేణు అన్న ఒక్కొక్క మాట సమ్మెటపోటులా, రాధ హృదయాన్ని తాకుతున్నాయి కాలేజీ జీవితం అంటే, అతని అభిప్రాయం, అతని మాటల ద్వారా విన్న రాధకు అతను తనను పెళ్లి చేసుకుంటాడనే నమ్మకం పూర్తిగా పోయింది అతనికి తనలాంటివాళ్ళు ఎంతమందో! వేణును మనస్ఫూర్తిగా ప్రేమించిన నేను, ఆ స్థానంలో మామయ్యను వూహించలేను మనస్సులేని ఆ కాపురం నేను చెయ్యలేను అలా ప్రతినిముషం చిత్రహింసపడుతూ బ్రతికేకంటే, ఒక్కసారిగా చావటం మంచిది. నేను బ్రతికున్నా వేణునుమరిచి మామూలుమనిషిగా బ్రతకలేను అందుకే నేను బ్రతకకూడదు

ఒక నిశ్చయానికి వచ్చిన దానిలా, ఇల్లంతా వెతికి స్లీపింగ్ పిల్స్‌బాటిల్ తెచ్చింది రాధ అమ్మగార్కి గుండెజబ్బు ప్రతి రాత్రి స్లీపింగ్ పిల్స్ వాడుతుంది వేణును విడిచి బ్రతకలేననుకున్న రాధ చేతికొచ్చినన్ని స్లీపింగ్‌పిల్స్ వేసుకుంది తనకోసం ఎన్నోబాధలు భరించి, తన సుఖంకోసం కొవ్వొత్తిలా కరిగిపోయిన తల్లి పాదాలకు కడసారిగా నమస్కరించింది. తనగదిలోకెళ్ళి పడుకుంది

కొద్దినిముషాలు వేణూ చిరునవ్వు చిందే ముఖం కనులముందు ప్రత్యక్షమయింది. అతను అన్నమాటలు కొన్ని నిముషాలు రాధలో మారుమ్రోగాయి మనస్సు మొద్దుబారింది. కొన్ని గంటలలో, కాలేజీ బ్యూటీ రాధ శాశ్వతంగా కళ్ళు మూసింది.

* * *

"ఏమిటి రఘూ! ప్రతిరోజూ, ఎనిమిది గంటలకే కాలేజికెళ్ళటానికి తయారయ్యే వాడివి ఇంకా అలాగే వున్నావేం ?"

"ఏమిటిరా! మాట్లాడవు ?"

రఘు, వేణుకు సమాధానం చెప్పలేదు అతని కళ్ళు వర్షిస్తున్నాయి.

"ఎందుకురా! ఏడుస్తావు ? డబ్బుపంపలేమని ఇంటిదగ్గరనుంచి లెటరు వచ్చిందా ? అంత మాత్రానికే, ఏడవాలంట్రా నేను లేనూ?" అన్నాడు వేణు

"ఈరోజు కాలేజీ లేదు" ముక్తసరిగా అన్నాడు రఘు.

"ఏమిటి విశేషం మినిష్టరు ఎవరైనా, హఠాత్తుగా చనిపోయాడా?" అన్నాడు వేణు.

"కాలేజి బ్యూటి రాధ నిద్రమాత్రలు మింగి, ఆత్మహత్య చేసుకుంది అందుకని కాలేజీకి శెలవు"

"వాట్! రాధ చచ్చిపోయిందా ?"

"రాధ చచ్చిపోలేదురా! నువ్వు బలవంతంగా చంపావు బ్రతుకుమీద ఆశను చంపి, బలవంతంగా చనిపోయేలా చేసావు."

"ఏమిటి రఘూ! నువ్వనేది ?"

"అవును వేణూ! నిన్న, నువ్వు, నాతో మన గదిలో అన్న మాటలు రాధ వింది రాధ నీకోసం వచ్చివుంటుంది నీ మాటలు విని, నిన్ను కల్సుకోవాల్సిన అవసరం లేక వెళ్ళిపోయుంటుంది అందుకే ఇలా జరిగింది."

"నేను ఆత్మహత్య చేసుకోమన్నానా ? రాధను నేనేం అన్నాను ?" ఆశ్చర్యంగా ప్రశ్నించాడు వేణు

"ఆత్మహత్య ఎందుకు చేసుకుందో, అర్థంగాకుండా వుంది" అన్నాడు వేణు.

"నీలాంటి వాళ్ళకు అర్థం కాదురా! అమ్మాయిలంటే ఆటబొమ్మ లనుకున్నావు ఆ బొమ్మలతో, నీ ఇష్టమొచ్చిన రీతిగా ఆడుకున్నావు ఒక అమాయకురాలి నూరేళ్ళ జీవితాన్ని, మొగ్గ ప్రాయంలోనే తుంచివేశావు నీ దుర్మార్గా లన్నిటికీ, కాలేజీ లైఫ్ అనే అందమైన పేరు పెట్టుకున్నావు." ఆవేశంగా అన్నాడు రఘు.



వేణు మాట్లాడకుండా, రఘు ముఖం లోకి చూస్తూ కూర్చున్నాడు.

"వేణూ! నువ్వు రాధతో, కొన్ని గంటల కంపెనీ కోసం, నీ హాబీ కోసం నువ్వు స్నేహాన్ని పెంచుకున్నావు. కానీ, ఆ అమాయకురాలు, నిన్ను మనస్ఫూర్తిగా నమ్మి నీకు తన మనస్సర్పించింది నీ చుట్టూ ఎన్నో ఆశలు అల్లుకుంది నిన్న నీ మాటల ద్వారా నీ అసలు రూపాన్ని తెలుసుకుంది గోముఖ వ్యాఘ్రం లాంటి, నీ నిజరూపానికి భయపడి, ఈ ప్రపంచాన్నుంచే పారిపోయింది. నీ మీద ఆశను చంపుకోలేక, తన బ్రతుకు మీదనే తీపి చంపుకుంది. నిన్ను పొందలేని తన జీవితాన్ని గురించి వూహించలేక, ఈ ప్రపంచాన్నే వదలిపోయింది నీ సరదాలకి, నీ హాబీలకూ, రాధ బలైపోయిందిరా! నేనెంతచెప్పినా నువ్వు వినిపించుకోలేదు."

"వేణూ! అమ్మాయిలూ, అబ్బాయిలూ ఒకే కాలేజికి వస్తారు. ఒకే కాలేజీలో చదివే మనం ఒక తల్లి పిల్లల్లా వుండిపోవాలిగాని, మానవత్వాన్ని మరిచిపోయి, పశువుల్లా ప్రవర్తించి, ఇలాంటి రాక్షస కృత్యాలు చెయ్యటమేనా కాలేజిలైఫ్ అంటే? కాలేజి లైఫ్ అంటే అర్థం నువ్వనుకునేదికాదురా.


"సమ్మె అంటే, ముందుంటావు. ఎందుకు? రాజకీయ నాయకులువేసే ఎత్తుల్లో పందెపు పావులుగా, నలిగిపోవడానికి అంతేగా? నువ్వు నిరుద్యోగి వయితే. ఈ నాయకులు, విద్యార్థుల జీవితాలను తమ కీర్తిదాహానికి వాడుకునే ఈ నాయకులు ఒక్కరైనా నీకు బ్రతుకుతెరువు కల్పిస్తారా? మాట్లాడవేంరా? మనిషిగా పుట్టినందుకు, మనిషిగా బ్రతకాలిగానీ పశువులా మారకూడదురా! ఎన్నోఆశలతో, తన కూతురు భవిష్యత్‌కోసం, యంత్రంలా శ్రమించిన రాధ తల్లినిగురించి ఒక్కసారి ఆలోచించరా!

నీకోసం తన జీవితాన్ని బలిచేసిన, ఆ ప్రేమమూర్తి రాధను గురించి ఒక్కసారి ఆలోచించరా!" ఆలోచించవలసిన అవసరం నీకేమిటి? ఇదిఅనుభవించవలసినకాలేజిలైఫ్"

రఘు మాటలు వింటూ, చైతన్య రహితునిలా కూర్చున్న వేణు కళ్లవెంట రెండు కన్నీటి చుక్కలు టప, టప రాలాయి.

"వేణూ! ఇప్పుడు రెండు కన్నీటిబొట్లు రాల్చినంత మాత్రాన చనిపోయిన రాధ తిరిగి వస్తుందా? ఆ తల్లి హృదయం శాంతిస్తుందా?" ఆవేదనగా అన్నాడు రఘు.

రఘు ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోయాడు వేణు తను సరదా అనుకునేవన్నీ, భయంకర నిజాలుగా కన్పిస్తూంటే, సూటిగా, రఘు ముఖంలోకి చూడలేక తలదించుకున్నాడు పశ్చాత్తాపం అనే అగ్ని అతని హృదయాన్ని దహించివేస్తూంటే, బాధగా కళ్ళుమూసుకున్నాడు వేణు



కథలెలా రాస్తారు

శ్రీ 'శార్వరి' సంపాదకత్వంలో వెలువడిన పన్నెండుమంది సుప్రసిద్ధ రచయిత(త్రు)ల కథా రచనా రహస్య సంకలనం మా కార్యాలయం చేరినది. 144 పేజీలు, వెల 6 రూపాయలు ప్రతులకు వసు బుక్ లింక్స్, 31/1, కోడం బాకం రోడ్, మెట్టుపాలెం, మద్రాసు—33, శార్వరి పబ్లికేషన్స్, 68, మురళి అమ్మన్ కోయిల్ స్ట్రీట్, గొయ్యాతోపు, మద్రాసు—24.

అవీ - ఇవీ - అన్నీ

మార్పు నా తీర్పు

డాక్టర్ సి. నారాయణరెడ్డి రచించిన "మార్పు నా తీర్పు" కవితా సంపుటి మా కార్యాలయం చేరినది. 30 కవితలు గల 60 పేజీల ఈ సంపుటం వెల 5 రూపాయలు. ప్రతులకు ఆంధ్ర ప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, సికింద్రాబాదు, మద్రాసు, ●

Printed and Published by S NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street. Gandhinagar, Vijayawada-3. Editor, S Radhakrishna

సి ని మా

(27వ పేజీ తరువాయి)

మంచి రోజా"!

ఒకప్పుడు ప్రసిద్ధ నేపథ్య గాయకుడుగా ప్రాముఖ్యత బడసిన పి బి శ్రీనివాస్ బలే చక్కటి కథకుడు అని నిరూపించే కథే మంచి రోజా".

పెళ్లి రోజు చిత్రాన్ని అందించిన సంగీత దర్శకుడు శ్రీరామ్ రూపొందిస్తున్న రమణీయ చిత్రమే మంచి రోజా దర్శకుడు కూడా ఆయనే ఈ చిత్రానికి అప్పలాచారి మాటలను పాటను ఛాయాగ్రహణాన్ని హరినారాయణ కూర్పును రామకోటేశ్వరరావు సహదర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు

పెళ్లి రోజు చిత్ర విజయానికి జమున నటన మొదటి కారణంగా వున్నట్టే మంచి రోజా" చిత్రంలో జమున పాత్రపోషణ విజయాన్ని తెచ్చి పెట్టగలదు అంటున్నారు

హీరోగా రామకృష్ణ నటిస్తున్న యీ చిత్రంలో గీతాంజలి శరత్‌బాబు ధూళిపాళ వాణి బేబీరోహిణి మరియు పద్మనాభం సహపాత్రలను పోషిస్తున్నారు

చిత్రం 12 రీలు (అయిదు పాటలు) తయారైనట్టు ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు వెంకటరత్నం నాగేశ్వరరావుగార్లు చెప్పారు

కూడు - గుడ్డ!

భారతంలో ఒక అమ్మాయి వంటి విప్లవాత్మకమైన చిత్రాన్ని నిర్మించిన విజయవేలాంగణి ఎక్సర్స్ యీనాటి మనిషికి నిత్యావసరమయిన కూడు—గుడ్డ అనేది ప్రయోజనాత్మకమైన చిత్రాన్ని తలపెట్టినట్టు నిర్మాత మర్రిరెడ్డి చెప్పారు

కొత్త నటీనటులు ముఖ్య పాత్రలను పోషించగలరని కథకుడు దర్శకుడు దాసరి చెప్పారు

రామకృష్ణకు గాయం

ఒక రోజు మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో లయోలా కళాశాలకు వెళ్లాను అక్కడ ఆ రోజున విద్యార్థులు సమ్మె జరుపుతున్నారని తెలిసింది విద్యార్థులు పాఠాలు బోధించడానికి వచ్చిన లెక్చరర్ రామకృష్ణమీద రాళ్లు రువ్వారు

కత్తిలాంటి రాయి అతగాడి ఫాల భాగాన్ని గాయపరిచింది రక్తం ప్రవాహంవలె రాసాగింది కారుతున్న రక్తాన్ని లెక్కచెయ్యక తన విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చాడు లెక్చరర్ రామకృష్ణ విద్యార్థులు ఎలా ప్రవర్తించాలో చెప్పసాగాడు కానీ వాళ్లు వినిపించుకోరాయె! కుప్పిగంతులు వేస్తూ కొందరు ఈలలు వేస్తూ మరికొందరు హేళన చేస్తూ యింకొందరు లెక్చరర్ ఓపికను పరీక్షించారు ఓపిక కోపంగా మారింది విద్యార్థులను ఆగ్రహావేశాలతో మందలించాడు కట్ అన్నారు దర్శకుడు లక్ష్మీదీపక్ ఈ ఉద్రిక్తత కలిగించే ఘట్టం అనంతలక్ష్మి కంబైన్స్‌వారి ఈ గాలిపు ఎల్లలు చిత్రంలో కనిపిస్తుంది ఉపన్యాసకుడుగ రామకృష్ణ విద్యార్థుల రింగ్ లీడర్‌గా దేవదాసు నటించారు ఈ చిత్రానికి డి భాస్కరరావు నిర్మాత



హిందీలో దేవుడుచేసిన పెళ్లి

శ్రీ లక్ష్మి ప్రొడక్షన్స్ అధినేత పూర్ణచంద్రరావు యీ మధ్య కాలంలో అయిదారుసార్లు బొంబాయి వెళ్లొచ్చారు తెలుగులో ప్రేక్షకాదరణ పొందిన దేవుడు చేసిన పెళ్లి చిత్రాన్ని హిందీలో తీసే వుద్దేశ్యం ఆయనకు వున్నదని తెలుసుకొన్నాను

సెప్టెంబరు నుంచి శోభన్‌బాబుతో తెలుగు చిత్రం ఆరంభమవుతుందని ఆయన చెప్పారు

ప్రభకు ప్రమోషన్!

నీడలేని ఆడది చిత్రంలో అద్వితీయంగా నటించిన ప్రభకు తదనంతరం విడుదలైన చిత్రాలు ఏమంత పేరును తేలేకపోయింది

రాబోయే చిత్రాలలో అనంతలక్ష్మి కంబైన్స్ వారి ఈ కాలపు ఎల్లలు ఎస్ ఎ మూవీస్‌వారి పల్లెసీమ గొప్ప పేరును తేగలవని ఆవిడ ధరిస్తున్న పాత్రలను గూర్చి తెలిసిన వ్యక్తులు అభిప్రాయపడుతున్నారు

వర్తమాన నాయికల లిస్టులో ప్రభకు ప్రథమ స్థానం యివ్వొచ్చు ఇచ్చిన పాత్రపట్ల డివోషన్ కాన్సెన్‌ట్రేషన్ పెట్టి దానికి పూర్తి న్యాయం చెయ్యగల శక్తి ప్రభకు వున్నది గాబట్టి భవిష్యత్తు బలేగా వుంటుంది

వెతుక్కుంటూ వచ్చిన వేషాన్ని వద్దనక దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న సూత్రాన్ని అవలంబించడం ఎంతేని మంచిది అని ప్రభ గ్రహించాలి

డి వి ఎస్ కొత్త చిత్రం!

జీవన జ్యోతి వర్మ చిత్రాన్ని నిర్మించిన విఖ్యాత నిర్మాత డి వి ఎస్ రాజు ఆగస్టు నుంచి మరొక చిత్రాన్ని ఆరంభించగలరు


ప్రజాదర్శకుడు విశ్వనాథ్ కథ సినిమా అనుసరణ దర్శకత్వంను నిర్వహించగలరని నాయికా నాయకులుగా ప్రేక్షకుల అభిమాన జంటే నటించగలరని రాజుగారు చెప్పారు

హైద్రాబాదులో ఫిలిం పరిశ్రమ అభివృద్ధి చెందాలంటె ప్రభుత్వం స్టుడియో నిర్మించాలి అన్నారు రాజు

కలర్ చిత్రాలను చూడడానికి అలవాటుపడిన ప్రేక్షకులు నలుపు—తెలుపు చిత్రాన్ని చూడడానికి అంతగా యిష్టపడరేమో నన్న భావాన్ని రాజుగారు వ్యక్తం చేశారు

సెట్ వేసి చిత్రాన్ని నిర్మించడంకన్నా భవంతుల్లో షూటింగు జరపడంవల్ల నిర్మాణ వ్యయం తగ్గగలదన్నారాయన

— శ్రీనివాస్





ఆంధ్ర: తారకరామ - సీడెడ్: నవభారత్ - నైజాం: శ్రీ తారకరామ